

'సంపద అట్టడుగు వర్గాలకు చేరితే వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 సంచిక: 66

SUNDAY Special | ఆదివారం 28-5-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



'ఫైనల్' ధమాకా!

అహ్మదాబాద్‌లో నేడు గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య ఐపీఎల్ 16వ సీజన్ తుది పోరు జరగనుంది. విజేత జట్టుకు రూ.20 కోట్లు... రన్నరప్ జట్టుకు రూ.13 కోట్లు ప్రైజ్‌మనీ దక్కుతుంది.

- 10లో



టైటిల్‌కు గెలుపు దూరంలో...

మలేసియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ ప్రణయ్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. నేడు జరిగే ఫైనల్లో చైనా ప్లేయర్ వెంగ్ హాంగ్ యాంగ్‌తో తలపడతాడు.

- 10లో



కర్ణాటకలో మంత్రివర్గ విస్తరణ

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య శనివారం తన మంత్రివర్గాన్ని విస్తరించారు. మరో 24 మందిని కేబినెట్‌లో చేర్చుకున్నారు.

- వివరాలు 6లో



అమెరికాలో దీపావళి సెలవు!

'దీపావళి డే' బిల్లు ఆమోదం పొంది బైడెన్ సంతకం చేస్తే అమెరికాలో దీపావళి రోజున సెలవుదినంగా పాటించనున్నారు.

- వివరాలు 6లో



రెండేళ్ల చిన్నారికి జీవిత ఖైదు

బైబిల్‌తో కనిపించినందుకు తల్లిదండ్రులు, రెండేళ్ల బాలుడికి 2009లో కిమ్ జీవిత ఖైదు విధించారని అమెరికా నివేదిక పేర్కొంది.

- వివరాలు 6లో



మల్టిపుల్ స్క్లిరోసిస్ అంటే..

సొంత వ్యాధినిరోధక కణాలే నరాలపైన ఉండే మైలీన్ షీత్ పొరను దెబ్బతీయడాన్ని మల్టిపుల్ స్క్లిరోసిస్ అంటారు.. దీనిపై కథనం

- వివరాలు 2లో



శనివారం ఢిల్లీలో ప్రధాని మోదీకి సెంగోల్‌ను అందిస్తున్న అధీనం మఠం పెద్ద..



నూతన పార్లమెంటు భవనంలోని లోక్‌సభ

నేడే ప్రజాస్వామ్య సౌధం ప్రారంభం

తెల్లవారుజామున యాగం, పూజలు, ప్రార్థనలతో శ్రీకారం

హాజరు కానున్న పలువురు ప్రముఖులు, 25 పార్టీల నేతలు

ప్రారంభోత్సవాన్ని బహిష్కరించిన 20 విపక్షాలు

➤ పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ ప్రజాస్వామ్య సౌధాన్ని ఆదివారం ప్రధాని మోదీ లాంఛనంగా ప్రారంభించనున్నారు. షెడ్యూల్ ప్రకారం తెల్లవారుజాము నుంచే యాగం, పూజలు, ప్రార్థనలతో ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టనున్నారు. కేంద్ర మంత్రులు, ఎంపీలు, వివిధ పార్టీల నేతలు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరవుతారు. ప్రజాస్వామ్య దేవాలయాన్ని నిర్మించుకోవడానికి దేశ ప్రజలంతా ఒక్కటై, చేతులు కలిపిన తీరు అసలు సిసలైన 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందని అధికార వర్గాలు వెల్లడించాయి.

- వివరాలు 6లో

ఇలలో ఇంద్రభవనం

కొత్త పార్లమెంటు ఇంద్రభవనాన్ని తలపిస్తోంది. మిర్జాపూర్ కార్పెట్లు, నాగపూర్ టేక్ వుడ్, త్రిపుర వెదురు ఫ్లోరింగ్, రాజస్తాన్ శిల్పకళాకృతులతో మన దేశ ప్రత్యేకత అయిన భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ధగధగలాడిపోతోంది. ఏక్ భారత్ శ్రేష్ఠభారత్ అన్న ప్రధాని మోదీ నినాదం అడుగడుగునా కనిపించేలా వివిధ రాష్ట్రాల్లో పేరు పొందిన సామగ్రితో భవన నిర్మాణం జరిగింది. కలర్స్ ఆఫ్ ఇండియాను తలపించేలా కలర్‌ఫుల్ గా ఉన్న పార్లమెంట్ భవనం విశేషాలు...

- వివరాలు 6లో

రాజరాజ చోళుడి కంటే ముందే 'సెంగోల్'!

- కొన్ని వందల ఏళ్ల క్రితమే వినియోగించిన బాదామీ చాళుక్యులు
- కర్ణాటక పట్టదకల్ విరూపాక్ష దేవాలయంపై రాజదండం
- చరిత్ర పరిశోధకులు బాబ్జీరావు, శివనాగిరెడ్డి వెల్లడి

- వివరాలు 12లో



కథానాయకుని వ్యథ!

... ది పొలిటికల్ ట్రాజెడీ ఆఫ్ ఎన్టీఆర్

'మన దేశం'తో మొదలుకొని 'మేజర్ చంద్రకాంత్' వరకు దాదాపు 300 చిత్రాల్లో నటించి తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన నటుడు ఎన్టీఆర్. తెలుగు వారి ఆత్మగౌరవ నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి, అనతి కాలంలోనే అధికార పగ్గాలు చేజిక్కించుకున్న అరుదైన రాజకీయ నాయకుడు. సొంత బిడ్డను ఇచ్చి పెళ్లి చేస్తే.. తీరా అల్లుడి వెన్నుపోటుకు.. ఆపై గుండెపోటుకు గురై అర్ధంతరంగా తనువు చాలించారు. వైస్రాయ్ హోటల్ వేదికగా నాడు చంద్రబాబునాయుడు, ఈనాడు రామోజీ సాగించిన కుట్ర రాజకీయాన్ని అప్పట్లో ఎన్టీఆర్ గద్గద స్వరంతో వివరించడాన్ని తెలుగు ప్రజలెవ్వరూ ఇంకా మరచిపోలేదు. రాజకీయాన్ని తమ గుప్పిట పెట్టుకుని ఆడిస్తున్నామని సంబర పడుతున్న ఈ దుర్మార్గులు, స్వార్థపరులు.. తుదకు చరిత్ర విసిరేసిన పెంటకుప్పల్లో మాత్రమే ఉంటారని శపించారు. నాడు వెన్నుపోటు పొడిచిన వారే.. నేడు ఓట్ల కోసం ఆయన శత జయంతిని అడ్డుపెట్టుకుని కపట ప్రేమ ఒలకబోస్తుండటం మన కళ్లెదుటే కనిపిస్తోంది.

ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా ప్రత్యేక కథనాలు - 4, 10లో

జూన్ 26 నుంచి ఇంజనీరింగ్ కౌన్సెలింగ్

- ఆగస్టు 9 వరకు మూడు విడతలుగా నిర్వహణ... షెడ్యూల్ ఖరారు చేసిన ఉన్నత విద్యామండలి
- జోసాకు సమాంతరంగా ప్రవేశాల ప్రక్రియ

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజనీరింగ్ సీట్ల భర్తీకి నిర్వహించే కౌన్సెలింగ్ తేదీలు ఖరారయ్యాయి. జూన్ 26 నుంచి ఆగస్టు 9 వరకు మూడు విడతల్లో సీట్లను భర్తీ చేస్తారు. ఈ మేరకు షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిత్తల్ శనివారం విడుదల చేశారు. పూర్తి వివరాలు జూన్ 21 నుంచి https://tseamcet.nic.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. శనివారం మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో టీఎస్ ఎంసెట్ ప్రవేశాల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఇంజనీరింగ్ ప్రవేశాల కౌన్సెలింగ్ షెడ్యూల్ రూపకల్పనపై చర్చించి ఖరారు చేశారు. టీఎస్ ఎంసెట్ ఫలితాలు ఈ నెల 25న విడుదలైన విషయం తెలిసిందే. ఈ ఫలితాల్లో ర్యాంకులు సాధించిన వారికి ప్రవేశాలు కల్పించేందుకు వీలుగా మొత్తం మూడు విడతల షెడ్యూల్‌ను విడుదల చేశారు. మొదటి విడత కౌన్సెలింగ్ జూన్ 26 నుంచి ప్రారంభం కానుండగా, రెండో విడత కౌన్సెలింగ్ జూలై 21 నుంచి, తుది విడత ఆగస్టు 2 నుంచి ప్రారంభంకానుంది. మూడు విడతల్లో సీట్లు పొందిన వారు ఆగస్టు 8, 9 తేదీల్లో కాలేజీల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని నవీన్ మిత్తల్ వెల్లడించారు. ప్రైవేట్ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను ఆగస్టు 8న విడుదల చేయనున్నట్టు తెలిపారు.

సీట్లు మిగలకుండా వ్యూహాత్మకంగా..

ఈ ఏడాది జోసా (జాయింట్ సీట్ అలొకేషన్ అథారిటీ) కౌన్సెలింగ్‌తో పాటే రాష్ట్రంలో ఎంసెట్ కౌన్సెలింగ్ కొనసాగనుంది. ఇంజనీరింగ్ సీట్లు మిగలకుండా ఉండేందుకు అధికారులు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. ఇందులో భాగంగానే ఐఐటీలు, ఎన్ఐటీల్లో ప్రవేశాలకు నిర్వహించే జోసా కౌన్సెలింగ్‌కు సమాంతరంగా ఎంసెట్ కౌన్సెలింగ్‌ను నిర్వహించేలా షెడ్యూల్‌ను రూపొందించారు. జూన్ 18న జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు విడుదల కానుండగా.. జూన్ 19 నుంచే జోసా రిజిస్ట్రేషన్ ప్రారంభం కానుంది. ఇక ఎంసెట్ తొలి విడత కౌన్సెలింగ్ రిజిస్ట్రేషన్ జూన్ 26 నుంచి ప్రారంభం కానుంది. ఏటా జోసా సీట్ల కేటాయింపు 6 విడతల్లో నిర్వహిస్తున్నారు. ఎంసెట్ తొలి వెయ్యి ర్యాంకర్లలో అత్యధికులు జోసా కౌన్సెలింగ్‌లో పాల్గొని ఎన్ఐటీలు, ఐఐటీల్లో సీట్లు పొందుతుండటంతో వారు ఎంసెట్ ర్యాంకుల ద్వారా చేరిన సీట్లన్నీ మిగిలిపోతున్నాయి. ఆయా సీట్లను ఇతరులకు కేటాయించలేని పరిస్థితి గత కొంత కాలంగా నెలకొంటున్నది. దీంతో అధికారులు వ్యూహాత్మకంగా ఎంసెట్ కౌన్సెలింగ్ తేదీలు ఖరారు చేశారు.

- కౌన్సెలింగ్ షెడ్యూల్.. వివరాలు 3లో

క్లుప్తంగా...

కల్తీలేని ఉత్పత్తులే లక్ష్యం

వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: ప్రజారోగ్యమే లక్ష్యంగా ఉత్పత్తులుండాలని, కల్తీలేని ఉత్పత్తులే ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి స్పష్టం చేశారు. విజయ బ్రాండ్ గానుగ నూనెను శనివారం మినిస్టర్స్ క్వార్టర్స్‌లో విడుదల చేసిన అనంతరం మంత్రి మాట్లాడారు. నాణ్యమైన వంట నూనెల తయారీపై ఆయిల్‌ఫెడ్ దృష్టి పెట్టిందని చెప్పారు. విజయ బ్రాండ్ నుంచి నాణ్యమైన వంట నూనెలు వస్తున్నాయని పేర్కొన్నారు.

4న లింగాయత్ మహార్యాలీ

పంజగుట్ట (హైదరాబాద్): మానవతావాది బసవేశ్వరుడి బోధనలు అందరికీ ఆచరణీయమని ఆయన బోధనలు విశ్వవ్యాప్తం చేయాలని లింగాయత్ సమన్వయ సమితి పేర్కొంది. రాష్ట్రంలో వీర శైవ లింగాయత్‌లో చాలా వెనుకబడి ఉన్నారని వారి అభివృద్ధిని కాంక్షిస్తూ లింగాయత్ సమన్వయ సమితి ఆధ్వర్యంలో జూన్ 4న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ నుంచి బసవేశ్వరుడి విగ్రహం వరకు మహార్యాలీ చేపట్టనున్నట్లు శనివారం ఓ ప్రకటనలో వెల్లడించింది. తెలంగాణలోని లింగాయత్‌లను కేంద్రం ఓబీసీ జాబితాలో చేర్చాలని ప్రతి లింగాయత్ కుటుంబానికి రూ.లక్ష ఇచ్చి ఆదుకోవాలని కోరారు. తెలంగాణలో 40 లక్షలకుపైగా ఉన్న లింగాయత్‌లకు ఎమ్మెల్సీ, ఎంపీ సీట్లను అన్ని రాజకీయ పార్టీలు కేటాయించాలని డిమాండ్ చేసింది.

రోబోటిక్ విధానాలతో నాణ్యమైన వైద్యం

రోబోటిక్ అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో యశోద ఆస్పత్రుల గ్రూప్ ఎండీ జీఎస్ రావు



మాదాపూర్ (హైదరాబాద్): రోబోటిక్ వైద్య విధానాలతో నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు యశోద హాస్పిటల్స్ రోబోటిక్ వర్క్‌షాపును నిర్వహించడం గర్వకారణమని యశోదగ్రూప్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్.రావు తెలిపారు. మాదాపూర్‌లోని యశోద హాస్పిటల్‌లో గైనకాలజిక్, ఆంకాలజీపై రెండ్రోజుల అంతర్జాతీయ రోబోటిక్ కాన్ఫరెన్స్, లైవ్‌వర్క్‌షాప్‌లను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గైనకాలజీ వైద్యరంగంలో అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక రోబోటిక్ వైద్య విధానాలను 1,000 మందికి పైగా గైనకాలజిస్టులు, ఆంకాలజిస్టులు, ప్రముఖవైద్య నిపుణులతో ప్రత్యక్ష వర్క్‌షాప్, ఇంటరాక్టివ్ సెషన్‌లను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు వైద్యులు పాల్గొన్నారు.

కృష్ణాజలాల వాటా తేల్చలేని దిక్కుమాలిన ప్రభుత్వం: భట్టి



సాక్షి, నాగర్‌కర్నూల్: పదేళ్లుగా కృష్ణాజలాల వాటా తేల్చలేని ఈ దిక్కుమాలిన ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పాలని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. భట్టి చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర శనివారం నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం వట్టెం గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టు కింద చేపట్టిన వట్టెం రిజర్వాయర్ పనులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. పాలమూరు ప్రాజెక్టును కుర్చీ వేసుకుని కూర్చొని 30 నెలల్లో పూర్తిచేస్తానని చెప్పిన సీఎం కేసీఆర్‌కు ఇన్నిఏళ్లుగా సమయం కుదరడం లేదన్నారు. సీఎంకు కార్యదర్శులకు హెలికాప్టర్ ఇచ్చి సందర్శనకు పంపుతుంటే మంత్రులు వెనకాల ఊరేగుతున్నారని భట్టి మండిపడ్డారు. రాష్ట్రం సాధించుకున్నదే సాగునీటి కోసమని.. అలాంటి సాగునీటి శాఖకు నాలుగున్నరేళ్లుగా మంత్రి కూడా లేరని అన్నారు. పాలమూరు ప్రాజెక్టును ఆపేందుకు కేసులు వేసిన కొల్లాపూర్ ఎమ్మెల్యేను డబ్బులిచ్చి బీఆర్‌ఎస్‌లో కలుపుకొన్నారని భట్టి ఆరోపించారు.



ఉప్పు తప్పించును వేసవి ముప్పు



మట్టిలో కలిపిన ఉప్పును చప్పరిస్తున్న జింకలు

జంతువుల్లో ఖనిజ లోపం ఏర్పడకుండా అధికారుల చర్యలు | కవ్వాల్ టైగర్ రిజర్వ్‌లో ఉప్పు గడ్డల ఏర్పాటు

సాక్షి ప్రతినిధి, మంచిర్యాల: వేసవి మండిపోతుండటంతో జంతువుల ఆరోగ్య పరిరక్షణపై అటవీ అధికారులు దృష్టి సారిస్తున్నారు. మనుషుల్లాగే వన్యప్రాణులు కూడా శరీరంలో ఖనిజాల (మినరల్స్) శాతం తగ్గిపోతే అనారోగ్యం బారిన పడతాయి. రోజువారీ ఆహారంలో భాగంగా ఖనిజాలు.. కూడా సరిగా అందితేనే జీవ క్రియలు సజావుగా సాగుతాయి. అయితే అడవుల్లో బతికే జంతువులు సహజ సిద్ధంగా తినే మేత ద్వారా ఉప్పు (సోడియం)ను తీసుకుంటాయి. బండలు, కర్రల్ని, నీటి మడుగుల వద్ద మట్టిని నాకుతూ శరీర సమతాస్థితిని కాపాడుకుంటాయి. అయితే గతంలో కంటే ప్రస్తుతం సహజసిద్ధ ఉప్పు లభ్యత తగ్గిపోయింది. మరోవైపు వేసవిలో డీహైడ్రేషన్ కారణంగా మరింత ఎక్కువగా మినరల్స్ అవసరం అవుతాయి. ఈ నేపథ్యంలో తగినంత ఉప్పు అందకపోతే వన్యప్రాణులు అనారోగ్యం బారిన పడే అవకాశాలు ఉంటాయి. కొన్ని సందర్భాల్లో చనిపోయే ప్రమాదం కూడా ఉంటుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని వాటి ఆవాసాల్లోనే నీటి కుంటల వద్ద అధికారులు ఉప్పు గడ్డలు ఏర్పాటు చేస్తున్నారు. గత రెండేళ్లుగా కవ్వాల్ టైగర్ రిజర్వు పరిధిలో ఈ పద్ధతిలో జంతువుల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు.

మట్టి, ఉప్పును కలిపి..

సహజమైన ఉప్పు, చెరువు మట్టి రెండింటినీ కలిపి (70 శాతం ఉప్పు, 30 శాతం చెరువు పూడిక మట్టి) కుప్పలా తయారు చేస్తారు. ఒక అడుగు లేదా అడున్నర ఎత్తులో నీటి కుంటలకు సమీపంలో జంతువులకు కనిపించేలా ఉంచుతారు. దాహం తీర్చుకోవడానికి వచ్చే జంతువులు కాళ్లు, కొమ్ములతో కుప్పల్ని గీరుతూ, మట్టిలో ఉన్న ఉప్పును నాలుకతో చప్పరిస్తుంటాయి. ఒక దాన్ని చూసి మరొకటి అలా నాకుతూ ఉంటాయి. ఒక్కోసారి గుంపులుగా కూడా వస్తుంటాయి. అలా పదే పదే నాకడం వల్ల వాటికి అవసరమైనంత ఉప్పు లభిస్తుంది. ఇప్పటికీ గ్రామాల్లో పశువులు, మేకలు, గొర్రెలకు ప్రత్యేకంగా ఉప్పును నాకిస్తుంటారు. ఈ విధానాన్నే అధికారులు అడవిలో ఉపయోగిస్తున్నారు. మొదట మార్కెట్‌లో దొరికే రెడీమేడ్ ఉప్పు గడ్డలను వాడేవారు. అయితే వాటి గడువు తేదీ, ప్రాసెస్ కారణంగా జంతువులకు అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉండటాన్ని దృష్టిలో పెట్టుకుని అటవీ సిబ్బందే సాధారణ ఉప్పును మట్టితో కలిపి జంతువులకు అందుబాటులో ఉంచుతున్నారు.

ఖనిజ లోపం ఏర్పడకుండా..

వన్యప్రాణుల్లో ఖనిజ లోపం రాకుండా నీటికుంటల వద్ద ఉప్పు గడ్డలను ఏర్పాటు చేస్తున్నాం. దాహం తీర్చుకోవడానికి వచ్చినప్పుడు మట్టిలో ఉన్న ఉప్పును అవి చప్పరిస్తున్నాయి. ఇది వాటి ఆరోగ్యాన్ని కాపాడుతోంది.



– ఎస్.మాధవరావు
ఎఫ్‌డీవో, జన్నారం,
మంచిర్యాల జిల్లా

మౌలిక సదుపాయాలే కీలకం

అప్పుడే ఆర్థిక వ్యవస్థ త్వరితగతిన అభివృద్ధి

- ఆరోగ్యకరమైన పెట్టుబడుల ద్వారానే అది సాధ్యం
- నీతి ఆయోగ్ భేటీలో సీఎం వైఎస్ జగన్ స్పష్టీకరణ



ప్రధాని మోదీ, నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్‌బేరిలతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు

సాక్షి, న్యూఢిల్లీ: దేశంలో ఆరోగ్యకరమైన పెట్టుబడుల ద్వారా మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తేనే ఆర్థిక వ్యవస్థ శీఘ్రగతిన పురోగమిస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. దేశ జీడీపీలో తయారీ, సేవల రంగం వాటా 85 శాతం దాటినప్పుడే 'వికసిత్ భారత్' లక్ష్యం నెరవేరుతుందని స్పష్టం చేశారు. రెండు రంగాల ప్రపంచ సగటు వాటా 91.5 శాతంగా ఉందని, ఈ లక్ష్యాన్ని సాధించడానికి వ్యవసాయం, పెట్టుబడులు.. రెండింటికీ సంబంధించిన అంశాలపై ప్రధానంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆహార రంగంలో స్వయం సమృద్ధిని సాధించడంతోపాటు, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడానికి కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని రాష్ట్రాలూ ఒక జట్టుగా పని చేయాలని, ప్రతి రాష్ట్రం శ్రేయస్సు మొత్తం దేశంతో ముడిపడి ఉంటుందని చెప్పారు. శనివారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ ఎనిమిదవ పాలక మండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. నీతి ఆయోగ్ చర్చించే వివిధ అంశాల్లో రాష్ట్రం సాధించిన ప్రగతిని వివరిస్తూ ఒక నోట్ సమర్పించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.

- ఏపీ ప్రభుత్వం పోర్టు ఆధారిత అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. రాష్ట్రంలో కొత్తగా 4 కొత్త పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు ఏర్పాటవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కర్నూలులోని ఓర్వకల్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసింది. విశాఖపట్నంలో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని పీపీపీ పద్ధతిలో నిర్మిస్తోంది. విశాఖపట్నంలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ – 2023కు అద్భుత స్పందన లభించింది. రూ.13 లక్షల కోట్ల భారీ పెట్టుబడులతో వివిధ సంస్థలు, కంపెనీలు ముందుకు వచ్చాయి. దీని వల్ల దాదాపు 6 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.
- ప్రజారోగ్యం, పౌష్టికాహారం కూడా చాలా ముఖ్యమైన అంశాలు. పెరుగుతున్న ఆరోగ్య సంరక్షణ ఖర్చులు, పెరుగుతున్న సంక్రమించని దీర్ఘకాలిక వ్యాధులైన హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం వంటి అనారోగ్యాలకు సమయానికి చికిత్స అందించకపోతే తీవ్ర సమస్యలకు దారితీస్తుంది. టెరిటరీ హెల్త్‌కేర్ పేరిట అతిపెద్ద భారానికి దారితీస్తుంది. అందుకనే దీనిపై ఎక్కువగా శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది. హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్, పౌష్టికాహారంపై అత్యంత దృష్టి పెట్టాలి.

కేంద్ర మంత్రి షెకావత్‌తో సీఎం వైఎస్ జగన్ భేటీ

సాక్షి, న్యూఢిల్లీ: ఢిల్లీ పర్యటనలో భాగంగా రెండవ రోజు శనివారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. కేంద్ర జల శక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో భేటీ అయ్యారు. ఉదయం ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ 8వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న సీఎం.. సాయంత్రం 6.30 గంటలకు షెకావత్‌తో 40 నిమిషాల పాటు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పోలవరం ప్రాజెక్టుపై ప్రధానంగా చర్చించారు. ప్రాజెక్టు పనులు వెంటనే పూర్తయ్యేలా సహకారం అందించాలని, సవరించిన అంచనాల వ్యయం నిధులు విడుదల చేయాలని కోరారని తెలిసింది.

- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, లార్జ్ లాంగ్వేజ్‌ల ప్రవాహం ప్రపంచాన్ని శరవేగంగా మారుస్తోంది. మనం పాఠ్యాంశాల్లోనే అర్థవంతమైన, డైనమిక్ నైపుణ్యాలను నేర్చుకునేలా కొత్తవాటిని ప్రవేశపెట్టాలి. పాఠ్య ప్రణాళికను డైనమిక్‌గా తీర్చిదిద్దాలి.

మోదీ పాలనపై 'ఇంటింటికీ బీజేపీ' ప్రచారం

- మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా నిర్వహణ
- జూన్ 1న అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గ కేంద్రాల్లో కార్యక్రమాలు
- ఆ తర్వాత ప్రతి ఎంపీ, ఎమ్మెల్యే నియోజకవర్గంలో బహిరంగ సభ

సాక్షి, హైదరాబాద్: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనను పూర్తిచేసుకున్న సందర్భంగా ఈ నెల 30 నుంచి జూన్ 30 దాకా చేపట్టనున్న 'మహాజన సంపర్క్ అభియాన్'లో భాగంగా 'ఇంటింటికీ బీజేపీ'పేరిట ప్రచార కార్యక్రమాలను రాష్ట్ర బీజేపీ నిర్వహించనుంది. జూన్ 23న పార్టీ సిద్ధాంతకర్త డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి నుంచి జూన్ 30 వరకు మోదీ ప్రభుత్వ విజయాలు, సంక్షేమ పథకాలను పుస్తకాలు, కరపత్రాల రూపంలో ప్రజలకు పంపిణీ చేయనుంది. కేంద్రంలో వివిధ రంగాల్లో తెచ్చిన కీలక మార్పులు, సంస్కరణలను వివరించనుంది. జాతీయ విద్యావిధానం, ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్ రద్దు, భవ్య రామమందిర నిర్మాణం వంటి వివిధ విషయాలను గురించి తెలియజేయనుంది. మరో 5–6 నెలల్లోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రతి పోలింగ్ బూత్‌స్థాయి వరకు పార్టీ ప్రచారాన్ని, ఎన్నికల గుర్తును తీసుకెళ్లేందుకు నెల రోజుల కార్యక్రమాలు దోహదపడతాయని బీజేపీ నేతలు భావిస్తున్నారు.

ఎంపీ సీట్లను 5 క్లస్టర్లుగా విభజన...

మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా రాష్ట్రంలోని 17 ఎంపీ స్థానాలను 5 క్లస్టర్లుగా (మూడు లేదా నాలుగు నియోజకవర్గాలు ఓ క్లస్టర్)గా విభజించి ఒక్కో క్లస్టర్‌కు ఒక కేంద్ర మంత్రి, ఒక నేషనల్ ఆఫీస్ బేరర్‌ను ఇన్‌చార్జీలుగా నియమించనున్నారు.

ఎంపీ, అసెంబ్లీ సీట్లవారీగా సభలు

బీజేపీ నెల రోజుల కార్యక్రమంలో భాగంగా తొలుత జూన్ 1న అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గ కేంద్రాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆ తర్వాత 17ఎంపీ, 119ఎమ్మెల్యే స్థానాల పరిధిలో ఒక్కో బహిరంగ సభచొప్పున నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇవే కాకుండా కిందిస్థాయి వరకు అసెంబ్లీ, మండల కేంద్రాలు, శక్తి కేంద్రాలు (3–4 పోలింగ్ బూత్‌లు కలిపి ఒక కేంద్రం), పోలింగ్ బూత్‌ల స్థాయిల్లో కార్యక్రమాలు నిర్వహిస్తారు.

రాష్ట్రం కోసం ప్రధాని పదవిని తిరస్కరించా

మహానాడులో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు



శనివారం రాజమండ్రిలో జరిగిన టీడీపీ మహానాడులో ప్రసంగిస్తున్న చంద్రబాబు

రాజమండ్రి నుంచి సాక్షి ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ కోసం గతంలో తాను ప్రధాన మంత్రి పదవిని తిరస్కరించానని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు చెప్పారు. 1996లో తనను ప్రధానిగా ఉండమని కోరినా, తెలుగువారి ప్రయోజనాల కోసం, రాష్ట్రం కోసం అప్పట్లో సున్నితంగా ఆ పదవిని తిరస్కరించానని తెలిపారు. రాజమండ్రిలో జరుగుతున్న మహానాడులో తొలిరోజు శనివారం ఆయన ప్రారంభ, ముగింపు ఉపన్యాసాలతోపాటు ప్రతి తీర్మానం సందర్భంగా మాట్లాడారు. అధికారంలోకి వస్తే ప్రజలు మెచ్చేలా అదిరిపోయే సంక్షేమాన్ని అమలు చేస్తామన్నారు. సంపదను సృష్టించి పేదలకు పంచుతామని, పేదలను ధనికులుగా మారుస్తామని చెప్పారు. ఆదివారం తొలి దశ మేనిఫెస్టోను ప్రకటిస్తామన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధమని చెప్పారు. పార్టీ అధిష్టానానికి, క్యాడర్‌కు ఉన్న గ్యాప్ పోయిందన్నారు. భవిష్యత్తులో ప్రతి కార్యకర్తను ఆదుకునే బాధ్యత తనదని, అందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వచ్చేది కురుక్షేత్రమని, ఆ యుద్ధంలో వైఎస్సార్‌సీపీ కౌరవ సేనను ఓడించి శాసన సభను గౌరవ సభ చేసి అసెంబ్లీకి వెళతామని చెప్పారు. ఎవరైనా అడ్డం వస్తే తొక్కుకుంటూ ముందుకు పోతామన్నారు. రాష్ట్రంలో క్లాస్ వార్ జరగడం లేదని, క్యాష్ వార్ జరుగుతోందని చెప్పారు. 2014 తర్వాత వందల సంఖ్యలో పథకాలు అమలు చేశామన్నారు. రాష్ట్రంలో సీబీడీ ప్రభుత్వం ఉందని, కరప్షన్, ఇన్ ఎఫిషియంట్, డిస్ట్రక్షన్ ప్రభుత్వమని ఆరోపించారు. రివర్స్ టెండర్లని, పరిపాలనను రివర్స్ చేశారన్నారు.

యాదాద్రి సాంస్కృతిక విద్యా పీఠంలో ప్రవేశాలు

యాదగిరిగుట్ట: మహాత్మాగాంధీ విశ్వ విద్యాలయానికి అనుబంధంగా యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక విద్యా పీఠంలో 2023–24 సంవత్సరానికి వివిధ కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభమయ్యాయని ఆలయ ఈవో గీతారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసీ.. అన్ని తరగతుల వారికి ప్రవేశ అర్హత ఉందని, ప్రవేశాలకు చివరి తేదీ ఆగస్టు 31 అని వెల్లడించారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు దేవస్థానం కార్యాలయంలో, సాంస్కృతిక విద్యా పీఠంలో సంప్రదించాలని సూచించారు. ప్రథమ కక్ష సంవత్సరానికి 5వ తరగతి ఉత్తీర్ణత, ద్వితీయ కక్ష సంవత్సరానికి 6వ తరగతి ఉత్తీర్ణత, తృతీయ కక్ష సంవత్సరానికి 7వ తరగతి ఉత్తీర్ణత, చతుర్థ కక్ష సంవత్సరానికి 8వ తరగతి ఉత్తీర్ణత, పంచమ కక్ష (10వ తరగతి సమానం)కు 9 తరగతి ఉత్తీర్ణత, పీడీసీ (ఇంటర్ సమానం)కి 10వ తరగతి ఉత్తీర్ణత ఉండాలని వివరించారు. అన్ని తరగతులకు సంస్కృతంతో పాటు తెలుగు, ఆంగ్లం బోధించనున్నట్టు తెలిపారు. ఈ కోర్సులు చదివిన విద్యార్థులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉపాధ్యాయ, అధ్యాపక వృత్తులతో పాటు గ్రూప్స్ ఉద్యోగాలు పొందేందుకు అర్హులని, ఎలాంటి ప్రవేశ పరీక్షలు, రుసుములు ఉండవని స్పష్టం చేశారు.

మళ్లీ మార్కెట్‌లోకి

ఆర్టీసీ 'జీవా' నీళ్లు

సీసా నాణ్యత, లేబుల్ మార్చి మార్కెట్‌లోకి..

- ముందస్తు సర్వే లేకుండానే జనవరిలో బ్రాండ్ లాంచింగ్
- ఫిర్యాదులతో ఉపసంహరించుకుని, సరిదిద్ది విడుదల
- ఏసీ బస్సుల్లో ఉచిత సరఫరా.. ఎంజీబీఎస్, జేబీఎస్‌ల్లో అందుబాటులో
- కీలక సమ్మర్ మార్కెట్‌ను కోల్పోయిన ఆర్టీసీ

సాక్షి, హైదరాబాద్: ప్రత్యామ్నాయ ఆదాయం కోసం 'జీవా'పేరుతో ప్యాకేజ్డ్ తాగునీటి వ్యాపారంలోకి దిగిన ఆర్టీసీ అనుభవరాహిత్యంతో తల బొప్పి కట్టించుకుంది. ముందస్తు మార్కెట్ సర్వే చేయకుండా, సీసా డిజైన్, దాని నాణ్యతను సరిగా పట్టించుకోకుండా గత జనవరిలో హడావుడిగా బ్రాండ్‌ను ప్రారంభించి బొక్కబోర్లాపడింది. నీటి సీసాలను చూసి జనంతోపాటు సిబ్బంది పెదవి విరవడంతో ఆ స్టాకును ఉపసంహరించుకుంది. నాణ్యత పెంచి, సీసా లేబుల్ రంగును మార్చి నాలుగు నెలల విరామం తర్వాత మళ్లీ మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. సాధారణంగా సీసా నీటి వ్యాపారులకు వేసవే ప్రధాన ఆదాయ వనరు. ఏడాది అమ్మకాలు ఒకఎత్తయితే, వేసవి సమయంలో మార్కెటింగ్ మరో ఎత్తు. అలాంటి కీలక వేసవి వ్యాపార కాలాన్ని ఆర్టీసీ కోల్పోయింది. సీజన్ ముగిసే వేళ జనం ముందుకొచ్చింది. అది కూడా నగరంలోని ఎంజీబీఎస్, జేబీఎస్ బస్టాండ్లలో మాత్రమే అందుబాటులోకి తెచ్చింది.

అప్పుడు నీలం.. ఇప్పుడు ఆకుపచ్చ..

ప్రత్యామ్నాయ ఆదాయం కోసం ఆర్టీసీ పెట్రోల్ బంకుల ప్రారంభం లాంటి కొత్త మార్గాలు అన్వేషిస్తోంది. ఏసీ బస్సుల్లో ప్రయాణికులకు ఉచితంగా నీటి సీసాలందించటం కోసం ఓ ప్రధాన బ్రాండ్ నుంచి భారీగా కొంటోంది. ఆర్టీసీ కార్యాలయాల్లోనూ ఆ సీసాల వినియోగంతో సాలీనా రూ.5 కోట్ల వరకు ఖర్చు చేస్తోంది. దీన్ని తప్పించడంతోపాటు, అదనంగా ఆదాయం సమకూర్చుకునేందుకు సొంతంగా నీటి సీసాలను అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. రెండు కంపెనీలతో ఒప్పందం కూడా చేసుకుంది. జీవా అన్న హిబ్రూ భాషలోని పదంతో దానికి నామకరణం చేసింది. కానీ, ముందస్తు కసరత్తులో అధికారులు విఫలమయ్యారు. రవాణాశాఖ మంత్రి పువ్వాడ, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డిల ఆధ్వర్యంలో జనవరిలో బ్రాండ్‌ను లాంచ్ చేసి తొలి విడత స్టాకును బస్టాండ్లలో అందుబాటులోకి తెచ్చారు. ఇతర బ్రాండ్ల తరహాలో జీవా నీటి సీసా లేబుల్ కూడా నీలి రంగులో ఉండటంతో ప్రత్యేకత లేకుండాపోయిందన్న ఆరోపణ వెంటనే వచ్చింది. ఇక సీసా నాణ్యత సరిగా లేక పట్టుకుంటే వంగిపోతుండటంతో ప్రయాణికులు తిరస్కరించారు. ఫీడ్‌బ్యాక్ బాగా లేదని గుర్తించి స్టాకును ఉపసంహరించుకుని సీసా నాణ్యత కోసం కంపెనీకి స్టాకును వాపసు చేశారు. నాలుగు నెలల కసరత్తు తర్వాత నీలి రంగు స్థానంలో ఆకుపచ్చ రంగు కొత్త తరహా లేబుల్, నాణ్యమైన సీసాతో మళ్లీ కొత్త స్టాకు తెచ్చారు. ప్రస్తుతం మహాత్మాగాంధీ బస్టాండు, జూబ్లీ బస్టాండ్లలోని దుకాణాల్లో లీటరు సీసాలు అందుబాటులో ఉంచారు. మిగతా బస్టాండ్లలోని దుకాణాల్లో అందుబాటులోకి తెచ్చేందుకు మరో 20 రోజుల సమయం పడుతుందని తెలుస్తోంది. ఇక అరలీటరు సీసాల పంపిణీని రెండు రోజుల క్రితం ఏసీ బస్సుల్లో ప్రారంభించారు.



రోజుకు 1,400 సీసాల విక్రయం..

కొత్త స్టాక్ రాగానే విక్రయాలు జోరందుకున్నాయి. ఎంజీబీఎస్‌లో సగటున రోజుకు వేయి సీసాలు అమ్ముడవుతున్నాయని, జేబీఎస్‌లో ఆ సంఖ్య 400 వరకు ఉందని సిబ్బంది చెబుతున్నారు. ప్రధాన బ్రాండ్లలాగే లీటరు నీటి సీసా రూ.20 మాత్రమే ఉన్నందున ప్రయాణికులు ఆర్టీసీ 'జీవా'నీటినే కొని సంస్థకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇది సంస్థ ఆర్థికంగా మెరుగుపడేందుకు దోహదపడుతుందని పేర్కొంటున్నారు.

సీఏలు దేశ ఆర్థిక వ్యవస్థకు బ్రాండ్ అంబాసిడర్లు

- మోదీ పాలనలో పెరిగిన దేశ ఆర్థిక ప్రగతి
- ఐసీఏఐ స్నాతకోత్సవంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



స్నాతకోత్సవంలో విద్యార్థినికి పట్టా అందజేస్తున్న బండి సంజయ్

మాదాపూర్ (హైదరాబాద్): సీఏలు అంటే అకౌంటెంట్లు మాత్రమే కాదని, సీఏలు దేశ ఆర్థిక వ్యవస్థకు బ్రాండ్ అంబాసిడర్లు అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. శనివారం ఆయన మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో జరిగిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక భారత ఆర్థిక వ్యవస్థ రూపురేఖలే మారిపోయాయన్నారు. 2047 నాటికి భారత్‌ను ప్రపంచంలో నంబర్‌వన్ చేయాలనే లక్ష్యంతో మోదీ రాత్రింబవళ్లు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సీఏలు సక్రమంగా పన్నులు కట్టించడం వల్లనే దేశం పురోగమిస్తోందన్నారు. తమ క్లయింట్‌లను ప్రోత్సహిస్తూ సీఏలు కట్టిస్తున్న పన్నుల వల్ల ఈ దేశంలో 80 కోట్ల మంది పేదలకు మూడు పూటల భోజనం అందిస్తున్నామని, జాతీయ రహదారులు నిర్మించడంతోపాటు ఇతర మౌలిక వసతులు కల్పిస్తున్నామని సంజయ్ అన్నారు. అలాగే విదేశీ పెట్టుబడుల రాకలో సీఏల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అనంతరం సీఏ కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్‌లను ప్రదానం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కౌన్సిల్ మెంబర్స్ ఎం.శ్రీధర్, దయానివాస్ శర్మ, సునీల్ మాండవ, శరణ్‌కుమార్, చెంగల్‌రెడ్డి, సతీశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా కబ్జా భూముల స్వాధీనం

మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: అన్యాక్రాంతమైన దేవుడి మాన్యాన్ని తిరిగి స్వాధీనం చేసుకునే విషయంలో అధికారులు పక్కాగా వ్యవహరించాలని దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆదేశించారు. దశలవారీగా రాష్ట్రంలో ఇప్పటివరకు 6,002 ఎకరాలను తిరిగి స్వాధీనం చేసుకోగా, ఇప్పటికీ అన్యాక్రాంతంలో ఉన్న భూముల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. కోర్టుల్లో గట్టిగా పోరాడి కబ్జాదారులకు అవకాశం లేకుండా చేయాలని సూచించారు. ఆయన శనివారం దేవాదాయ శాఖాధికారులతో సమీక్షించి పలు అంశాలపై చర్చించారు. కొత్తగా మరిన్ని ఆలయాలకు ధూప, దీప నైవేద్య పథకం వర్తింపు కసరత్తును వేగంగా పూర్తి చేయాలన్నారు. సర్వ శ్రేయో నిధి ద్వారా చేపట్టిన ఆలయాల నిర్మాణం కూడా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను దేవాదాయశాఖ తరపున ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పురుషోత్తపట్నంలో ఉన్న భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ భూముల పరిరక్షణకు పకడ్బందీగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. సమావేశంలో కమిషనర్ అనిల్‌కుమార్, అదనపు కమిషనర్లు కృష్ణవేణి, జ్యోతి, స్థపతి వల్లినాయగం పాల్గొన్నారు.

కోతుల కట్టడికి మరిన్ని స్టెరిలైజేషన్ సెంటర్లు


అటవీశాఖపై సమీక్షలో అధికారులకు మంత్రి ఇంద్రకరణ్ ఆదేశం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో కోతుల బెడద నియంత్రణకు నిర్మల్‌లో నెలకొల్పిన స్టెరిలైజేషన్ సెంటర్ తరహాలో దశలవారీగా అన్ని జిల్లాలకు ఈ సెంటర్లను విస్తరించాలని అధికారులను అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆదేశించారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్‌కు సూచించారు. శనివారం సచివాలయంలో అటవీశాఖ పనితీరుపై సమీక్షలో మంత్రి ఇంద్రకరణ్ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల్లో కోతుల బెడద అధికంగా ఉందని, రైతులు కూడా ఇబ్బంది పడుతున్న విషయం తమ దృష్టికి వస్తోందన్నారు. ఈ సందర్భంగా బీడీ కార్మికులకు సేకరణ చార్జీలు, బోనస్ ఆన్‌లైన్ ద్వారా నేరుగా ఖాతాలకు చెల్లింపు ప్రక్రియను అధికారులతో కలిసి మంత్రి ప్రారంభించారు. సుమారు లక్ష మంది లబ్ధిదారులకు రూ. 220 కోట్ల బోనస్ చెల్లించడంపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో అటవీ అభివృద్ధి సంస్థ వీసీ, ఎండీ చంద్రశేఖర్‌రెడ్డి, అటవీశాఖ జాయింట్ సెక్రటరీ ఎం. ప్రశాంతి, పీసీసీఎఫ్‌లు లోకేశ్ జైస్వాల్, ఎలూసింగ్ మేరు, ఎంసీ పర్గెయిన్, ఆర్థిక శాఖ డిప్యూటీ సెక్రటరీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM



'ప్రజల రుణం తీర్చుకునేందుకు ఎంతటి కృషికైనా సిద్ధంగా ఉండాలి'

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00 సంపుటి: 16 సంచిక: 66

SUNDAY Special ఆదివారం 28-5-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



ఆరోగ్యాన్ని పొడిచే పిడిబాకు!

పొగాకు ఉత్పాదనల అలవాటు కారణంగా వచ్చే కేన్సర్లు, గుండె జబ్బులు, ఊపిరితిత్తుల సమస్యలతో దేశవ్యాప్తంగా ఏటా 13.50 లక్షల మంది మృత్యువాతపడుతున్నారు.

- 2లో



వైద్య విద్యార్థుల స్టైపెండ్ పెంపు

హౌస్ సర్జన్లతో పాటు పీజీ మెడికల్, పీజీ డిప్లొమా, సూపర్ స్పెషాలిటీ, సీనియర్ రెసిడెంట్ల స్టైపెండ్‌ను పెంచుతూ వైద్య,ఆరోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

- 12లో



ఓటర్ల జాబితాకి 'రెండో' సవరణ

2023 అక్టోబర్ 1 అర్హత తేదీగా ఓటర్ల జాబితా రెండో ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహించనుంది.

- వివరాలు 3లో



99 నియోజకవర్గాల్లో...

వచ్చే నెల 9న 99 నియోజకవర్గాల్లో రెండో విడత సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించేందుకు కార్యాచరణ సిద్ధమైంది.


- వివరాలు 3లో



పండుగలా యోగా...

దీపావళి, ఉగాదిలాగా యోగా దినోత్సవాన్ని కూడా ఒక పండుగలా సంతోషంగా జరుపుకోవాలని గవర్నర్ తమిళిసై అన్నారు.

- వివరాలు 3లో



కులవృత్తులకు రూ. లక్ష సాయం

కేవలం కులవృత్తిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న కుటుంబాలకు రూ.లక్ష చొప్పున సాయం అందించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

- వివరాలు 12లో



అవినాశ్‌ను అరెస్టు చేయొద్దు

సీబీఐని ఆదేశించిన తెలంగాణ హైకోర్టు

- బలవంతపు చర్యలు వద్దంటూ మధ్యంతర ఉత్తర్వులు
- 31న తుది తీర్పు ఇస్తామని వెల్లడి
- తల్లితో ఆస్పత్రిలో ఉండేందుకు అవినాశ్‌కు అనుమతి
- హైకోర్టు అడిగిన పలు ప్రశ్నలకు నీళ్లు నమిలిన సీబీఐ
- 'లేదు.. తెలియదు..' దాదాపు అన్ని ప్రశ్నలకు ఇదే రీతిలో సమాధానం

సాక్షి, హైదరాబాద్: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డిని అరెస్టు చేయొద్దని తెలంగాణ హైకోర్టు సీబీఐని ఆదేశించింది. ఈ నెల 31న తుది తీర్పు ఇచ్చేవరకు ఆయనపై ఎలాంటి కఠినచర్యలు చేపట్టవద్దని స్పష్టం చేసింది. హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో అవినాశ్‌రెడ్డి తల్లికి శస్త్రచికిత్స జరుగుతున్న నేపథ్యంలో ఆమె వెంట ఉండేందుకు ఆయనకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు తెలంగాణ హైకోర్టు శనివారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే అవినాశ్ తండ్రి

మిగతా 3వ పేజీలో ▶

ఇవి ఎమర్జెన్సీ రోజులు!

కేంద్రం అరాచకాలు, ఆగడాలు పరాకాష్టకు చేరాయి: సీఎం కేసీఆర్

- బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందిపెడుతున్నారు
- సుప్రీంకోర్టు తీర్పులను సైతం కేంద్రం గౌరవించడం లేదు
- ఢిల్లీ ప్రభుత్వ అధికారాలపై కోర్టు తీర్పును కాలరాసేలా ఆర్డినెన్స్... ఇది ఢిల్లీ ప్రజలను అవమానించడమే
- కర్ణాటకలో ప్రజలు బీజేపీకి కర్రుకాల్చి వాతపెట్టారు.. ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలని వ్యాఖ్య
- మా పోరాటం ఢిల్లీ కోసమే కాదు దేశం కోసం: కేజ్రీవాల్
- బీజేపీ కార్యాలయాలుగా రాజ్‌భవన్‌లు: భగవంత్‌సింగ్ మాన్
- ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌తో ఢిల్లీ, పంజాబ్ సీఎంల భేటీ



మీడియాతో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్. చిత్రంలో భగవంత్ మాన్, కేజ్రీవాల్

బీజేపీయేతర ప్రభుత్వాలను కేంద్రం వేధిస్తోంది

చాలా రాష్ట్రాల్లోని బీజేపీయేతర ప్రభుత్వాలను కేంద్రం ఇబ్బందులకు గురిచేస్తోంది. రకరకాల దాడులు చేస్తూ వేధించడంతోపాటు అనేక రకాల దుర్మార్గాలకు బీజేపీ ప్రభుత్వం ఒడిగడుతోంది. ఢిల్లీలో కేజ్రీవాల్ నేతృత్వంలో ఆప్ మూడు పర్యాయాలు గెలిచినా.. కేంద్రం దుర్మార్గంగా లెఫ్టినెంట్ గవర్నర్‌ను తెచ్చి ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచిన ప్రభుత్వాన్ని ఊపిరాడనీయకుండా చేసింది. కేజ్రీవాల్ ప్రభుత్వం సుప్రీంను ఆశ్రయించి ఉపశమనం పొందినా.. మోదీ సర్కారు ఆర్డినెన్స్ తెచ్చి ఢిల్లీ ప్రజలను అవమానించింది. ఇలాంటి వారికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం. - కేసీఆర్

ప్రజా ప్రభుత్వాలను పనిచేయనీయరా?

ప్రజలు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే.. ఆ ప్రభుత్వాన్ని ప్రధాని మోదీ పని చేయనీయరు. విపక్ష పార్టీలు అధికారంలోకి వస్తే.. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వాన్ని కూల్చివేస్తున్నారు. ఈడీ, సీబీఐలను పంపి బెదిరించి ఎమ్మెల్యేల్లో చీలిక తెస్తారు. లేకుంటే గవర్నర్లను దుర్వినియోగం చేస్తూ ఆర్డినెన్స్ తెచ్చి ప్రభుత్వాన్ని పని చేయనీయరు. తెలంగాణ గవర్నర్ సైతం బిల్లులు పాస్ చేయడం లేదు. - కేజ్రీవాల్

సాక్షి, హైదరాబాద్: దేశంలో కేంద్ర ప్రభుత్వ అరాచకాలు, ఆగడాలు మితిమీరి పరాకాష్టకు చేరుకుంటున్నాయని.. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను ముప్పుతిప్పలు పెడుతూ పనిచేయనీయడం లేదని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు మండిపడ్డారు. చివరికి సుప్రీంకోర్టు తీర్పుకు కూడా అతీగతీ లేకుండా పోయిందని, ఎమర్జెన్సీ రోజులు గుర్తుకొస్తున్నాయని పేర్కొన్నారు. దేశంలో ఇందిరాగాంధీ నాటి ఎమర్జెన్సీకి ముందు ఇలాంటి పరిస్థితే ఉండేదని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అదే దారిలో నడుస్తోందని విమర్శించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణలోనే అధికారులందరూ పనిచేయాలని.. వారి బదిలీలు, ఇతర అంశాలు రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లోనే ఉండాలని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టమైన తీర్పు ఇచ్చిందని.. కానీ

మిగతా 5వ పేజీలో ▶

బీజేపీపై పోరులో మాది ప్రత్యేక శైలి!

- కేజ్రీవాల్‌తో భేటీలో స్పష్టం చేసిన కేసీఆర్
- బీఆర్ఎస్‌ను విస్తరిస్తూనే భావ సారూప్య పార్టీలతో పనిచేస్తాం

- 5లో

రాష్ట్రాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి



2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

- ఉమ్మడి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి
- ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటన
- నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం

భారత్‌ను 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుకోవాలని, ఈ లక్ష్య సాధన కోసం ఒక ఉమ్మడి ప్రణాళిక సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. శనివారం ఢిల్లీలో 'నీతి ఆయోగ్' ఎనిమిదో గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్ర మంత్రులను ఉద్దేశించి ప్రధానమంత్రి ప్రసంగించారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. కేంద్రం, రాష్ట్రాలు కలిసి ఉమ్మడి ప్రణాళికను తయారు చేసుకోవాలని సూచించారు. రాష్ట్రాలు ఆర్థికంగా బలంగా ఉంటే ప్రజాసంక్షేమ పథకాలను సజావుగా అమలు చేయవచ్చని తెలిపారు.

- వివరాలు 6లో

లిక్కర్ డబ్బులు పంచుకోడానికొచ్చారు

- కేసీఆర్‌తో ఢిల్లీ, పంజాబ్ సీఎంల భేటీ అందుకే..
- ఖమ్మం నిరుద్యోగ మార్చ్‌లో బండి సంజయ్ ఆరోపణ
- కొలువులు రావాలంటే కమలం రావాలని వ్యాఖ్య

5లో



జయహో ఎవరెస్ట్

మే 29, 2023 నాటికి
ఎడ్మండ్ హిల్లరీ, టెన్జింగ్ నార్గెలు
ఎవరెస్ట్ అధిరోహించి 70 ఏళ్లు.
ఆ సందర్భంగా నేపాల్‌లోని లుక్లా ఎయిర్‌పోర్ట్‌లో
వాళ్లిద్దరి బంగారు విగ్రహాలు ప్రతిష్ఠించారు.
అంతేనా?
షెర్పాల ఘన ఆరోహణ సంప్రదాయాన్ని నిలబెడుతూ
'ఎవరెస్ట్ మేన్'గా ఖ్యాతినెక్కిన 'కమిరత్న షెర్పా'
మే 23న 28వసారి ఎవరెస్ట్ ఎక్కి
ఆ మహా పర్వతం ఒడికి తాను
ముద్దుబిడ్డని నిరూపించుకున్నాడు.
ఎవరెస్ట్– ఒక ధవళ దేవత.
ఈ ఆరాధన ఎప్పటికీ వైరలే.


● హిల్లరీ–నార్గె విగ్రహాలు
● కమిరత్న షెర్పా

ఎంత బాగుందో ఆ సన్నివేశం

మే 26న, నేపాల్‌లోని లుక్లా ఎయిర్‌పోర్ట్‌లో (దీని పేరు టెన్సింగ్–హిల్లరీ ఎయిర్‌పోర్ట్) ఎడ్మండ్ హిల్లరీ, టెన్జింగ్ నార్గె బంగారు విగ్రహాలు ప్రతిష్ఠిస్తే ఆ కార్యక్రమంలో హిల్లరీ కుమారుడు పీటర్ హిల్లరీ, టెన్జింగ్ కుమారుడు జామ్లింగ్ నార్గె పాల్గొన్నారు. డెబ్బయి ఏళ్ల క్రితం తమ తండ్రులు సృష్టించిన ఘన చరిత్రను వాళ్లు గుర్తు చేసుకోవడం, పొంగిపోవడం అందరినీ ఉద్వేగభరితం చేసింది. ఎవరెస్ట్‌ను నేపాల్‌వైపు ఎక్కాలనుకునేవారు మొదట లుక్లా ఎయిర్‌పోర్ట్‌లోనే దిగుతారు కాబట్టి వారికి స్ఫూర్తినివ్వడానికి, 70 ఏళ్ల ఉత్సవాల్లో భాగంగా ఈ విగ్రహాలు ఆవిష్కరించారు.

ఇప్పటికి 6 వేల మంది

డెబ్బయి ఏళ్ల క్రితం అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ హిల్లరీ, నార్గెల జంట ఎవరెస్ట్‌ను అధిరోహించాక అప్పటి నుంచి ఇప్పటి వరకూ హిమాలయన్ డేటాబేస్ ప్రకారం ఆరు వేల మంది ఎవరెస్ట్ అధిరోహించారు. దానికి రెట్టింపు మంది ఎవరెస్ట్ బేస్‌క్యాంప్ వరకూ వెళ్లి వచ్చారు. పర్వతారోహకుల తొలి ఆరోహణ కలగా ఇప్పటికీ ఎవరెస్ట్ నిలిచి ఉంది. ఇప్పుడు నేపాల్‌వైపు నుంచి ఎవరెస్ట్ అధిరోహించాలంటే 9 లక్షలు పర్మిట్ ఫీజు కట్టాలి. ఈ సీజన్‌లో 478 మందికి పర్మిట్ ఇచ్చారు. వీరిలో చాలామంది గైడ్‌ను తీసుకెళతారు కాబట్టి రికార్డు స్థాయిలో 900 మంది ఈ సీజన్‌లో ఎవరెస్ట్‌ను అధిరోహిస్తారని భావిస్తున్నారు.

మంచుపులి

హిల్లరీకి దారి చూపేందుకు వచ్చి చరిత్రలో నిలిచిన షెర్పా టెన్జింగ్ నార్గెను 'మంచు పులి' అని పిలుస్తారు. ఆ షెర్పాల జాతికే చెందిన కమిరత్న షెర్పాను 'ఎవరెస్ట్ మేన్' అని పిలుస్తారు. ఎందుకంటే ఇతను ఎవరెస్ట్ గైడ్‌గా పని చేస్తూ ఇప్పటికి 27సార్లు ఆ శిఖరాగ్రాన్ని ఎక్కి దిగాడు. అందుకని అత్యధికసార్లు ఎవరెస్ట్ ఎక్కిన ఘనత ఇతని పేరు మీద ఉంది. అయితే మొన్నటి మే 22న పసాంగ్ దవ రత్న అనే మరో షెర్పా 27వసారి ఎవరెస్ట్ అధిరోహించి కమిరత్న రికార్డును సమం చేశాడు. ఇది ఏమాత్రం రుచించని కమిరత్న ఆ మరుసటి రోజు ఉదయానికి ఎవరెస్ట్ ఎక్కి 28 వసార్లు ఎక్కిన ఏకైక వ్యక్తిగా రికార్డు తన పేరు మీదే నిలుపుకున్నాడు. ఈ మే నెలలో కమిరత్న రెండుసార్లు ఎవరెస్ట్ ఎక్కాడు. హైదరాబాద్ బెజవాడల మధ్య తిరిగినంత సులభంగా ఎవరెస్ట్ అధిరోహిస్తున్న ఇతణ్ణి మరో మంచుపులి అనక ఇంకేం అనగలం.

వైరల్

డాక్టర్ గారు డ్యాన్స్ చేశారు!



పని ఒత్తిడిలో ఉన్న వారికి హాబీలే రిలాక్సేషన్.

కర్నాటకలోని మంగళూరుకు చెందిన దర్శిని రేష్మా ప్రదీప్ డాక్టర్ కావాలనుకొని డ్యాన్సర్ కాలేదు. డాక్టర్ కావాలనుకున్న కలను నిజం చేసుకున్న దర్శిని ఎంత బిజీగా ఉన్నాసరే, తనలోని 'నృత్యకళ'ను కాపాడుకుంటోంది. పని ఒత్తిడి నుంచి బయటపడడానికి, మనసు తేలిక చేసుకోవడానికి ఆమె అనుసరించే మార్గం.. డ్యాన్స్. షారుక్‌ఖాన్ హీరోగా చేసిన 'రా.వన్' సినిమాలోని పాపులర్ సాంగ్ 'చెమ్మక్ చెల్లో' పాటకు ఆమె చేసిన డ్యాన్స్ వీడియో క్లిప్ ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్‌గా మారింది.'ఐ లవ్ దిస్ పార్ట్ ఆఫ్ ది సాంగ్' కాప్షన్‌తో పోస్ట్ చేసిన ఈ వీడియోక్లిప్ 2.5 మిలియన్‌ల వ్యూస్‌ను సొంతం చేసుకుంది. 'చెమ్మకు చెల్లో' సాంగ్ సంగతి ఎలా ఉన్నా...

దర్శిని డ్యాన్స్ స్టెప్పులను చూస్తుంటే మన 'ఇంద్ర' సినిమాలోని 'దాయి దాయి దామ్మా కులికే కుందనాలబొమ్మ' వీణ స్టెప్పులు గుర్తుకొస్తున్నాయి. 'గుడ్ డ్యాన్సింగ్' 'వాట్ ఏ లవ్లీ డ్యాన్స్'... మొదలైన కామెంట్స్‌తో స్పందించారు నెటిజనులు.

ఆ రోజుల్లో... ఐషూ



ఈ ఫొటోను చూస్తూ 'ఇది అంతర్జాల విందు' అన్నారు ఒక యూజర్.

21 సంవత్సరాల వయసులో 'మిస్ వరల్డ్' అందాల కిరీటాన్ని గెలుచుకుంది ఐశ్వర్య రాయ్. ఆ శుభదినాన తల్లితో కలిసి ఫ్లోర్ మ్యాట్‌పై కూర్చొని భోజనం చేస్తున్న ఫొటో వైరల్‌గా మారింది. భారతీయతకు, భారతీయ భోజన సంప్రదాయాలకు అద్దం పట్టే ఫొటో ఇది.

పాపులర్ పేజ్ 'హిస్టారిక్ విడ్స్'లో షేర్ చేసిన ఈ ఫొటో గంటల వ్యవధిలోనే 2.6 మిలియన్‌ల వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

'సో...ప్యూర్ అండ్ జెన్యూన్' 'మన విలువలు, సంప్రదాయాలు భూమాతను, భోజన సంప్రదాయాలను గౌరవిస్తాయి'... ఇలా నెటిజనులు రకరకాలుగా స్పందించారు.

మండే ఎండలు కాస్త జాగ్రత్త



'అబ్బబ్బా! ఎండలు మండిపోతున్నాయి' అని ఇంట్లో కూర్చొనే అపసోపాలు పడుతుంటారు చాలామంది. అలాంటిది ఎర్రటి ఎండలో గంటల తరబడి నిలబడడం సామాన్య విషయం కాదు. కాని సామాన్యులకు తప్పదు. తనను తాను సామాజిక కార్యకర్తగా పరిచయం చేసుకునే లక్నోకు చెందిన ఖుషీ పాండే వీధి వీధి తిరుగుతూ పండ్లు, కూరగాయలు అమ్ముకునేవాళ్లకు, రిక్షా కార్మికులకు కాటన్ టవల్స్ ఇవ్వడంతో పాటు ఎండలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పింది.

'నో నీడ్ టు వర్రీ ఎబౌట్ ది హీట్' కాప్షన్‌తో కూడిన ఖుషీ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. కొద్ది సమయంలోనే 5.15 లక్షల వ్యూస్‌ను సొంతం చేసుకుంది. 'మీ వీడియో నన్ను బాగా ఇన్‌స్పైర్ చేసింది. నేను టోపీలు పంచాలనుకున్నాను. ఈ వీడియో చూసిన తరువాత కాటన్ టవల్స్ బెటర్ అనిపించింది. తలతో పాటు మెడను కూడా కవర్ చేస్తాయి' అని ఒక యూజర్ స్పందించాడు.

అమ్మాచిని మించి దైవం ఉన్నదా!

మనం చిన్నవయసులో ఉన్నప్పుడు అమ్మ ఎత్తుకుంటుంది. కుంచెం నడవడం వచ్చిన తరువాత కూడా ఎత్తుకోమని అమ్మ దగ్గర మారాం చేసేవాళ్లం. అలాంటి అమ్మను ఎత్తుకోవడాన్ని మించిన అదృష్టం ఏం ఉంటుంది!



కేరళకు చెందిన రోజన్ పరంబిల్ స్విట్జర్లాండ్‌లో ఉద్యోగం చేస్తాడు. అయిదు సంవత్సరాల తరువాత సొంత ఊరు వచ్చాడు. వయసు పైబడి, బలహీనంగా కనిపిస్తున్న అమ్మాచి(అమ్మ)ను చూసి చాలా బాధేసింది. ఎంతో కాలంగా ఇంటి నాలుగు గోడలకే పరిమితమైన అమ్మకు బయటిగాలి తాకేలా ట్రిప్ ప్లాన్ చేశాడు. ఈ చిరు ప్రయాణంలో వారు ఎన్నో విషయాలు మాట్లాడుకున్నారు. రకరకాల జ్ఞాపకాలను కలబోసుకుని తెగ నవ్వుకున్నారు. నచ్చిన చోట ఆగి సెల్ఫీలు తీసుకున్నారు. గతంలో ఒకసారి రోజన్ తన తల్లిని స్విట్జర్లాండ్ తీసుకువెళ్లి యూరప్‌లోని రకరకాల ప్రదేశాలు చూపెట్టాడు. తల్లిలో అప్పుడు కనిపించిన ఎనర్జీ ఇప్పుడు మరోసారి కనిపించింది. ట్రిప్ కోసం రోజన్ తన తల్లిని భుజాల మీద మోస్తూ కారు దగ్గరికి తీసుకువెళుతున్న వీడియో వైరల్ అయింది. నెటిజనులను కదిలించేలా చేసింది.

దివ్యమైన ఐడియా సుమీ!



అమెరికాలో నివసిస్తున్న దివ్య మయ్యా చీరె ధరించి స్కీయింగ్ చేస్తూ ఇంటర్నెట్ మినీ సెలబ్రిటీగా మారింది. 'స్కీయింగ్‌కు చీర ధరించడమే కరెక్ట్ అని చెప్పడం నా ఉద్దేశం కాదు. అది భారతీయతను ప్రతిఫలించే ప్రతీక మాత్రమే' అంటుంది దివ్య.

దివ్య వీడియోల పుణ్యమా అని ఎంతోమంది మహిళలు చీరె ధరించి స్కీయింగ్ చేస్తూ, భారతీయతను చాటుకుంటూ 'భేష్' అనిపించుకున్నారు. చీరె ధరించి స్కీయింగ్ చేయడానికి సంబంధించిన సలహాలు దివ్యను అడుగుతుంటారు. తన ఛాయిస్ మాట ఎలా ఉన్నా... హెల్మెట్, గ్లోవ్స్‌లాంటి సేఫ్టీలను ధరించడం మాత్రం దివ్య మరవదు. చీర ధరించే కాదు లెహంగా ధరించి కూడా స్కీయింగ్ చేయగలను అంటూ చేసిన వీడియో వైరల్ అయింది.

కట కటా... మర్కటా!



ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఈ కోతి వీడియో వైరల్ అయింది. మిలియన్ వ్యూస్ సొంతం చేసుకుంది.

ఇంతకీ ఈ వీడియోలో ఏముంది అనగా....ఒకాయన ఏదో ఆలోచిస్తూ ఆలయం మెట్లు ఎక్కుతూ వస్తుంటాడు. ఆ మెట్ల పక్కన గద్దెపై కూర్చున్న కోతి ఆ వ్యక్తి కళ్లద్దాలను లాగేసుకుంది. ఇతడు బిత్తరపోతూ ఉండగానే 'ఈ అద్దాలు నాకు సెట్ అవుతాయా' అన్నట్లుగా ట్రయల్స్ స్టార్ట్ చేసింది కోతి. ఈలోపు అక్కడికి వచ్చిన ఒక మహిళ కొన్ని పండ్లను కోతి ముందు పెట్టింది. అంతే...ఆ అద్దాలను పక్కన పెట్టి పండ్ల పని పట్టింది కోతి. ఈ వీడియోను చూస్తూ బిగ్గరగా నవ్వుతున్న వాళ్లతో పాటు 'అయ్యో..ఈ వనజీవులు ఎంత ఆకలితో అల్లడుతున్నాయో కదా!' అని బాధపడుతున్న వారూ ఎందరో ఉన్నారు.

హెల్త్

మల్టిపుల్ స్క్లిరోసిస్ అంటే?



మన ప్రతి అవయవమూ మెదడు నుంచి వచ్చే ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తుంటుంది. ఆ ఆదేశాలు అందడానికి నరాలు (నర్వ్స్) దోహదపడతాయి. ఈ నరాలపైన ఉంటూ, వాటిని రక్షించేందుకు మైలీన్ షీత్ అనే పొర కీలక భూమిక పోషిస్తుంది. అయితే కొందరిలో తమ సొంత వ్యాధినిరోధక కణాలే మైలీన్ షీత్‌ను దెబ్బతీయడం వల్ల మెదడు నుంచి అందే ఆదేశాలు సక్రమంగా అందవు. దాంతో కొన్ని అవయవాలు సక్రమంగా పనిచేయవు. ఈ కండిషన్‌ను 'మల్టిపుల్ స్క్లిరోసిస్'గా పేర్కొంటారు. ఈ 'మల్టిపుల్ స్క్లిరోసిస్' సమస్యపై అవగాహన కోసం ఈ కథనం.

'మల్టిపుల్ స్క్లిరోసిస్' జబ్బు వైకల్యం తెచ్చిపెడుతుంది. అయితే ఇదెలా ఎందుకు జరుగుతుందన్న విషయం స్పష్టంగా తెలియదు. ఇప్పటికి దీన్ని పూర్తిగా నయం చేయలేపోయినప్పటికీ చాలావరకు అదుపు చేయవచ్చు.

లక్షణాలు: మల్టిపుల్ స్క్లిరోసిస్ లక్షణాలు వ్యక్తి నుంచి వ్యక్తికి మారుతుంటాయి. ఏ నరాలు దెబ్బతిన్నాయన్నదాన్ని బట్టి లక్షణాలు మారుతుంటాయి. ఉదాహరణకు కాళ్లకు వచ్చే నరాలు దెబ్బతిన్నవారిలో నడక కష్టమవుతుంది. సాధారణ లక్షణాలు ఇలా ఉంటాయి.

● దెబ్బతిన్న నరాన్ని బట్టి కాళ్లు చేతుల చివర్లు మొద్దుబారినట్లుగా మారడం. ● ఒక్కోసారి మెడ కదిలించినప్పుడు (ప్రధానంగా మెడను ముందుకు ఒంచినప్పుడు) షాక్ కొట్టినట్లుగా అనిపించడం. (దీన్నే 'లెర్‌మైట్ సైన్' అంటారు). ● ఒంటి కదలికల్లో సమన్వయం లోపించడం. నడిచే సమయంలో సమన్వయం కోల్పోవడం ● కొందరిలో చూపు పాక్షికంగా దెబ్బతినడం. మరికొందరిలో చూపు పూర్తిగా పోవచ్చు కూడా. ● ఒకే వస్తువు రెండుగా కనిపించడం. ● సెక్స్, మూత్రవిసర్జన, మలవిసర్జన సక్రమంగా జరగకపోవడం. ● అలసట, నీరసం, నిస్సత్తువ ● మాట ముద్దగా రావడం ● నేర్చుకోవడం / తెలుసుకోవడంలో సమస్యలు (కాగ్నిటివ్ ప్రాబ్లమ్స్) ● మూడ్స్ త్వరత్వరగా మారిపోవడం.


డా॥ వై. మురళీధర్ రెడ్డి
సీనియర్ న్యూరాలజిస్ట్

నిర్ధారణ: ఈ జబ్బును నిర్ధారణ చేయడానికి నిర్దిష్టంగా వైద్య పరీక్ష ఏదీ లేదు. ఇతర వ్యాధులేవీ లేకపోవడాన్ని చూస్తూ (రూల్ అవుట్ చేస్తూ) దీన్ని కనుగొంటారు. లంబార్ పంక్చర్ అనే పరీక్షతో వెన్నెముక చివర చిన్న ముక్కనూ, మెదడు, వెన్నుపాము చుట్టూ ఉండే 'సెరిబ్రో స్పైనల్ ఫ్లుయిడ్' అనే ద్రవాన్ని సేకరించి పరీక్షించడం ద్వారా దీన్ని తెలుసుకుంటారు. ఇటీవల అందుబాటులోకి వచ్చిన యాంటీబాడీలను పరీక్షించే సరికొత్త 'కప్పా ఫ్రీ లైట్ చెయిన్స్' అనే వైద్య పరీక్ష ఈ వ్యాధి నిర్ధారణకు దోహదపడుతుంది.

చికిత్స: ఇంటర్‌ఫెరాన్ బీటా మెడికేషన్ అనే మందుల్ని ఇంజెక్షన్ ద్వారా దేహంలోకి పంపడం, గ్లాటిరమెర్ ఎసిటేట్ అనే మందుని చర్మం కింద ఇంజెక్ట్ చేయడంతో పాటు మోనోక్లోనల్ యాంటీబాడీ చికిత్స ప్రక్రియల ద్వారా ఈవ్యాధిని అదుపు చేయడానికి ప్రయత్నిస్తారు. టెరిఫ్లునమైడ్ అనే టాబ్లెట్లను నోటి ద్వారా ఇస్తారు. ఈ మందు సమస్య పదే పదే రాకుండా నివారిస్తుంది. ఈ మందులతో అనేక కొత్త మందుల్ని ఇటీవలే ఎఫ్‌డీఏ ఆమోదించింది.

పిల్లల్లో నీళ్ల విరేచనాలవుతుంటే...

మెడి టిప్

నీళ్ల విరేచనాలను డయేరియా అంటారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్న ఈ సీజన్‌లో చెరుకురసం, శీతలపానీయాలు తాగడం వల్ల పిల్లలకు విరేచనాలు అయ్యే అవకాశాలూ ఎక్కువే. డయేరియా రెండు వారాల కంటే తక్కువగా ఉంటే దాన్ని అక్యూట్ డయేరియా అనీ, అదే రెండు వారాలకు పైగా కొనసాగితే దాన్ని క్రానిక్ లేదా పెరిసిస్టెంట్ డయేరియా అంటారు. నిజానికి ఈ నీళ్ల విరేచనాలు పెద్దగా ప్రమాదకరం కావుగానీ, అది డీ–హైడ్రేషన్‌కు దారితీసిన సందర్భాల్లో ప్రమాదకరంగా పరిణమించవచ్చు.

విరేచనాలను నివారించడానికి సూచనలివి... ● ఆహారం కలుషితం (కంటామినేట్) కాకుండా పరిశుభ్రమైన పరిసరాల్లో సరిగ్గా నిల్వ చేయాలి. అక్కడ తగినంత వెలుతురు, గాలి వస్తుండాలి. ● ఆహారం తీసుకునే ముందు పిల్లలు తమ చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కునేలా, అలాగే మల విసర్జన తర్వాతా పిల్లలు తమ చేతులు శుభ్రంగా కడుక్కునేలా మంచి హైజీనిక్ అలవాట్లు నేర్పాలి. ● పిల్లలు మట్టిలోగాని, తోటలు, పొలాల్లోనూ, పెంపుడు జంతువులతో ఆడుకున్న తర్వాతా వారు చేతులు శుభ్రంగా కడుక్కునేలా చూడాలి.



తగ్గకపోతే... విరేచనాలవుతున్న పిల్లలకు మొదట ఓరల్ రీహైడ్రేషన్ థెరపీ ఇవ్వాలి. అంటే నోటి ద్వారా తగినన్ని ద్రవాలు తాగించాలి. మందుల షాపుల్లోని ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్స్, ఇంట్లోని సూప్‌లు, పళ్లరసాల వరకు తాగించవచ్చు. అప్పటికీ పిల్లలు డీలాపడిపోతుంటే ఆసుపత్రిలో చేర్పించి, సెలైన్ పెట్టాల్సి రావచ్చు. పరిస్థితిని బట్టి డాక్టర్లు యాంటీబయాటిక్స్ కూడా సూచించవచ్చు.

● పొగాకు



ఆరోగ్యాన్ని పొడిచే పిడిబాకు!



మన దేశంలో 26.7 కోట్ల మంది పొగతాగడం లేదా పొగాకు ఉత్పాదనలను వినియోగిస్తున్నారు. ఆ అలవాటు కారణంగా వచ్చే క్యాన్సర్లు, పక్షవాతం, గుండెజబ్బులు, ఊపిరితిత్తుల సమస్యలూ వంటి వాటితో మన దేశవ్యాప్తంగా ప్రతి ఏటా 13.50 లక్షల మంది ప్రాణాలు వదులుతున్నారు. ఇక ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) లెక్కల ప్రకారం ప్రపంచం మొత్తం మీద 172 కోట్ల మంది సిగరెట్లు తాగుతున్నారు. వీళ్లంతా ప్రతిరోజూ 2000 కోట్ల సిగరెట్లను కాలుస్తుంటారు. వీళ్లలో 35 ఏళ్ల వయసు పైబడి, పొగతాగే అలవాటున్న వ్యక్తులు వివిధ రకాల జబ్బుల పాలబడి, తమ ఆరోగ్యం కోసం పెడుతున్న ఖర్చు ఎంతో తెలుసా? అక్షరాలా 1,77,342 కోట్లు! సొంత ఆరోగ్యాన్ని పణంగా పెడుతూ, ప్రాణాల మీదకు తెచ్చుకుంటూ మరీ మనం చేసే వృథా ఇది!! ఈ నెల 31న 'ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం' సందర్భంగా ఆరోగ్యానికి చేటు తెచ్చుకునేలా ఎన్నెన్ని అనర్థాల్ని చేజేతులారా ఆహ్వానిస్తున్నామో తెలుసుకునేందుకు ఉపయోగపడేదే ఈ కథనం.

పొగాకు అలవాటు రెండు రకాలుగా ఉంటుంది. చుట్ట, బీడీ, సిగరెట్ వంటివి నిప్పుతో కాలుస్తూ పొగవెలువరించే అలవాటుతో పాటు... పొగ ఏదీ లేకుండానే గుట్కా, ఖైనీ. తమలపాకుతో నమిలే జర్దారూపంలో పొగాకు నమలడం, నశ్యం రూపంలో పీల్చడం ద్వారా కూడా పొగాకుకు బానిసలవుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా చనిపోయే ప్రతి ఐదుగురిలో ఒకరు కేవలం పొగాకు వల్లనే ప్రాణాలొదులుతున్నారు.

అణువణువునా విషం...

అత్యంత హానికరమైన, ఆరోగ్యానికి ప్రమాదకరమైన వాటిల్లో ప్రపంచమంతటా లీగల్‌గా అమ్మే రెండు ఉత్పాదనల్లో మరీ ప్రమాదకరమైనవి సిగరెట్లు, బీడీల వంటివి మాత్రమే. మరొకటి మద్యం.

నాలుగు అంగుళాల పొడవుండే సిగరెట్‌లో 4,800 హానికరమైన రసాయనాలుంటాయి. అందులో మళ్లీ 70 – 72 రసాయనాలు తప్పక క్యాన్సర్‌ను కలగజేసేవే. ఒకసారి పొగతాగడం అంటూ మొదలుపెడితే... ఈ వీళ్లలో దాదాపు సగం మంది (50% మంది) దీని వల్ల వచ్చే అనర్థాలు, అనారోగ్యాల కారణంగానే మరణించే అవకాశం ఉందని అధ్యయనాలు తెలుపుతున్నాయి.

ప్రతి అవయవానికీ క్యాన్సర్ ముప్పు...

వెలుపల మన తల నుంచి కాలి చివరలు మొదలుకొని దేహం లోపలా ఉన్న అన్ని అంతర్గత అవయవాల వరకు దేన్నీ వదలకుండా పొగాకు తన దుష్ప్రభావాలకు గురిచేస్తుంది. దాదాపు 30 శాతం వరకు క్యాన్సర్లకు పొగాకే కారణం. తల నుంచి లెక్క తీసుకుంటే... హెడ్ అండ్ నెక్ క్యాన్సర్లు, నోటి క్యాన్సర్లు పొగాకు కారణంగానే ఎక్కువగా వస్తాయి. నోరు మొదలుకొని... దేహంలోపలికి వెళ్లే కొద్దీ... ల్యారింగ్స్, ఈసోఫేగస్, పెద్దపేగు (కోలన్), మల ద్వార (కోలోరెక్టల్) క్యాన్సర్లు, బ్లడ్‌క్యాన్సర్లు, కాలేయ క్యాన్సర్లు, పాంక్రియాటిక్ క్యాన్సర్లు, బ్లాడర్ క్యాన్సర్లు... వీటన్నింటికీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పొగాకే కారణం. ఇక ప్రోస్టేట్ క్యాన్సర్‌కూ, పొగాకుకూ నేరుగానే సంబంధం ఉంది. పొగాకులోని బెంజీన్ రసాయనం 'అక్యూట్ మైలాయిడ్ లుకేమియా' (ఒకరకం బ్లడ్‌క్యాన్సర్)కు కారణమవుతుంది.

ఈ క్యాన్సర్లతో పాటు ఇక గుండెజబ్బులు, పక్షవాతం, రక్తనాళాలకు సంబంధించిన జబ్బులు... ఇలా శరీరంలోని ప్రతి కీలక అవయవాన్నీ పొగాకు దెబ్బ తీస్తుంది.

ఆరోగ్యాన్నీ వాతావరణాన్నే కాదు... సిగరెట్ వ్యర్థాలతో భూమిని సైతం...

సిగరెట్లు, బీడీలు, చుట్టలు తాగే సమయంలో వెలువడే పొగతో ఆరోగ్యానికి, పర్యావరణానికీ ఎలాగూ ముప్పు చేకూరుతుందన్నది కనబడే సత్యం. కాకపోతే మనం విస్మరించే ఇంకో వాస్తవం ఉంది. సిగరెట్ తాగాక మిగిలిపోయే పీకల (బట్స్) బరువు 77 కోట్ల కిలోలు. అంటే 7.70 లక్షల టన్నులు. ఏటా ఇన్నేసి టన్నుల మొత్తంలో సిగరెట్ వ్యర్థాలు మనం నివాసం ఉంటున్న ఈ భూమిని కలుషితం చేస్తున్నాయి.

బానిసగా చేసుకునేది నికోటిన్...

పొగాకులోని నికోటిన్... ఆ ఉత్పాదనలకు బానిసయ్యేలా చేస్తుంది. సిగరెట్‌లోని పొగపీల్చిన 10 సెకండ్లలో నికోటిన్ మెదడును చేరుతుంది. ఏదైనా సంతోషం కలిగించే పనిని చేయగానే... మెదడులో డోపమైన్ అనే రసాయనం వెలువడుతుంది. నికోటిన్ మెదడును చేరగానే వెలువడే ఈ డోపమైన్ కారణంగానే హాయిగా, రిలాక్స్‌డ్‌గా ఉన్న భావన కలుగుతుంది. ఆ అనుభూతిని తరచూ పొందేందుకు స్మోకింగ్‌ను ఆశ్రయిస్తారు. ఆ తర్వాత్తర్వాత అదే అనుభూతి కలగడం మునపటంత బలంగా లేకపోయినప్పటికీ... ఆ అనుభవం కోసం వెంపర్లాడటంతో నికోటిన్‌కు బానిసవుతారు. నికోటిన్ కోరిక ఎంత బలంగా ఉంటుందంటే... ప్రఖ్యాత మనస్తత్వ నిపుణుడు సిగ్మండ్ ఫ్రాయిడ్‌కు 'స్క్వామస్ సెల్ కార్సినోమా ఆఫ్ పాలెట్' అనే రకం క్యాన్సర్ సోకింది. అంగిలిలో వచ్చిన ఈ నోటిక్యాన్సర్ నుంచి విముక్తి కల్పించడం కోసం డాక్టర్లు ఆయనకు దాదాపు 30కి పైగా సర్జరీలు చేశారు. దవడను, సైనస్‌నూ తొలగించారు. అయినా ఆయన సిగరెట్ మానేయలేదు. చివరకు అంగిలికీ... కంటిగూడుకూ మధ్య ఉన్న క్యాన్సర్ గడ్డను శస్త్రచికిత్సతో తొలగించడం సాధ్యం కాలేదు. దాదాపు 16 ఏళ్ల పాటు పొగాకు మానేయమని ఎందరు ప్రాధేయపడ్డా ఫ్రాయిడ్ మానలేదు. ఇదీ నికోటిన్ పవర్.


డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్‌రావు,
సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్

పొగాకు ఉత్పాదనల కోసం ప్రపంచంలోనే అసహ్యకరమైన రంగు

పాంటోన్ 448–సి అనేది ప్రపంచంలోనే అత్యంత అసహ్యకరమైన రంగు. దీన్ని ఈ చావును సూచించే రంగుగా కూడా చెబుతారు. ఈ రంగుతోనే సిగరెట్ ప్యాక్‌లు తయారవుతున్నప్పటికీ... పొగతాగేవారిని ఆకర్షించడం కోసం దాన్ని మరింత ఆకర్షణీయంగా చేసి వాడుతుంటారు.

పొగమానేసిన మరుక్షణమే ప్రయోజనాలు...

పొగతాగడం మానేసిన మరుక్షణం మనకు కలగాల్సిన ప్రయోజనాలు మొదలవుతాయి. చివరి సిగరెట్ తర్వాత 20 నిమిషాల్లో గుండె వేగం నార్మల్‌కు వస్తుంది. 12 గంటల తర్వాత దేహంలో కార్బన్‌మోనాక్సైడ్ మోతాదులు తగ్గడంతో బాటు రక్తంలో ప్రమాదకరమైన విషాల మోతాదులు తగ్గుతాయి. లంగ్స్ మూడు నెలల్లో నార్మల్‌కు వస్తాయి. ఏడాది తర్వాత హార్ట్‌ఎటాక్ వచ్చే ముప్పు (రిస్క్) సగానికి తగ్గిపోతుంది. పదిహేనేళ్లు మానేయగలిగితే... సిగరెట్ అలవాటుకు ముందు ఎలాంటి ఆరోగ్యం ఉంటుందో... అదే ఆరోగ్యం మళ్లీ సమకూరుతుంది.

క్లుప్తంగా...

నిమ్స్‌లో వైఎస్ భాస్కర్‌రెడ్డికి వైద్య పరీక్షలు


నిమ్స్‌లో వైద్య పరీక్షల అనంతరం బయటకి వస్తున్న వైఎస్ భాస్కర్‌రెడ్డి

హైదరాబాద్(లక్డీకపూల్): అస్వస్థతకు గురైన వైఎస్ భాస్కర్‌రెడ్డికి హైదరాబాద్‌లోని నిమ్స్‌లో శనివారం గుండెకు సంబంధించిన పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. దీనికి సంబంధించిన నివేదిక సోమవారానికి వస్తుందని నిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ నిమ్మ సత్యనారాయణ తెలిపారు. వైఎస్ వివేకా హత్యకేసు దర్యాప్తులో భాగంగా చంచల్‌గూడ జైల్లో ఉన్న భాస్కర్‌రెడ్డి శుక్రవారం ఉదయం అస్వస్థతకు గురయ్యారు. దీంతో జైలు అధికారులు ఆయనకు వైద్య పరీక్షలు చేయించి.. బీపీ లెవల్స్ తగ్గడంతో ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. గుండె సంబంధిత సమస్యలు ఉన్నట్టు అక్కడి వైద్యులు గుర్తించారు. యాంజియోగ్రామ్ తదితర పరీక్షల నిమిత్తం ఆయన్ని శనివారం నిమ్స్‌కు తీసుకువచ్చారు. అనంతరం తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు.

నిలకడగా ఎంపీ అవినాశ్ తల్లి ఆరోగ్యం

సాక్షి, హైదరాబాద్: అనారోగ్యంతో శుక్రవారం హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రిలో చేరిన ఎంపీ అవినాశ్‌రెడ్డి తల్లి శ్రీలక్ష్మి(60)కి యాంజియోగ్రామ్ పరీక్షల ద్వారా గుండె సంబంధిత సమస్యలున్నట్టు వైద్యులు గుర్తించారు. ఆమెకు కట్టింగ్ బెలూన్ ఆంజియోప్లాస్టితోపాటు స్టెంట్ కూడా వేసినట్టు వెల్లడించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని, ఐసీయూలో చికిత్స అందిస్తున్నామని తెలిపారు. తొలుత కర్నూలు ఆస్పత్రిలో చేరిన ఆమెను అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించడం తెలిసిందే.

బ్రిడ్జిపై నుంచి కారు బోల్తా



నిజాంసాగర్ (జుక్కల్): సంగారెడ్డి–నాందేడ్ 161 జాతీయ రహదారి బ్రిడ్జిపై నుంచి శనివారం రాత్రి కారు కిందపడింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. దెగ్లూర్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు అతివేగంగా ప్రయాణిస్తూ నర్సింగ్‌రామ్‌పల్లి చౌరస్తా వద్ద బ్రిడ్జిపై నుంచి కింద పడిపోయింది. గాయపడిన నలుగురిని పిట్లం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి వివరాలు తెలియాల్సి ఉంది.

బ్లాక్ స్పాట్స్‌పై నజర్


- రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి పోలీసుల చర్యలు
- తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో తాత్కాలిక, శాశ్వత ప్రాతిపదికన చర్యలు

సాక్షి, హైదరాబాద్

తరచూ ప్రమాదాలు జరుగుతున్న రోడ్లపై పోలీస్ శాఖ ఫోకస్ పెట్టింది. ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలను బ్లాక్‌స్పాట్స్‌గా గుర్తించి నియంత్రణకు చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా పోలీస్‌తోపాటు రోడ్లు, భవనాలు, ఆరోగ్య, స్థానిక మున్సిపల్‌శాఖ అధికారుల సమన్వయంతో తాత్కాలిక, శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రాంతంలో.. మరోమారు ప్రమాదాలకు తావులేకుండా తీసుకుంటున్న చర్యలు ఫలిస్తే.. కొంత కాలం తర్వాత ఆ ప్రదేశాన్ని బ్లాక్ స్పాట్ జాబితాలోంచి తొలగిస్తున్నట్టు అడిషనల్ డీజీ శివధర్‌రెడ్డి తెలిపారు. అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం.. 2019 నుంచి 2021 వరకు రాష్ట్రవ్యాప్తంగా 1,002 బ్లాక్‌స్పాట్స్‌ను గుర్తించారు. 2022 నాటికి వాటి సంఖ్య 951కి తగ్గింది. బ్లాక్ స్పాట్లలో రోడ్డు ప్రమాదానికి కారణం రోడ్డు మలుపు లేదా ఇరుకుగా ఉండటం అయితే.. వెంటనే ఆ ప్రాంతంలో స్థలాన్ని కొనుగోలు చేసి రోడ్డు వెడల్పు చేయడం, లేదా మూల మలుపు ప్రమాదకరంగా లేకుండా మార్చడం వంటి ఇంజనీరింగ్ చర్యలతో సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతారు. ఇవన్నీ 3 నెలల్లో పూర్తి చేయాల్సి ఉంటుంది. బ్లాక్ స్పాట్లలో రోడ్డు సరిగా కనిపించేలా మార్కింగ్‌లు పెట్టడం.. వాహన వేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్ బ్రేకర్స్ వేయడం, గుంతలు పూడ్చడం వంటి తాత్కాలిక చర్యలను తీసుకుంటారు.

బ్లాక్ స్పాట్ అంటే..?

బ్లాక్ స్పాట్లను రెండు విధాలుగా గుర్తిస్తారు. ఏదైనా రోడ్డులో 500 మీటర్ల పరిధిలో గత మూడేళ్లలో ఐదుకు మించి రోడ్డు ప్రమాదాలు జరిగితే దాన్ని బ్లాక్ స్పాట్‌గా గుర్తిస్తారు. ఏదైనా రోడ్డులో 500 మీటర్ల పరిధిలో జరిగిన ప్రమాదంలో పది మంది కంటే ఎక్కువ మంది చనిపోయినా (అక్కడ జరిగిన ప్రమాదాల సంఖ్యతో సంబంధం లేకుండా) ఆ ప్రాంతాన్ని బ్లాక్ స్పాట్‌గా పరిగణిస్తారు.



యోగాను పండుగలా జరుపుకోవాలి

రాష్ట్ర గవర్నర్ తమిళిసై
- సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో 25 రోజుల 'యోగా డే' కౌంట్‌డౌన్
- మోదీ యోగాను ప్రపంచానికి పరిచయం చేశారు..
- జూన్ 21న ప్రతి ఒక్కరూ యోగా చేయాలి– కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపు

రసూల్‌పురా (హైదరాబాద్): అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21ని పురస్కరించుకుని 25 రోజుల కౌంట్‌డౌన్ సందర్భంగా శనివారం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో యోగా మహోత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, కేంద్ర ఆయుష్, ఓడరేవుల, షిప్పింగ్ జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్, కార్మిక, ఉపాధి, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్, కేంద్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సహాయ మంత్రి ముంజపరా మహేంద్ర భాయ్ కాలూభాయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసై మాట్లాడుతూ దీపావళి, ఉగాదిలాగా యోగా కూడా ఒక పండుగలా సంతోషంగా జరుపుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపించి యోగా చేయాలని సూచించారు. కౌంట్‌డౌన్‌కు హైదరాబాద్ వేదిక కావడం గొప్ప విషయమని అన్నారు.


యోగా చేస్తున్న గవర్నర్ తమిళిసై, కిషన్‌రెడ్డి, లక్ష్మణ్, ఈటల

యోగా మన జీవన విధానం: కిషన్‌రెడ్డి

మన దేశంలో వేల సంవత్సరాల క్రితం పుట్టిన యోగా మన జ్ఞాన సంపద, జీవన విధానమని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ యోగాను ప్రపంచానికి పరిచయం చేశారని తెలిపారు. జూన్ 21న యోగా దినోత్సవం రోజున అనేక దేశాల్లో యోగా చేస్తారని, ఆరోజు మన దేశంలోనూ ప్రతిఒక్కరూ యోగా చేయాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 13 నుంచి దేశవ్యాప్తంగా వంద రోజులపాటు యోగా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, ఇప్పుడు హైదరాబాద్‌లో 25 రోజుల కౌంట్‌డౌన్ నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర మంత్రి సోనోవాల్ మాట్లాడుతూ, యోగా మన జీవితంలో ఒక భాగం చేసుకోవడం ద్వారా మనసు సుసంపన్నం అవుతుందని అన్నారు. జూన్ 21న మైసూర్‌లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని మోదీ పాల్గొంటారని చెప్పారు. ఈ 25 రోజుల కౌంట్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. సినీ ఆర్టిస్టులు, రాజకీయ నాయకులు, వివిధ రంగాలకు చెందిన పదివేల మంది పైగా యోగా మహోత్సవ్‌లో పాల్గొన్నారు.



ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ షెడ్యూల్..	మొదటి విడత	రెండో విడత	తుది విడత
స్లాట్ బుకింగ్, ఫీజు చెల్లింపు	26-6-23	21-7-23 నుంచి 22-7-23	2-8-23
సర్టిఫికెట్ వెరిఫికేషన్	28-6-23 నుంచి 6-7-23	23-7-23	3-8-23
వెబ్ ఆప్షన్స్	28-6-23 నుంచి 8-7-23	21-7-23 నుంచి 24-7-23	2-8-23 నుంచి 4-8-23
ఫ్రీజింగ్ ఆప్షన్స్	8-7-23	24-7-23	4-8-23
సీట్ల కేటాయింపు	12-7-23	28-7-23	7-8-23
ట్యూషన్ ఫీజు చెల్లింపు, సెల్ఫ్ రిపోర్టింగ్	12-7-23 నుంచి 19-7-23	28-7-23 నుంచి 31-7-23	7-8-23 నుంచి 9-8-23

99 నియోజకవర్గాలు.. 594 యూనిట్లు

వచ్చే నెల 9న రెండోవిడత గొర్రెల పంపిణీ ప్రారంభం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో రెండోవిడత సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించేందుకు కార్యాచరణ సిద్ధమైంది. వచ్చే నెల 9న రాష్ట్రవ్యాప్తంగా 99 నియోజకవర్గాల్లో ఈ పంపిణీ ప్రారంభం కానుంది. నియోజకవర్గానికి 6 యూనిట్ల చొప్పున మొత్తం 594 యూనిట్లను తొలి రోజున పంపిణీ చేసేందుకు పశుసంవర్ధక శాఖ ఏర్పాట్లు చేస్తోంది. జిల్లాలవారీగా కలెక్టర్ల పర్యవేక్షణలో పంపిణీ జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. రాష్ట్రంలోని 32 జిల్లాల్లో ఏ జిల్లాకు ఏ రాష్ట్రం నుంచి గొర్రెలు తీసుకురావాలనే దానిపై శనివారం పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్. ఎస్.రాంచందర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతాధికారులకు మార్గనిర్దేశం చేశారు. లబ్ధిదారులను గొర్రెల కొనుగోలు ప్రాంతాలకు తీసుకెళ్లి వారి అంగీకారం మేరకు పారదర్శకంగా కొనుగోలు చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా రాంచందర్ కోరారు. కాగా, రెండోవిడత పంపిణీ కార్యక్రమాన్ని నల్లగొండ జిల్లాలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించనుండగా అదే రోజున 99 నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.

ఈసీకే రిజిస్ట్రార్‌ను నియమించే అధికారం

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ విశ్వవిద్యాలయాల చట్టం 1991 సెక్షన్ 15(1) ప్రకారం పాలకమండలి (ఈసీ)కే రిజిస్ట్రార్‌ను నియమించే అధికారం ఉంటుందని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి స్పష్టం చేశారు. ఈ మేరకు ఉన్నత విద్యాశాఖ నుంచి శనివారం తెలంగాణ యూనివర్సిటీ (తెయూ) వీసీ ప్రొఫెసర్ డి.రవీందర్‌గుప్తాకు హెచ్చరిక లేఖ అందింది. ఈసీ నియమించిన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరిని కాదని వీసీ రవీందర్ ఈనెల 26న ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ కనకయ్యను నియమించిన నేపథ్యంలో ఈ లేఖ పంపించడం చర్చనీయాంశమైంది.

వీసీ పిటిషన్‌పై హైకోర్టు షోకాజ్

2023 ఏప్రిల్ 26న, మే 5న జరిగిన తెలంగాణ యూనివర్సిటీ పాలకమండలి (ఈసీ) సమావేశాల్లో ఆమోదించిన తీర్మానాలు రద్దు చేయాలని వీసీ రవీందర్‌గుప్తా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు హైకోర్టు ఈనెల 26న ప్రతివాదులు తెలంగాణ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, తెయూ క్యాంపస్ ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్, కాలేజీయేట్ కమిషనర్ నవీన్‌మిత్తల్, ప్రొఫెసర్ యాదగిరి తదితరులకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ అంశంపై జూన్ 5లోపు వివరణ ఇవ్వాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

అవినాశ్‌ను అరెస్టు చేయొద్దు

▶ మొదటి పేజీ తరువాయి

వైఎస్ భాస్కరరెడ్డి అరెస్టయ్యారని.. ఈ నేపథ్యంలో తల్లిని దగ్గరుండి చూసుకోవాల్సిన బాధ్యత కుమారుడిగా అవినాశ్‌పై ఉందన్న ఆయన తరపు న్యాయవాది వాదనలను పరిగణనలోకి తీసుకుంటున్నామని న్యాయస్థానం తెలిపింది. సీబీఐ సీల్డ్ కవర్‌లో ఇస్తామన్న వాంగ్మూలాలన్ని కూడా పరిశీలించాల్సి ఉందని వెల్లడించింది. అవినాశ్‌రెడ్డి, సీబీఐ, సునీత తరపున న్యాయవాదుల వాదనలు విన్నామని, వాటిపై లోతైన పరిశీలన జరిపి తుది తీర్పు వెలువరించాల్సి ఉందని పేర్కొంది. వివేకా హత్య కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ అవినాశ్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. శనివారం కూడా ప్రత్యేకంగా ఈ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. న్యాయమూర్తి జస్టిస్ ఎం.లక్ష్మణ్ ధర్మాసనం ముందు.. సీబీఐ తరపున న్యాయవాదులు అనిల్ తన్వర్, అనిల్ కొంపెల్లి, అవినాశ్‌రెడ్డి తరపున న్యాయవాది ఉమామహేశ్వర్‌రావు వాదనలు వినిపించారు.

సాక్షుల వివరాలు సీల్డ్ కవర్‌లో సమర్పిస్తామన్న సీబీఐ

ఈ సందర్భంగా న్యాయమూర్తి అడిగిన పలు ప్రశ్నలకు సీబీఐ నీళ్లు నమిలింది. సమాధానాలు చెప్పలేక 'లేదు.. తెలియదు' అంటూ వాటిని దాటవేసింది. 'అవినాశ్‌ను కస్టడీకి తీసుకుని విచారించాల్సి ఉంది. ఆయన సీబీఐ విచారణకు సహకరించడం లేదు. నోటీసులిచ్చినా విచారణకు డుమ్మా కొడుతున్నారు. కేసు దర్యాప్తుకు ఆటంకాలు సృష్టిస్తున్నారు. వివేకా హత్యకు నెల రోజుల ముందే రాజకీయ కోణంలోనే కుట్ర జరిగింది. వివేకాతో అవినాశ్ కుటుంబానికి రాజకీయ విభేదాలు ఉన్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివేకాను ఓడించేందుకు కుట్ర జరిగింది. మరికొందరు సాక్షుల వివరాలు సీల్డ్ కవర్‌లో కోర్టుకు సమర్పిస్తాం. అవినాశ్‌కు ముందస్తు బెయిల్ ఇవ్వొద్దు' అని సీబీఐ న్యాయవాది వాదించారు.

హైకోర్టు ప్రశ్నలు.. సీబీఐ సమాధానాలు..

1. అవినాశ్‌కు ఎంపీ సీటు అనధికారికంగా ముందే ఖరారైందని, హత్య జరిగిన రోజు కూడా ఆయన ప్రచారానికి వెళ్తున్నట్లు చెప్పారు కదా? అవినాశ్ బలమైన నేత అయినప్పుడు వివేకాను హత్య చేయాల్సిన అవసరం ఏంటి?
సీబీఐ: సమాధానం లేదు

2. విచారణలో ఇంత జాప్యం ఎందుకు జరుగుతోంది.. సామాన్యుల విషయంలో అయితే ఇలాగే వ్యవహరిస్తారా?
సీబీఐ: కోర్టులో పిటిషన్లు వేసి అడ్డుకుంటున్నారు.

3. 'హియర్ సే ఎవిడెన్స్' (ఎవరో చెప్పింది విని చెప్పడం) సాక్ష్యంగా పేర్కొంటున్నారు.. చట్టప్రకారం చెల్లదు కదా?
సీబీఐ: అవును.

4. అవినాశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు గుండెపోటుతో వివేకా మరణించారని ఎఫ్ఐఆర్ నమోదు చేశారా?
సీబీఐ: కాదు.. వివేకా అల్లుడి ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

5. వివేకా మృతదేహాన్ని అంత త్వరగా పోస్టుమార్టంకు ఎందుకు తరలించారు.. అవినాశ్ చెప్పారా?
సీబీఐ: లేదు. వివేకా అల్లుడి సూచన మేరకే.

6. అవినాశ్ వాట్సాప్ తెల్లవారుజామున 4 గంటల నుంచే ఆన్‌లోనే ఉంది అన్నారు.. కాల్స్ ఎవరికి చేశారో తెలుసా?
సీబీఐ: తెలియదు.

7. మూడేళ్ల క్రితమే విషయం తెలిసినప్పుడు అవినాశ్ సెల్‌ఫోన్‌ను ఎందుకు స్వాధీనం చేసుకోలేదు?
సీబీఐ: సమాధానం దాటవేత

8. అందరికీ తెలియాల్సిన వివరాలను సీల్డ్ కవర్‌లో ఎలా సమర్పిస్తారు? ఆ వివరాలు పిటిషనర్‌కు కూడా ఇస్తారా?
సీబీఐ: ఈ దశలో ఇవ్వలేం.

9. సాక్షుల వాంగ్మూలాలను అవినాశ్ వాదనలు వినకుండా ఎలా పరిగణనలోకి తీసుకోగలం? ఇరువైపులా వాదనలు వినకపోవడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధం కాదా?
సీబీఐ: కాదు. సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయి.

10. ఏదైనా ఒక తీర్పు వెల్లడించండి.
సీబీఐ: ఇప్పుడు వివరాలు లేవు.. చెప్పలేం.

11. అవినాశ్.. సాక్షులను బెదిరిస్తున్నారు అన్నారు కదా. ఎవరైనా మీకు ఫిర్యాదు చేశారా? సంప్రదించారా?
సీబీఐ: లేదు.. ఎవరూ ఫిర్యాదు చేయలేదు

12. సీఐ శంకరయ్య విచారణకు రాక పోవడానికి అవినాశ్ కారణమా?
సీబీఐ: తెలియదు.

13. భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డిని అరెస్టు చేశారు కదా.. కస్టడీలో వారి నుంచి ఏం తెలుసుకున్నారు?
సీబీఐ: తెలుసుకోలేదు. వారు విచారణకు సహకరించడం లేదు.

14. వివేకా మృతదేహాన్ని చూడగానే గాయాలు కనిపించాయా?
సీబీఐ: వివేకా మృతదేహం చూసిన ఎవరైనా సరే అది హత్య అనే అంటారు.

15. అలాంటప్పుడు రక్తపు మరకలు తుడవడం ఎవిడెన్స్ ట్యాంపర్ ఎలా అవుతుంది?
సీబీఐ: మృతదేహాన్ని చూస్తే హత్య అని తెలుస్తుంది.. రక్తపు మరకలతో అవసరం లేదు.

16. హత్య జరిగిన రోజు అవినాశ్ జమ్మలమడుగు వెళ్లలేదు.. ఆ టైమ్‌లో ఇంట్లోనే ఉన్నారని ఎలా చెబుతారు? అవినాశ్‌కు ముందే తెలుసు అనడానికి ఏవైనా ఆధారాలున్నాయా?
సీబీఐ: లేవు.

'సీబీఐ చెబుతున్నట్లు ఆధారాలు ధ్వంసం కాలేదు. హత్య జరిగిన విషయం తెలిసి వివేకా ఇంటికి అవినాశ్ చేరుకునేలోపే అక్కడికి వచ్చిన వారు తమ సెల్‌ఫోన్లలో ఫొటోలను, వీడియోలను తీశారు. అవి పరిశీలిస్తే.. ముందు హత్య ప్రదేశం ఎలా ఉందో తెలుస్తుంది. గంగిరెడ్డి తనకు చెప్పాడని దస్తగిరి చెప్పడం, వివేకా హత్య తన కుమారుడికి ముందే తెలుసు అని ఉదయ్‌కుమార్ తల్లి.. ఆమె ఇంటి పక్క మహిళకు చెప్పడం 'ఇయర్ సే ఎవిడెన్స్' కిందకు వస్తుంది. ఇది చట్టప్రకారం చెల్లదు.

హత్య విషయాన్ని అవినాశ్‌కు చెప్పింది వివేకా అల్లుడే..

వివేకా హత్య విషయాన్ని ఆయన అల్లుడు రాజశేఖర్‌రెడ్డే ఫోన్ చేసి అవినాశ్‌కు చెప్పారు. ఆ విషయాన్ని రాజశేఖరరెడ్డి కూడా ఒప్పుకున్నారు. అసలు ఏవైతే భూపత్రాల కోసం హత్య జరిగిందో.. ఆ డాక్యుమెంట్లను ఇప్పటివరకు సీబీఐ స్వాధీనం చేసుకోలేకపోయింది. హత్యకు వినియోగించిన ఆయుధం కూడా లేదు. అవినాశ్ తల్లి ఆస్పత్రిలో ఉంది. ఆయన తండ్రి కూడా ఇదే కేసులో అరెస్టయి ఆస్పత్రిలో చేరారు. తల్లిని చూసుకోవాల్సిన బాధ్యత అవినాశ్‌కు ఉంది. శస్త్రచికిత్స పూర్తయి ఆమె క్షేమంగా ఉండే వరకు సీబీఐ చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలి' అని అవినాశ్ న్యాయవాది ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో వాదనలు విన్న ధర్మాసనం.. అవినాశ్‌కు ఊరట కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

ఓటర్ల జాబితాకి 'రెండో' సవరణ

- అర్హత తేదీ అక్టోబర్ 1గా షెడ్యూల్ ప్రకటించిన ఈసీఐ
- ఆగస్టు 2–31 మధ్య దరఖాస్తుల స్వీకరణ
- అక్టోబర్ 4న తుది ఓటర్ల జాబితా ప్రకటన
- అదే జాబితాతో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు



సాక్షి, హైదరాబాద్: శాసనసభ ఎన్నికలకు సన్నద్ధతలో భాగంగా మరోసారి ఓటర్ల జాబితా సవరణకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించింది. 2023 అక్టోబర్ 1 అర్హత తేదీగా ఓటర్ల జాబితా రెండో ప్రత్యేక సవరణ కార్యక్రమం నిర్వహించనుంది. ఆగస్టు 2న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించి, 31వరకు కొత్త ఓటర్ల నమోదుకు దరఖాస్తులు, అభ్యంతరాలను స్వీకరించనుంది. సెప్టెంబర్ 29లోగా దరఖాస్తులను పరిష్కరించి అక్టోబర్ 4న తుది ఓటర్ల జాబితాను ప్రకటించనుంది. ఇదే జాబితాతో శాసనసభ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. 2023 అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు, ఆపై వయసున్నవారు ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అర్హులవుతారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా వచ్చే నెల 23 వరకు ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితాను పరిశీలించనున్నారు.

వాంగ్మూల పత్రాల నిలిపివేత

ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

సాక్షి ఎఫెక్ట్


నల్లబెల్లిలో లారీలోకి ధాన్యం ఎత్తుతున్న హమాలీలు

నల్లబెల్లి: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి బలవంతపు వాంగ్మూల పత్రాలను తీసుకోవడాన్ని నిలిపివేశారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తాలు, తరుగు పేరిట అదనంగా మిల్లర్ కోత పెడుతున్నాడని, ఇందుకు రైతులు అంగీకరిస్తున్నట్టు వారినుంచి వాంగ్మూల పత్రం తీసుకుని ధాన్యం కాంటాలు వేస్తున్న వైనంపై 'వాంగ్మూల పత్రం రాసిస్తేనే ధాన్యం కాంటా..' శీర్షిక శనివారం సాక్షిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. రైతులనుంచి బలవంతంగా వాంగ్మూల పత్రాలను తీసుకోవడాన్ని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిలిపి వేశారు. 43 కిలోలకు బదులు 42 కిలోలు కాంటా పెట్టారు. టాస్క్‌ఫోర్స్ సీఐ శ్రీనివాస్ నల్లబెల్లి, అర్శనపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. నిర్వాహకులు, రైతులతో వేర్వేరుగా మాట్లాడి వివరాలు సేకరించారు. రైతుల సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీఏసీఎస్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విచారణ నివేదికను ఉన్నతాధికారులు అందిస్తామని తెలిపారు.

జూన్ 20న టీఎస్ఐసెట్ ఫలితాలు

కేయూ క్యాంపస్: తెలంగాణ రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ఈ విద్యాసంవత్సరం (2023–2024) ప్రవేశాలకుగాను రెండో రోజు శనివారం తెలంగాణ, ఏపీలో కలిపి 72 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన టీఎస్ ఐసెట్ ప్రవేశపరీక్ష ప్రశాంతంగా ముగిసింది. రెండు రాష్ట్రాల్లో కలిపి 72 పరీక్ష కేంద్రాల్లో శుక్ర, శనివారాల్లో కలిపి 4 సెషన్‌లలో నిర్వహించిన టీఎస్ఐసెట్‌కు 70,900 మంది (93.38) మంది హాజరయ్యారని టీఎస్ఐసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ వరలక్ష్మి వెల్లడించారు. ప్రిలిమనరీ కీ జూన్ 5న తేదీన విడుదల చేస్తామన్నారు. జూన్ 6 నుంచి 8 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని, జూన్ 20న ఫలితాలు విడుదల చేస్తారని తెలిపారు.



'బాబు నాకన్నా పెద్ద నటుడు...'
'నా బొమ్మతో గెలిచి నన్నే ముంచారు...'
'అసలు ముఖ్యమంత్రి రామోజీరావు...'
'బాబును చరిత్ర క్షమించదు...'
– ఎన్టీఆర్



ఎన్టీఆర్ శతజయంతి ప్రత్యేకం

ఎన్టీఆర్...
తెలుగు సినిమా శిఖరం

ఎన్టీఆర్...
తెలుగు రాజకీయ విప్లవం

ఎన్టీఆర్...
తెలుగు ఆత్మగౌరవ పతాకం


ఆయన శతజయంతి ఒక సంబరం. ఆత్మావలోకన సందర్భం.

తెలుగువారు గుండెల్లో గుడి కట్టుకున్న అలాంటి రామన్నకు దారుణంగా వెన్నుపోటు పొడిచినవారే... ఇవాళ శతజయంతిని అడ్డం పెట్టుకొని కపట ప్రేమ ఒలకబోస్తూ, కీర్తిస్తున్నారు. ఆ శకపురుషుడి ఆత్మకు మళ్ళీ మళ్ళీ ద్రోహం చేస్తున్నారు. కల్లబొల్లి మాటల చంద్రబాబు, కాలకూట రాతల 'ఈనాడు' రామోజీల నిజస్వరూపాన్ని ఎన్టీఆర్ ఆనాడే ఆవేదనతో పంచుకున్నారు. భౌతికంగా, రాజకీయంగా, అన్న ఆశయాలకు వ్యతిరేకంగా ఆనాడు జరిగిన ది రియల్ ట్రాజిక్ స్టోరీ ఏంటి? ఆ అంతఃపుర కుట్ర సూత్రధారులు, పాత్రధారులపై ప్రత్యక్ష సాక్షుల కథనాల ప్రత్యేకం... నూరు వసంతాల రామన్నకు 'సాక్షి' నివాళి.



కథానాయకుని వ్యథ! ... ది పొలిటికల్ ట్రాజెడీ ఆఫ్ ఎన్టీఆర్

సందర్భం — ఇదీ కుట్ర జరిగిన తీరు...



కొమ్మినేని శ్రీనివాసరావు

తెలుగుదేశం వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావును ఆయన సొంతవారే ఎలా కూలదోశారు? అన్నది ఆసక్తికరమైన అంశం. ఆనాడు చకచకా జరిగిపోయిన ఘటనలలో ఎన్టీఆర్ నిస్సహాయుడిగా మిగిలిపోయిన తీరు ఆశ్చర్యం కలిగిస్తుంది. 1994 శాసనసభ ఎన్నికలలో తన భార్య లక్ష్మీపార్వతితో కలిసి ప్రచారం చేసి అసాధారణమైన రీతిలో మిత్రపక్షాలతో కలిసి సుమారు 250కి పైగా సీట్లు గెలుచుకున్న ఎన్టీఆర్ చెప్పులు వేయించుకోవడమా? తెలుగువారికి ఆత్మగౌరవ నినాదంతో పార్టీని స్థాపించిన ఎన్టీఆర్ తన చరమాంకంలో కుటుంబ సభ్యుల చేతిలో ఆత్మాభిమానం కోల్పోయిన తీరు అత్యంత విషాదకరం.

1995 ఆగస్టులో 'ప్రజల వద్దకు ప్రభుత్వం' పేరుతో శ్రీకాకుళం జిల్లాలో ఎన్టీఆర్ ఆధ్వర్యంలో ఒక కార్యక్రమం జరిగింది. అప్పటి ఆర్థిక, రెవెన్యూ శాఖల మంత్రి, ఎన్టీఆర్ అల్లుడు అయిన చంద్రబాబుతో సహా పలువురు మంత్రులు తరలివెళ్లారు. అది జరుగుతున్నప్పుడే చంద్రబాబు తన సొంత గ్రూప్‌తో విశాఖ డాల్ఫిన్ హోటల్‌లో ఒక సమావేశం నిర్వహించారు. తదుపరి సచివాలయంలో ఆయన తన ఛాంబర్‌లో ఉండగా, కొందరు ఎమ్మెల్యేలు కలిసిన తీరు సంచలనం అయింది. ఎన్టీఆర్ దీనిని సీరియస్‌గా తీసుకోలేదు. చంద్రబాబుకు సన్నిహితంగా ఉండే ఎమ్మెల్యేలు, మంత్రులు వైస్రాయ్ హోటల్లో క్యాంప్ పెట్టాలని అనుకున్నారు. వాళ్లు ఆయా జిల్లాలకు ఫోన్లు చేసి ఎమ్మెల్యేలను వైస్రాయికి రావాలని కోరారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యే అయితే తాను అసలు ఎందుకు వైస్రాయ్ హోటల్‌కు వెళ్లానో తెలియదనీ, జిల్లాకు చెందిన ఒక మంత్రి పిలవడంతో వెళ్లాననీ, ఆ తర్వాత కాని విషయం బోధపడలేదనీ అప్పట్లో నాకు చెప్పారు. ఆ రోజుల్లో సోషల్ మీడియా లేకపోవడం కూడా చంద్రబాబు వర్గానికి కలిసి వచ్చింది. వైస్రాయ్ హోటల్‌లో ఎంతమంది ఎమ్మెల్యేలు ఉన్నారన్న దానిపై రకరకాల ప్రచారాలు జరిగిపోయాయి.

లక్ష్మీపార్వతిని ముఖ్యమంత్రిగా చేసే అవకాశం ఉందనీ, లేదా ఉప ముఖ్యమంత్రిగా అయినా నియమిస్తారనీ అనుకూల మీడియాలో ప్రచారం జరిగింది. ఢిల్లీలో ఉన్న ఎన్టీఆర్ మరో అల్లుడు, అప్పట్లో ఎంపీగా ఉన్న దగ్గుబాటి వెంకటేశ్వరరావును హైదరాబాద్ రప్పించారు. ఉప ముఖ్యమంత్రి చేస్తామని నమ్మబలికారు. ఎన్టీఆర్ కుమారుడు హరికృష్ణకు పార్టీ అధ్యక్ష పదవి ఇస్తామని అన్నారు. తామేమీ తప్పు చేయలేదన్న పిక్చర్ ఇవ్వడానికి ముగ్గురు నేతలు అశోక్ గజపతిరాజు, ఎస్వీ సుబ్బారెడ్డి, దేవేందర్ గౌడ్‌లను ఎన్టీఆర్ వద్దకు సంప్రతింపుల పేరుతో పంపించారు. అప్పట్లో స్పీకర్‌గా ఉన్న యనమల రామకృష్ణుడును తుని నుంచి హెలికాప్టర్‌లో రప్పించారు. ఎమ్మెల్యేలతో ఆయన అభిప్రాయ సేకరణ జరిపించినట్లు గవర్నర్‌కు ఒక నివేదిక ఇప్పించారు. ఈ తరుణంలోనే ఎన్టీఆర్‌కు ఒక ప్రముఖ న్యాయవాది అసెంబ్లీని రద్దు చేద్దామన్న సలహా ఇచ్చారు. నిజానికి అది కూడా కుట్రలో భాగమేనని ఆ తర్వాత వెల్లడైంది. అసెంబ్లీని రద్దు చేస్తారని చెబితే ఎమ్మెల్యేలంతా తమ పదవులు పోతాయన్న భయంతో తమ వద్దకు వచ్చేస్తారని చంద్రబాబు ప్లాన్ చేశారు. అది బాగా వర్కవుట్ అయింది.


మొత్తం పరిస్థితి చేయిదాటిపోతున్న తరుణంలో లక్ష్మీపార్వతితో కలిసి ఎన్టీఆర్ వైస్రాయ్ హోటల్‌కు బయల్దేరారు. పరిటాల రవి, దేవినేని నెహ్రూ తదితరులు ఆయనతో పాటు ఉన్నారు. ఆయన మైకు తీసుకుని 'తమ్ముళ్లా వచ్చేయండ'ని ఉపన్యాసం ఇస్తున్న సందర్భంలో హోటల్ గేటు లోపల నుంచి చెప్పులు పడ్డాయి. అది చూసినవారంతా దిగ్భ్రాంతికి గురయ్యారు. మరుసటి రోజు చంద్రబాబు వర్గం ఎమ్మెల్యేలు ఒక సినిమా థియేటర్‌లో సమావేశమై ఎన్టీఆర్‌ను పార్టీ పదవి నుంచి, ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించినట్లు, చంద్రబాబును ఎన్నుకున్నట్లు ప్రకటించారు.



ఇదిలా ఉండగా, ఎన్టీఆర్ అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చేరారు. ఆయనను పరామర్శించడానికి వెళ్లిన గవర్నర్ కృష్ణకాంత్ అక్కడే రాజీనామా పత్రం తీసుకున్నారు. చంద్రబాబుతో సహా ఐదుగురు నేతలను మంత్రి పదవుల నుంచి తొలగించడమే కాకుండా, పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఎన్టీఆర్ ప్రకటించినా, ఆ కాపీని గవర్నర్‌కు పంపించినా, ఆయన దానిని విస్మరించి చంద్రబాబుకు పట్టం కట్టారు. ఈ పరిణామాల నేపథ్యంలో 1995 సెప్టెంబర్ 1న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీలో విశ్వాస పరీక్షలో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని ఎన్టీఆర్ వేడుకున్నా స్పీకర్ యనమల రామకృష్ణుడు అంగీకరించలేదు. చంద్రబాబుకు సహకరించిన దగ్గుబాటికి ఉప ముఖ్యమంత్రి పదవి హుళక్కి అయితే, హరికృష్ణను ఆరు నెలల మంత్రిగా మార్చి పరువు తీశారు. ఈ క్రమంలో న్యాయ వ్యవస్థ ద్వారా చంద్రబాబు టీడీపీ గుర్తు సైకిల్‌ను సొంతం చేసుకోవడమే కాకుండా, బ్యాంక్‌లో ఉన్న నిధులను కూడా కైవసం చేసుకున్నారు. ఫలితంగా గుండెపోటుతో ఎన్టీఆర్ కాలం చేశారు. ఆ తర్వాత రోజులలో ఎన్టీఆర్‌ను పొగుడుతూ చంద్రబాబు ఉపన్యాసాలు ఇవ్వడం ఆరంభించారు. ఎన్టీఆర్ పేరు చెబితేనే ఓట్లు పడతాయని భావిస్తున్న చంద్రబాబు వర్గం అదే వ్యూహం అమలు చేస్తోంది. పాపం... ఎన్టీఆర్ ఆత్మ క్షోభిస్తూనే ఉంది!

వ్యాసకర్త ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్

సందర్భం — అవమానాలకు ఆగిన గుండె!



నందమూరి లక్ష్మీపార్వతి

చంద్రబాబు 1995 సెప్టెంబర్ 1న ఎన్టీఆర్ నుండి లాక్కున్న ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాక ఎన్టీఆర్ ఆ అవమానాల్ని తట్టుకోలేకపోయారు. 1993 జూన్‌లో ఆయనకు పెరాలసిస్ వచ్చినప్పుడు నిమ్స్ డాక్టర్లు ఆయనకు బ్రెయిన్‌లో క్లాట్ ఏర్పడిందనీ ఏమాత్రం ఒత్తిడి ఉన్నా అది ఆయన మరణానికి దారి తీస్తుందనీ కుటుంబ సభ్యులందరినీ హెచ్చరించారు. అయినా వాళ్ళెవ్వరూ ఆ మాటలను పట్టించుకున్నట్లే లేరు. మాటిమాటికీ అవమానాలతో వేధించారు. అయినా ఆయన వెనక్కు తగ్గదలుచుకోలేదు. చంద్రబాబు మీద పోరాడాలనే నిర్ణయం తీసుకున్నారు. చంద్రబాబు దుర్మార్గాన్ని ప్రజలకు చెప్పాలనే ఉద్దేశ్యంతో మహారథి, వేల్పూరి వెంకట్రావులచే 'జామాత దశమ గ్రహః' అనే క్యాసెట్‌కు స్వయంగా తన పర్యవేక్షణలో రచన చేయించి డి.రామానాయుడు స్టూడియోలో తనే మాట్లాడుతూ ఆడియో రికార్డ్ చేయించారు. 'తమ్ముళ్లా ఇదిగో మీ అన్నను మాట్లాడుతున్నాను' అని ప్రారంభించి రాష్ట్ర రాజకీయాల్లో జరిగిన చంద్రబాబు కుట్రనూ మోసాన్నీ బయటపెట్టారు. ఈ క్యాసెట్‌ను విజయవాడలో ఫిబ్రవరిలో జరగబోయే 'సింహగర్జన' సదస్సులో విడుదల చేయాలని సంకల్పించారు.

నేషనల్ ఫ్రంట్ నాయకులు ఎన్టీఆర్ లేకపోతే రాబోయే ఎన్నికలు ఎదుర్కోవడం కష్టమని భావించారు. సంధి ప్రయత్నంలో వీపీ సింగ్, బొమ్మై, దేవెగౌడ, పాశ్వాన్, శరద్ యాదవ్‌లు ఎన్టీఆర్ దగ్గరకు వచ్చి చంద్రబాబుతో కలిసిపొమ్మని నచ్చచెప్పటానికి ప్రయత్నం చేశారు. ఈ కలహం వలన నేషనల్ ఫ్రంట్‌కు నష్టం వస్తుందనీ, కొంచెం పెద్ద మనస్సుతో ఈ సంధికి అంగీకరించమనీ పార్టీకి అధ్యక్షులుగా కొనసాగి చంద్రబాబు నాయుడి ప్రభుత్వానికి సలహాలివ్వమనీ సూచించారు. ఆయన ఏమాత్రం అంగీకరించలేదు.

చంద్రబాబు మీద పోరాటాన్ని కొనసాగించటానికి ఆయన కోర్టులను కూడా ఆశ్రయించారు. అదే సమయంలో ఆయనకు ఇంకో విషయం తెలిసింది. వైస్రాయ్ ప్రభాకర్ రెడ్డి బంధువులు, మరికొంతమంది లిక్కర్ లాబీ వాళ్ళు కోట్లాది రూపాయలు చంద్రబాబుకు అందించారనీ, ఆ డబ్బుతో ఆయన మీడియాతో పాటు న్యాయవ్యవస్థను కూడా మేనేజ్ చేసుకుని ఎన్టీఆర్‌ను పదవి నుండి దించేశాడనీ!

ఇక్కడ జరిగిందంతా గందరగోళమే. ప్రజలకు వాస్తవాలేంటో తెలియనీకుండా, తెలుసుకునే అవకాశం కూడా ఇవ్వకుండా ఇదే పచ్చ మీడియా ఆనాడు నిర్వహించిన పాత్ర కడు శోచనీయమైనది. ఇదంతా లక్ష్మీ పార్వతి వల్లనే జరుగుతోందని చెప్పటం ద్వారా ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కూల్చినా అది ప్రజల్లో వ్యతిరేకత కలిగించదనేది వారి వ్యూహం. ఆ పెద్ద కుట్రలో ప్రధాన పాత్ర వారిదే! ఆయన ఆరోగ్యం రోజు రోజుకు క్షీణిస్తూ వస్తున్నది. ఒక కన్ను పని చేయటం లేదు. రానురాను మానసికంగానూ, శారీరకంగానూ బలహీనపడుతున్నారు.

1996 ఫిబ్రవరిలో జరగబోయే 'సింహ గర్జన' సదస్సు గురించి చర్చించడానికి దేవినేని నెహ్రూ విజయవాడ నుండి వచ్చారు. చాలాసేపు మాట్లాడుకున్నాక ఆ సదస్సుకు 30 లక్షల రూపాయల ఖర్చవుతుందని అంచనా వేశారు. అందుకోసం బ్యాంక్ ఆఫ్ బరోడాలో తన పేరుతో ఉన్న పార్టీ ఎకౌంట్ నుండి డబ్బు తీసుకురమ్మని చెక్ రాసి తన పీఏను పంపించారు ఎన్టీఆర్. వెంటనే బ్యాంక్ వాళ్ళు చంద్రబాబుకు మెసేజ్ ఇచ్చారు. చంద్రబాబు మానవత్వాన్ని మర్చిపోయి ఆ డబ్బు కోసం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ప్రస్తుతం తనే గనుక సొమ్ము తనకే చెందాలని హైకోర్టులో ఎమర్జెన్సీ పిటిషన్ వేయించాడు. ఇది జనవరి 17వ తారీఖు జరిగిన సంఘటన. అప్పటికప్పుడే సీజే ప్రభాకర శంకర మిశ్రా ఆదేశం మేరకు హైకోర్టు జస్టిస్ బి. మోతీలాల్ నాయక్ స్టే ఆర్డర్ ఇచ్చేశారు. అంత ఎమర్జెన్సీగా వారు స్పందించారు!

సాయంత్రం 5 గంటలకు లాయర్లు వచ్చి విషయం చెప్పగానే ఎన్టీఆర్ ఆగ్రహంతో ఊగిపోయారు. ఆయన శరీరం అదుపు తప్పింది. కుర్చీలోంచి లేచి నిలబడబోయి కిందపడబోయారు. అక్కడున్న వాళ్ళు పట్టుకుని ఆపారు. ముఖం, కాళ్లు ఎర్రగా అయిపోయాయి. పెద్దగా కేకలు వేశారు. నెహ్రూ సర్దిచెప్పినా ఆయన పట్టించుకోలేదు. డబ్బు లేకుండా పార్టీ భవిష్యత్తు ఏమవుతుందోనని ఆందోళన పడ్డారు. ఇదంతా అయ్యేసరికి రాత్రి 7 గంటలయ్యింది. 10 గంటలకు రామానాయుడు 'జామాత దశమగ్రహః' క్యాసెట్ ఇచ్చి వెళ్లారు. అయితే సింహగర్జన సదస్సులో ఈ క్యాసెట్ రిలీజ్ చేసి ప్రజలకు చంద్రబాబు నాయుడు చేసిన దుర్మార్గాల్ని గురించి చెప్పాలనుకున్న ఆయన నోరు శాశ్వతంగా మూగబోయింది. పార్టీ డబ్బు సీజ్ చేసిన 8 గంటల లోపే ఈ అవమానాలు తట్టుకోలేని ఆ గుండె ఆగిపోయింది.

ప్రత్యర్థులను మట్టి కలపాలనుకునే సమయంలో విధి ఆయనను వెక్కిరించింది. కలల్నీ, కలతల్నీ తనలో కలుపుకొంటూ మృత్యువు ఆయనకు శాశ్వత విశ్రాంతి కల్పించింది. ఇప్పుడు చెప్పండి... దుర్మార్గుడైన చంద్రబాబు నాయుడి అధికార దాహం వలనే కదా ఆయనకీ అకాల మృత్యువు ప్రాప్తించింది. తెలుగు ప్రజలందరూ ఎన్టీఆర్ ఆవేదనను అర్థం చేసుకోవాలని మనవి చేస్తూ... అశ్రునయనాలతో సెలవు.

వ్యాసకర్త ఎన్టీఆర్ సతీమణి, ఏపీ తెలుగు అకాడమీ ఛైర్‌పర్సన్


గోబెల్స్‌నే తలదన్నిన రామోజీ

('ఈనాడు' అధిపతి రామోజీరావుపై దివంగత ఎన్టీఆర్ వ్యాఖ్యలివి. 1995 'బాబు వెన్నుపోటు' ఉదంతంపై ఎన్టీఆర్ తన మరణానికి కొద్ది రోజుల ముందు ఇచ్చిన ఇంటర్వ్యూ లోని మాటలు ఇవి.)

''ఒక పత్రికాధిపతి గురించి ప్రత్యేకంగా పేర్కొనాలి. ఆ పత్రిక పేరు, దాని అధిపతి పేరు ఉచ్చరించదలచుకోలేదు. తిమ్మిని బమ్మి చేశారు. సత్యాలకు స్వస్తి చెప్పారు. వాస్తవాలకు వికృత వ్యాఖ్యలు కల్పించి ప్రచారం చేయడం ద్వారా గోబెల్స్ గుండెల్లో గుబులెక్కించారు. ఆ విద్యల్లో ఆయన కంటే కూడా మించిపోయారు.

నా రాజకీయ ప్రవేశంతో రామోజీకి సంబంధమే లేదు. నేను రాజకీయాల్లోకి ప్రవేశించే నాటికి నాకు ఆయనతో పరిచయం కూడా లేదు. ప్రత్యక్షంగా నేను రాజకీయాల్లోకి ప్రవేశించే నాటికి కొన్ని దశాబ్దాల క్రితమే నన్ను రాజకీయాల్లోకి రమ్మని పూజ్యులు నీలం సంజీవరెడ్డి గారు ఆహ్వానించారు. కాసు బ్రహ్మానందరెడ్డి గారు 'ఎంపీ టికెటిస్తాను ఎన్టీఆర్! మా పార్టీలో చేరు' అని కోరారు. ఈ పత్రికాధిపతిని నేను తెలుగుదేశం పార్టీని స్థాపించాక కొందరు మిత్రులు పరిచయం చేశారు. ఆయన నా మీదే పెత్తనం చలాయించాలనుకున్నాడు. నన్ను తన చెప్పుచేతల్లో పెట్టుకోవాలనుకొన్నాడు. ఆయనకు తాబేదారుగా ఉండటానికి, ఆయనకు మద్దెల కొట్టడానికి, భజన చేయడానికి నేను అంగీకరించలేదు. ఎన్టీఆర్ చండశాసనుడని ఆయన తెలుసుకున్నాడు. తమ పత్రికలో మాకు వ్యతిరేకంగా వార్తలు ప్రచురించసాగారు. నీతిమాలిన నికృష్టపు రాతలతో వ్యక్తుల జీవితాలపై కూడా బురద జల్లడానికి సమకట్టారు. ఆ రాతల పట్ల మేము అభ్యంతరం చెప్పాం. అయినా ఆపలేదు. రాజ్యాంగం పత్రికా స్వేచ్ఛను ప్రసాదించింది దుర్వినియోగం చేయడానికేనని వారు భావించినప్పుడు, అందుకు అనుగుణంగానే వ్యవహరించడానికి నిర్ణయించుకున్నప్పుడు ప్రజలే గుణపాఠం చెబుతారని వారికి చెప్పాం. 'మీరు రాసేది రాయండి, నేను చేసేది చేస్తా'నని చెప్పాను. ఆనాటినుంచి ఆయన మా మీద పగ పెంచుకున్నాడు. తన పత్రికను అబద్ధాల పుట్టగా, చెత్తకాగితాల బుట్టగా మార్చేస్తున్నాడు. పిచ్చి కార్టూన్లు, పిచ్చి రాతలు. నా కుటుంబ సభ్యులు చాలామందితో మాపై వ్యతిరేకత కల్పించడానికి, పెంచడానికి ప్రయత్నించారు.

తాత్కాలికంగా చరిత్రను తమ గుప్పిట్లోకి తెచ్చుకొన్నామని, కాలానికి కళ్లెం వేశామని భావించి అటువంటి దుర్మదాంధులు, స్వార్థపరులు చివరికి చరిత్ర విసిరేసిన పెంటకుప్పల్లో మాత్రమే ఉండిపోతారు.''



ఎన్టీఆర్‌పై 'ఈనాడు' వికృత రాతలు - గీతలు



మామను ముంచిన అల్లుడు

మామ స్వర్గీయ ఎన్టీఆర్‌పై ఇవాళ ఎక్కడలేని ప్రేమ మాటల్లో ఒలకబోస్తున్న అల్లుడు చంద్రబాబు నిజానికి పూర్వాశ్రమంలో కాంగ్రెస్‌లో మంత్రిగా పనిచేస్తున్నప్పుడు కొత్తగా తెలుగుదేశం పార్టీ పెట్టిన 'ఎన్టీఆర్ గాలి ఎక్కడా లేదు' అని వ్యాఖ్యానించారు. 'ఎన్టీఆర్‌పై పోటీకి సిద్ధం' అంటూ బీరాలు పలికారు. 1983లో కాంగ్రెస్ ఓటమితో, నిస్సిగ్గుగా టీడీపీలోకి వలస వచ్చేశారు. మామను నమ్మించి, వంచించి పార్టీనీ, ప్రభుత్వాన్నీ హస్తగతం చేసుకున్నారు. ఆ 1995 వెన్నుపోటు వేళ కానీ, ఆ తర్వాత కానీ ఆ మహానాయకుడు స్థాపించిన పార్టీలోనే ఆయన ఆనవాళ్ళు లేకుండా చేయడానికి సమస్త ప్రయత్నాలూ చేశారు. వైస్రాయ్ హోటల్ వద్ద రోడ్డుపై చైతన్య రథంపై నిలిచి ఉన్న ఎన్టీఆర్‌పై బాబు తన వర్గంతో చెప్పుల దాడి చేయించారు. అప్పట్లో 'దక్కన్ క్రానికల్' పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'మాకు ఎన్టీఆర్‌తో అవసరం లేదు' అని నిర్లజ్జగా చెప్పారు. ఒక దశలో ఆయన 'ఇండియా టుడే'తో మాట్లాడుతూ, 'ఎన్టీఆర్‌లో నైతిక విలువలు శూన్యం' అంటూ అనరాని మాటలు అన్నారు. రాజగురువు అండతో రాజకీయం నడిపారు. మామను ముంచిన అల్లుడు చంద్రబాబు 'జామాతా దశమ గ్రహః' అని ఎన్టీఆర్ గ్రహించి, ఆగ్రహించే సరికే అంతా ఆలస్యమైపోయింది. మనోవేదనతో ఎన్టీఆర్ మరణానికి బాధ్యుల్లో బాబు అండ్ కో పాత్ర చరిత్రలో చెరిగిపోని చేదు నిజం. అవసరమైనప్పుడూ, అత్యవసర సందర్భాల్లో మాత్రమే ఎన్టీఆర్‌పై మనసులో లేకున్నా మొక్కుబడి ప్రేమ చూపడం బాబు నైచ్యం, నైజం.



పేరు చెప్పేందుకూ అనర్హుడే!

(వెన్నుపోటుకు పాల్పడిన చంద్రబాబు నాయుడు మీద ఎన్టీఆర్ చేసిన వ్యాఖ్యలు ఇవి)

''నా అల్లుడనబడుతున్నవాడే నా గుండెల్లో చిచ్చుపెట్టాడు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించడానికి ముందు అతనేమిటో మీ అందరికీ తెలుసు. కాంగ్రెస్‌లో ఉంటూ, మంత్రులపై కూడా పోటీ చేస్తానంటూ ప్రగల్భాలు పలికి, చివరకు తెలుగుదేశం మహా ప్రభంజనంలో కొట్టుకుపోయిన ఓ చిన్నమిడత. తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక, అతను పార్టీలో చేరతానని వస్తే, చేర్చుకోవద్దని కొందరు హితవు చెప్పారు. అయినప్పటికీ పశ్చాత్తాపాన్ని ప్రకటించాడు కదా అని ఔదార్యంతో చేర్చుకున్నాను. అతడు కడుతున్న ముఠాల గురించీ, చేరదీస్తున్న గ్రూపుల గురించీ పట్టించుకోలేదు. అధికారం కోసం ఆ పెద్దమనిషి ఇంతటి అల్పమైన నీచమైన దారుణమైన వెన్నుపోటుకు కూడా సిద్ధపడతాడనీ నేనూహించలేకపోయాను. నామీద ఒక అభియోగం సృష్టించాడు. కార్యకర్తలకేదో అన్యాయం జరిగిందట. ప్రజల విశ్వాసం చూరగొన్న ఏ నా కార్యకర్తలకూ ఏ నా తెలుగు తమ్ముళ్లకూ అన్యాయం జరగలేదు. ఒకవేళ ఏదైనా లోటు జరిగితే అది అవకాశవాదులకు మాత్రమే జరిగింది! చంద్రబాబు... ఆ పెద్దమనిషి.... ఆ మేకవన్నె పులి... ఆ తేనెపూసిన కత్తి తయారుచేసిన కుట్రదారులకే జరిగింది! అతడి పక్కన చేరి, కుహనా కార్యకర్తలుగా చలామణై, దళారీలుగా ఉన్న వారికే జరిగింది!

పేరు చెప్పేందుకూ అనర్హుడే!

ఇవాళ నేను మాట్లాడుతున్న వ్యక్తి ఓడిపోయి తెలుగుదేశంలోకి వచ్చాడు. నా విధానాలకు పూర్తిగా అంకితమవుతానని మాటిచ్చాడు. కానీ అతని మనసులో ఉన్న దురాశ మాత్రం పోలేదు. తనకంటూ ఓ గుంపును తయారు చేసుకున్నాడు. అందరికీ డబ్బిచ్చాడు ఈయన. ఆయన పేరు చెప్పడం కూడా నాకిష్టం లేదు. పేరు చెప్పేందుకు కూడా ఆయన అర్హుడు కాదు. అందరికీ 5 లక్షలు, 10 లక్షలు డబ్బులిచ్చి 'ఇదిగో ఎన్నికల కోసం మీ అందరికీ డబ్బిస్తున్నాను. మీరంతా నా మనుషులుగా ఉండాలి' అంటూ ఏర్పాటు చేసుకున్నాడు. ఇట్స్ ఏ ప్లాన్‌డ్ ట్రెచెరీ!



తెలుగు జాతి దురదృష్టం

చరిత్రను చూస్తే... తండ్రిని జైల్లో పెట్టిన సమ్రాట్లున్నారు. రాజ్యాధికారం కోసం అన్నల్ని చంపిన సోదరుడున్నాడు... ఔరంగజేబు. అలాంటి దురదృష్టకరమైన విధానం మళ్లీ ఇన్ని వందల ఏళ్ల తర్వాత తెలుగు జాతి చరిత్రలో మన రాష్ట్రంలో ఈనాడు తిరిగి జరిగింది. అది మన దురదృష్టం. (1995 ఆగస్టు 23 నాటి వెన్నుపోటుకు కొద్ది రోజుల ముందు) నేను శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం వెళ్లినప్పుడు అక్కడ కూడా ఈ మహానుభావుడే, ఎవరైతే ఈనాడు జాతికే చిన్నతనం తెచ్చారో... అవమానకరంగా వ్యవహరించారో... తెలుగుజాతిని కించపరిచారో... ఆ మహానుభావుడే, 'రామారావు గారు లేకపోతే మా పార్టీ (తెలుగుదేశం) లేదు. ఆయన వల్లే పార్టీ నడుస్తోంది. మేమాయన వెనకాల ఉంటున్నాం. ఈ ఖ్యాతి, గౌరవం అంతా ఆయనదే. రామారావే మా నాయకుడు' అన్నాడు. అలా చెప్పినవాడే ఎందుకు మారారంటారు?

ఆదర్శాలకు వెన్నుపోటు

ఈ వెన్నుపోటు జరిగింది నాకొక్కడికి మాత్రమే కాదు. ప్రజలకు, మీకు, మీరు వేసిన ఓటుకు. మీరు నమ్మిన ప్రజాస్వామ్యానికి, మీరు విశ్వసించిన ఆశయాలకు, ఆదర్శాలకు ఇది వెన్నుపోటు! ఇంత నీచానికి ఒడిగట్టిన చంద్రబాబు... ఎన్టీఆర్ లాగే ఆయన విధానాలే కొనసాగిస్తామని చెబుతుంటే ఎలా ఉందో తెలుసా? చేతులు జోడించి, నమస్కారం చేసి, తుపాకీ పేల్చి గాంధీ మహాత్ముణ్ణి పొట్టనబెట్టుకున్న గాడ్సేనే మించిపోయాడనిపిస్తోంది. ఇది సిగ్గుచేటు. క్షమించరాని నేరం. దేవుడు సహా ఎవరూ క్షమించలేని ఘాతుకానికి బాబు ఒడిగట్టాడు. దీన్ని జాతి, చరిత్ర ఎప్పటికీ క్షమించదు!''

గ్రహం అనుగ్రహం శ్రీశోభకృత్‌నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, జ్యేష్ఠ మాసం, తిథి శు.అష్టమి ఉ.7.09 వరకు, తదుపరి నవమి, నక్షత్రం పుబ్బ రా.11.54 వరకు, తదుపరి ఉత్తర, వర్జ్యం ఉ.6.21 నుండి 8.04 వరకు; **దుర్ముహూర్తం** సా.4.40 నుండి 5.54 వరకు; **అమృత ఘడియలు:** సా.4.53 నుండి 6.38 వరకు; **రాహుకాలం:** సా.4.30 నుండి 6.00 వరకు; **యమగండం:** ప.12.00 నుండి 1.30 వరకు; **సూర్యోదయం** 5.29; **సూర్యాస్తమయం:** 6.25

క్లుప్తంగా...

మోదీకి ఏ పార్లమెంటైనా ఒకటే: పొన్నాల



సాక్షి, హైదరాబాద్: పార్లమెంటు భవనం ఏదైనా బీజేపీ అప్రజాస్వామిక పాలనలో ఎలాంటి మార్పు ఉండదని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య వ్యాఖ్యానించారు. ఆయన శనివారం గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంట్‌పైనే నమ్మకం లేని మోదీకి కొత్త భవనమైనా.. పాత భవనమైనా ఒకటేనని విమర్శించారు. పార్లమెంటు కొత్త భవనంలో నల్లధనం గురించి చర్చించే దమ్ము మోదీకి ఉందా? అని ఆయన ప్రశ్నించారు. అసలు పార్లమెంటు వ్యవస్థపై బీజేపీ చిత్తశుద్ధిపై చర్చకు ఆ పార్టీ నేతలు సిద్ధమా? అని పొన్నాల సవాల్ చేశారు.

రూ. 4.5 లక్షల కోట్ల అప్పులేనా ప్రగతి

- వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల ట్వీట్



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ బంగారు తునక అని చెప్పి రూ.4.5 లక్షల కోట్ల అప్పులు చేశారని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల శనివారం ట్వీట్ చేశారు. అంత అప్పు చేసినా ఒక్క పథకాన్ని అమలు చేసిన పాపాన పోలేదని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతిపై ప్రతిపక్షాలు చేసేది గోబెల్స్ ప్రచారమైతే.. తొమ్మిదేళ్లుగా అబద్ధాల పాలన చేసే మిమ్మల్ని ఏమనాలని ట్విట్టర్ వేదికగా మంత్రి హరీశ్‌రావును నిలదీశారు. గోబెల్స్ ప్రచారానికి అసలు సిసలు వారసులు కేసీఆర్, ఆయన మంత్రులని ఎద్దేవా చేశారు. దేశానికి తెలంగాణ దిక్సూచి అంటే రాష్ట్రాన్ని అమ్మేసి, అంధకారంలోకి నెట్టేయడమా? అని ప్రశ్నించారు. నిధులు మీకే, నీళ్లు మీకే, నియామకాలు మీకే.. ఇదేనా బంగారు తెలంగాణ? అని మండిపడ్డారు. 18.7 లక్షల కుటుంబాల్లో కేవలం 32 వేల మందికి దళితబంధు ఇచ్చారని.. అందులో సగం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే బుక్కారని ఆమె ఆరోపించారు. దొంగల పాలనను అంతం చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని షర్మిల హెచ్చరించారు.

ఏం సాధించారని దశాబ్ది సంబరాలు?



సాక్షి, హైదరాబాద్: కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 ఏళ్లలో ఏం సాధించిందని తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని భావిస్తోందో అర్థం కావడం లేదని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యార్థుల నుంచి రైతు కూలీల వరకు ఏ ఒక్కరూ సంతోషంగా లేరని, అన్ని చోట్లా అక్రమాలే రాజ్యమేలుతున్నాయని ధ్వజమెత్తారు. పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, టీఎస్‌పీఎస్సీ పరీక్షల నిర్వహణలో ప్రభుత్వ పాలన తీరేంటో దేశానికి అర్థమైందని విమర్శించారు. టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేసిన తర్వాతనే గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించాలని ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో సిట్ అధికారులు కమిషన్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, ఏవోలను ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు.

రైతుల హక్కులను కాలరాశారు

రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ హామీని కేసీఆర్ విస్మరించారని ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. కౌలు రైతుల సంక్షేమ నిధి ఏర్పాటు కాలేదని అన్నారు. రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్ పేరుతో ఆర్‌ఓఆర్ చట్టంలో అనుభవదారు కాలం తొలగించి రైతుల హక్కులను పూర్తిగా కాలరాశారని మండిపడ్డారు. ధరణి పోర్టల్‌లో ఎంతమంది పేదల అసైన్డ్ భూమిని నిషేధిత జాబితాలో చేర్చారో తెలపాలన్నారు.

బీజేపీ అబద్ధాలకు తొమ్మిదేళ్లు: కన్హయ్య



సాక్షి, హైదరాబాద్: బీజేపీ అబద్ధాలకు, దోపిడీకి తొమ్మిదేళ్లు నిండాయని, ఈ తొమ్మిదేళ్ల పాలనపై కాంగ్రెస్ పార్టీ సంధిస్తున్న తొమ్మిది ప్రశ్నలకు బీజేపీ జవాబు చెప్పాలని ఏఐసీసీ అధికార ప్రతినిధి కన్హయ్య కుమార్ డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి నదీమ్ జావెద్, టీపీసీసీ నేతలు వీహెచ్, మహేశ్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, బెల్లయ్య నాయక్, శివసేనారెడ్డి తదితరులతో కలిసి 'నౌ సాల్.. నౌ సవాల్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కన్హయ్య మాట్లాడుతూ.. ఈ తొమ్మిదేళ్లలో మోదీ ప్రభుత్వం ఏం చేసిందో తాము వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మోదీ కేవలం ప్రధాని కాదని, రాష్ట్రపతి, ఆర్థిక మంత్రి, హోంమంత్రి, విదేశాంగమంత్రి పాత్రలనూ ఆయనే పోషిస్తున్నారని ఎద్దేవా చేశారు. మోదీ ప్రధాని అయ్యాక దేశంలో పేదల సంఖ్య పెరిగిందని, ఆర్థిక అరాచకత్వం జరుగుతోందని మండిపడ్డారు. నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యులు ఇబ్బందుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వంద రోజుల్లో నల్లధనాన్ని వెలికి తీస్తామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని, 100 స్మార్ట్ సిటీలు నిర్మిస్తామని చెప్పిన మోదీ ప్రభుత్వం ఏ ఒక్క హామీనీ నెరవేర్చలేదని విమర్శించారు.

లిక్కర్ డబ్బులు పంచుకోడానికొచ్చారు

- కేసీఆర్‌తో ఢిల్లీ, పంజాబ్ సీఎంల భేటీ అందుకే..
- ఖమ్మం నిరుద్యోగ మార్చ్‌లో బండి సంజయ్ ఆరోపణ
- కొలువులు రావాలంటే కమలం రావాలని వ్యాఖ్య



నిరుద్యోగ మార్చ్ సభకు హాజరైన బీజేపీ శ్రేణులనుద్దేశించి ప్రసంగిస్తున్న బండి సంజయ్

సాక్షి ప్రతినిధి, ఖమ్మం: లిక్కర్ దందా డబ్బులు పంచుకోవడానికే ఢిల్లీ, పంజాబ్ ముఖ్యమంత్రులు కేసీఆర్ దగ్గరికి వచ్చారని, వీరందరిదీ స్కాచ్ బాటిల్ దోస్తానా అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. ఆప్ నేతలు ఢిల్లీలో ప్రధానమంత్రి అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సమావేశానికి డుమ్మా కొట్టి హైదరాబాద్‌కు రావడం సిగ్గుచేటని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, యువత ఐదు నెలలు ఓపిక పడితే రాక్షస పాలన పోయి రామరాజ్యం వస్తుందని చెప్పారు. ఖమ్మంలో శనివారం నిర్వహించిన నిరుద్యోగ మార్చ్ సభలో సంజయ్ ప్రసంగించారు.

ప్రజల దృష్టిని మళ్లించేందుకు కుట్రలు

కేసీఆర్ కుటుంబం వేల కోట్లు దోచుకుని విదేశాల్లో పెట్టుబడులు పెడుతోందని బండి ఆరోపించారు. తెలంగాణ కోసం 1,400 మంది యువత ఆత్మ బలిదానం చేసుకుంటే వారికి అన్యాయం చేసి, కేసీఆర్ కుటుంబమే ఉద్యోగాలు పొందిందని పేర్కొన్నారు. డిపాజిట్లు రాని స్థితిలో ఉన్న కాంగ్రెస్‌ను లేపేందుకు కొందరు ఎత్తుగడలు వేస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై బీజేపీ పోరాడుతుంటే ప్రజల దృష్టిని మరల్చేందుకే బీఆర్ఎస్, కాంగ్రెస్ నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలోని 30 లక్షల మంది నిరుద్యోగుల కోసం బీజేపీ నిరుద్యోగ మార్చ్ చేస్తుంటే.. ఆ రెండు పార్టీలు ఒక్కటై కుట్రలు చేస్తున్నాయన్నారు. కమ్యూనిస్టు పార్టీలను ఒకప్పుడు సూది, దబ్బణం లేని పార్టీలంటూ కేసీఆర్ విమర్శించారని, ఇప్పుడు ఆ పార్టీల నేతలు ఆయన మోచేతి నీళ్లు తాగుతున్నారని సంజయ్ ఎద్దేవా చేశారు. ఐదునెలల్లో బీఆర్ఎస్ దుకాణం మూతపడటం ఖాయమన్నారు. ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలను తీసుకొచ్చారా? సీతారామ ప్రాజెక్టు పూర్తయిందా? అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. భద్రాద్రి రాముడికి రూ.100 కోట్లు ఇస్తామన్న సీఎం కేసీఆర్ హామీ ఏమైందో చెప్పాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ఖమ్మం ఖిల్లాపై కాషాయ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేకున్నా, ఒక సెక్షన్ మీడియా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను కలిపేందుకు, ఆ పార్టీల గ్రాఫ్ పెంచేందుకు తంటాలు పడుతోందని సంజయ్ మండిపడ్డారు.

బీజేపీ రాగానే జాబ్ క్యాలెండర్

వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కు అధికారం ఇస్తే యువత సూసైడ్ నోట్ రాసుకున్నట్లేనని, కొలువులు కావాలంటే కమలం రావాల్సిందేనని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో 25 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడమే కాకుండా, ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామన్నారు. ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగ నియామకాలు చేపడతామని చెప్పారు. ఉచిత విద్య, వైద్యం అందజేస్తామని, పేదలకు ఇళ్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. సభలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్‌రావు, సీనియర్ నేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

1.52 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం

- మరో 80 వేలకు నోటిఫికేషన్ ఇచ్చాం : మంత్రి హరీశ్
- పదేళ్లలో కాంగ్రెస్ 24 వేల ఉద్యోగాలే ఇచ్చింది
- సీఎం సుఖ్వీందర్‌సింగ్ తెలుసుకుని మాట్లాడితే బాగుండేది



ఆస్పత్రిని ప్రారంభిస్తున్న హరీశ్. చిత్రంలో శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి తదితరులు

సాక్షి ప్రతినిధి, మహబూబ్‌నగర్: కాంగ్రెస్ పదేళ్ల పాలనలో 24 వేల ఉద్యోగాలిస్తే...ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు తొమ్మిదేళ్ల పాలనలో 1.52 లక్షల ఉద్యోగాలిచ్చామని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. మరో 80 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. తెలంగాణలో నిరుద్యోగం పెరిగిందని జడ్చర్ల బీజేపీ సభలో హిమాచల్ సీఎం సుఖ్వీందర్‌సింగ్ సుక్కు అబద్ధాలు మాట్లాడటం సరికాదని..ఆయన వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే బాగుండేదని హరీశ్‌రావు హితవు పలికారు. జడ్చర్లలో వంద పడకల ఆస్పత్రిని శనివారం ప్రారంభించిన అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రసంగించారు. హిమాచల్‌ప్రదేశ్‌తోపాటు ఇతర రాష్ట్రాల నుంచి హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణలోకి వలసలు వచ్చి బతుకుతున్నారని, ఎంతో మందికి తెలంగాణ జీవనోపాధిగా మారిందని చెప్పారు. కాంగ్రెస్, టీడీపీ పాలనలో దేశంలోనే వలసలకు, కరువు కాటకాలకు నిలయంగా మారిన పాలమూరు నేడు పచ్చబడి పసిడి పంటలతో అలరారుతోందన్నారు. రేపో మాపో 'పాలమూరు'నీళ్లు వచ్చి జడ్చర్లను ముద్దాడబోతున్నాయని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో 20 మెడికల్ కాలేజీలు ఉంటే నేడు వాటిని 55కు పెంచామని వెల్లడించారు. తెలంగాణలో మొట్టమొదటి మెడికల్ కాలేజీ పాలమూరుకు వచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఇవి ఎమర్జెన్సీ రోజులు!

▶ మొదటి పేజీ తరువాయి

కేంద్రం ఆ తీర్పును కాలరాసేలా ఆర్డినెన్స్ తీసుకురావడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం రాష్ట్రానికి వచ్చిన ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల సీఎంలు అరవింద్ కేజ్రీవాల్, భగవంత్‌సింగ్ మాన్‌లతో కూడిన బృందం.. ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌తో భేటీ అయింది. కేంద్ర ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా మద్దతు ఇవ్వాలని కోరింది. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముగ్గురు సీఎంలు మాట్లాడారు. సీఎం కేసీఆర్ చెప్పిన అంశాలు ఆయన మాటల్లోనే..

''చీకటి రోజులు అంటూ ఏ ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ప్రధాని మోదీ, బీజేపీ నాయకులు గొంతు చించుకుని మాట్లాడుతారో.. ఇప్పుడు సరిగ్గా అలానే జరుగుతోంది. నాడు అలహాబాద్ హైకోర్టు తీర్పును తోసిరాజంటూ ఇందిరాగాంధీ ప్రభుత్వం రాజ్యాంగ సవరణ తీసుకొచ్చింది. ఇప్పట్లో మోదీ ప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చిన తరహాలోనే అప్పుడు చేసింది. నాడు మహాశక్తివంతురాలు అనుకున్న ఇందిరాగాంధీని లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వంలో దేశం పక్కన పెట్టేసింది. ఆ స్థానంలో జనతా పార్టీని గద్దెనెక్కించినా.. ఆ ప్రభుత్వం తప్పులు చేస్తే మళ్లీ ఇందిరాగాంధీని ప్రజలు గెలిపించారు. ఏదైనా తప్పు జరుగుతుంటే భారతదేశం ప్రతిస్పందిస్తుంది. మీరూ (ప్రధాని మోదీ) ఇందిరా గాంధీ అవలంబించిన ఎమర్జెన్సీ దారిలోనే ఉన్నారు. మీకు, వారికి ఏమీ తేడా లేదు. నిన్నగాక మొన్న కర్ణాటక ప్రజలు బీజేపీకి కర్రుకాల్చి వాతపెట్టిన్రు. వంగి వంగి కోతి దండాలు పెట్టినా కూడా తీసిపడేశారు. ఇకనైనా బుద్ధి రావాలి. రైతు చట్టాల తరహాలో ఢిల్లీ ఆర్డినెన్స్‌ను కూడా ఉపసంహరించుకోవాలి. క్షమాపణ కోరడం మీ వృత్తే కదా (మాఫీ కే సౌదాగర్)! ఉపసంహరించుకోకుంటే ప్రజాస్వామ్యానికి ముప్పు.

ఆర్డినెన్స్‌ను ఓడిస్తాం

ఢిల్లీ ఆర్డినెన్స్ ఉపసంహరించుకోవాలని ప్రధాని మోదీని డిమాండ్ చేస్తున్నాం. లేకుంటే మేమంతా (విపక్షాలు) అరవింద్ కేజ్రీవాల్ పక్షాన నిలబడతాం. లోక్‌సభ, రాజ్యసభలలో మా శక్తినంతా ప్రయోగించి ఆర్డినెన్స్‌ను ఓడిస్తాం. నేను ఢిల్లీ వెళ్లినప్పుడు నన్ను అరవింద్ కేజ్రీవాల్ స్వయంగా తీసుకెళ్లి అక్కడ జరిగిన మంచి పనులను చూపించారు. మొహల్లా క్లినిక్స్, తాగునీటి సరఫరా, విద్యుత్ రాయితీలు వంటివి పేదలకు మేలు చేస్తున్నాయి. ప్రజాదరణ గల ప్రభుత్వం కాబట్టే ప్రజలు మూడు సార్లు గెలిపించారు. అలాంటి పాపులర్ ప్రభుత్వాన్ని ఇబ్బందిపెట్టడం సరికాదు.

ఇలాంటి దౌర్భాగ్యం ఎన్నడూ చూడలేదు

ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో ఆప్ స్పష్టమైన మెజారిటీతో విజయం సాధించినా.. కేంద్రం ఎన్నో కుయుక్తులు పన్నింది. గెలిచిన మేయర్‌ను ప్రమాణ స్వీకారం చేయనీకుండా ముప్పుతిప్పలు పెట్టింది. చివరికి సుప్రీంకోర్టుకు వెళ్లాల్సి వచ్చింది. గవర్నర్ పదవి అలంకారప్రాయమైనది. అసెంబ్లీ బడ్జెట్ సెషన్ ఏర్పాటు గవర్నర్ల బాధ్యత. కానీ పంజాబ్ గవర్నర్ బడ్జెట్ సెషన్ పెట్టనంటే.. సుప్రీంకోర్టుకు వెళ్లి బడ్జెట్ పెట్టుకోవాల్సి వచ్చింది. ఇలాంటి దౌర్భాగ్యాన్ని దేశంలో ఎన్నడూ చూడలేదు'' అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ముగ్గురు సీఎంలతోపాటు రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్, బీఆర్ఎస్ ఎంపీలు కే కేశవరావు, నామా నాగేశ్వర్‌రావు, ఆప్ ఎంపీలు సంజయ్‌సింగ్, రాఘవ్ చద్దా తదితరులు పాల్గొన్నారు.

'సుప్రీం' ఆదేశాలను పాటించకుంటే ఎలా?: కేజ్రీవాల్

ఢిల్లీలో పాలనా వ్యవస్థల నియంత్రణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును దేశ ప్రధాని పాటించకుంటే ఎలాగని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రశ్నించారు. ప్రజలు ఎన్నుకున్న రాష్ట్ర ప్రభుత్వాలను పనిచేయనీయకపోవడం దుర్మార్గమని.. ఒక ప్రధాన మంత్రి, 31 రాష్ట్రాల గవర్నర్లు కలిసి దేశాన్ని ఏలుతారంటే, ఇక దేశంలో ఎన్నికలు నిర్వహించడం ఎందుకని నిలదీశారు. ''2015 ఫిబ్రవరిలో మా ప్రభుత్వం తొలిసారిగా అధికారంలో వస్తే.. మే 23న నోటిఫికేషన్ ద్వారా కేంద్రం మా అధికారాలను లాక్కుంది. మాకంటే ముందు పాలించిన సీఎం షీలా దీక్షిత్ నియంత్రణలోనే ఢిల్లీలో అన్ని పాలన వ్యవస్థలు పనిచేశాయి. ఢిల్లీ సీఎంగా వైద్య, విద్య శాఖల కార్యదర్శులను బదిలీ చేసే అధికారం నాకు లేదు. దీనిపై ఎనిమిదేళ్లుగా హైకోర్టు, సుప్రీంకోర్టులో పోరాడాం. సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఈ నెల 11న ఢిల్లీ ప్రజల పక్షాన తీర్పు ఇచ్చింది. కానీ కేంద్రం ఈ నెల 19న సుప్రీంకోర్టు తీర్పును రద్దు చేస్తూ ఆర్డినెన్స్ తెచ్చింది. ఈ ఆర్డినెన్స్ రాజ్యాంగ విరుద్ధం. ఇది ఢిల్లీ ప్రజలకు ఘోర అవమానం.



ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌తో భేటీ అయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్

ప్రధాన మంత్రి సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించనంటే దేశం ఎలా నడుస్తుంది?'' అని కేజ్రీవాల్ ప్రశ్నించారు.

ఆర్డినెన్స్‌ను ఓడిస్తాం..

రాజ్యసభలో బీజేపీకి మెజారిటీ లేదని.. 238 రాజ్యసభ సీట్లలో బీజేపీకి 93 ఎంపీలు మాత్రమే ఉన్నారని, ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లు రాజ్యసభకు వస్తే బీజేపీయేతర పార్టీలన్నీ కలసి ఓడించగలమని కేజ్రీవాల్ చెప్పారు. ఈ బిల్లును ఓడించడం ద్వారా 2024లో దేశంలో బీజేపీ అధికారంలోకి రాదని ప్రజల్లో విశ్వాసం కలిగించిన వాళ్లం అవుతామని.. ఇది 2024 ఎన్నికలకు సెమీఫైనల్ వంటిదని పేర్కొన్నారు. తమకు అండగా నిలిచినందుకు సీఎం కేసీఆర్‌కు ఢిల్లీ ప్రజల తరఫున కృతజ్ఞతలు చెప్తున్నామన్నారు.

'నీతిఆయోగ్'కు వెళితే ప్రయోజనం లేదు

రాజ్‌భవన్‌లు బీజేపీ కార్యాలయాలుగా, గవర్నర్లు బీజేపీ స్టార్ క్యాంపెయినర్లుగా వ్యవహరిస్తున్నారని పంజాబ్ సీఎం భగవంత్‌సింగ్ మాన్ విమర్శించారు. పంజాబ్‌లోని 117 స్థానాల్లో 92 స్థానాలను ఆప్ గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే.. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు పెట్టేందుకు గవర్నర్ నిరాకరించడం ఏమిటని ప్రశ్నించారు. చివరికి సుప్రీంకోర్టుకు వెళ్లి బడ్జెట్ సమావేశాలు నిర్వహించుకోవాల్సి వచ్చిందన్నారు. తెలంగాణ, తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్, పంజాబ్ రాష్ట్రాల్లో గవర్నర్లు బిల్లులను ఆమోదించకుండా పెండింగ్‌లో ఉంచారని చెప్పారు. సీఎంలు ఫోటోలు దిగడానికే నీతి ఆయోగ్ సమావేశాలకు వెళ్లాలని.. ఎందుకంటే అక్కడికి వెళ్లినా ఎలాంటి ప్రయోజనం ఉండటం లేదని చెప్పారు. అందుకే నీతి ఆయోగ్ భేటీకి వెళ్లలేదన్నారు.

దేశంలోనే ఆదర్శ ధార్మిక కేంద్రంగా నిలవాలి

- 31న ప్రారంభించనున్న బ్రాహ్మణ సదనంపై సీఎం కేసీఆర్ ఆకాంక్ష

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో నిర్మించిన బ్రాహ్మణ సదనం దేశానికే ఆదర్శవంతమైన ఆధ్యాత్మిక, ధార్మిక సమాచార కేంద్రంగా నిలవాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆకాంక్షించారు. గోపన్‌పల్లిలో తొమ్మిది ఎకరాల విస్తీర్ణంలో రూపుదిద్దుకున్న బ్రాహ్మణ సదనం భవనాన్ని ఈ నెల 31న ప్రారంభించనున్న నేపథ్యంలో.. శనివారం ప్రగతి భవన్‌లో తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అధ్యక్షుడు, సభ్యులతో సీఎం సమావేశమయ్యారు. ప్రారంభోత్సవ ఏర్పాట్ల వివరాలను తెలుసుకున్నారు. సమాజ సంక్షేమాన్ని కాంక్షించే అర్చకులు, ఇతర బ్రాహ్మణ సమాజాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంపై ఉందని ఈ సందర్భంగా కేసీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రం ఆధ్యాత్మిక తెలంగాణగా మారిందని, దేవాలయాల పునరుజ్జీవంతో ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు విస్తరించాయని చెప్పారు. దీంతో ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం అర్చకులు, పురోహితులు, వేద పండితులు తెలంగాణకు వలస వస్తున్నారని చెప్పారు. బ్రాహ్మణుల కోసం ప్రస్తుతమున్న సంక్షేమ పథకాలకు అదనంగా భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో పరిషత్ అధ్యక్షుడు రమణాచారి, ఉపాధ్యక్షుడు వనం జ్వాలా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీపై పోరులో మాది ప్రత్యేక శైలి!

కేజ్రీవాల్‌తో భేటీలో స్పష్టం చేసిన కేసీఆర్

- జాతీయ స్థాయిలో విపక్షాల ఐక్య పోరుకు విశాల ఎజెండా
- బీఆర్ఎస్‌ను విస్తరిస్తూనే భావ సారూప్య పార్టీలతో పనిచేస్తాం
- విపక్షాల ఓట్ల చీలిక ద్వారానే బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చింది

సాక్షి, హైదరాబాద్: నూతన పార్లమెంటు భవన ప్రారంభ కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్టు కాంగ్రెస్, ఆప్ సహా 19 పార్టీలు చేసిన సంయుక్త ప్రకటనపై తాము సంతకం చేయకున్నా.. కార్యక్రమానికి తాము కూడా దూరంగా ఉంటామని భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పేర్కొంది. బీజేపీ అనుసరిస్తున్న ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు తమదైన శైలిలో పనిచేస్తామని స్పష్టం చేసింది. ఢిల్లీ ప్రభుత్వ అధికారాలను కుదించేలా కేంద్రం తెచ్చిన ఆర్డినెన్స్‌ను వ్యతిరేకించాలని కోరుతూ ఆప్ అధినేత, ఆ రాష్ట్ర సీఎం అరవింద్ కేజ్రీవాల్ శనివారం ప్రగతిభవన్‌లో కేసీఆర్‌తో భేటీ అయ్యారు. పంజాబ్ సీఎం భగవంత్‌సింగ్ మాన్, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే.కేశవరావు తదితరులు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీపై కేంద్ర ఆర్డినెన్స్‌ను వ్యతిరేకించడం మొదలు జాతీయ రాజకీయాలు, బీజేపీ, ప్రధాని మోదీ విధానాలపై కేసీఆర్, కేజ్రీవాల్ మధ్య చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ, మహారాష్ట్ర నేతలు శరద్ పవార్, ఉద్ధవ్ ఠాక్రేలతో జరిగిన చర్చల సారాంశాన్ని కేసీఆర్‌కు కేజ్రీవాల్ వివరించినట్టు తెలిసింది.

విపక్షాల ఐక్యతకు విశాల ఎజెండా

విశ్వసనీయ సమాచారం ప్రకారం.. జాతీయ స్థాయిలో బీఆర్ఎస్ కార్యకలాపాలను విస్తరిస్తూనే, భావసారూప్య పార్టీలను కలుపుకొని ముందుకెళ్లే ధోరణితో వ్యవహరించాలన్నది తమ విధానంగా సమావేశంలో సీఎం కేసీఆర్ వివరించినట్టు తెలిసింది. రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం బీజేపీపై జాతీయ స్థాయిలో పోరాడేందుకు భావసారూప్య పార్టీల నడుమ విశాల ఎజెండా అవసరమని పేర్కొన్నట్టు సమాచారం. విపక్షాల ఓట్ల చీలిక ద్వారానే బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిందంటూ పలు ఉదాహరణలను పేర్కొన్నట్టు తెలిసింది. 1970వ దశకంలో ఎమర్జెన్సీ విధింపు దేశంలో కొత్త రాజకీయ పార్టీల ఆవిర్భావం, ప్రత్యామ్నాయ భావజాలానికి పురుడు పోసిందని.. ప్రస్తుత బీజేపీ విధానాలు కూడా దేశ రాజకీయాల్లో మార్పులకు కారణమవుతాయని కేసీఆర్ వివరించినట్టు సమాచారం. ప్రధాని మోదీ మోడల్ విఫలమైందని, కర్ణాటక ఫలితాలే ఇందుకు నిదర్శనమని ముగ్గురు సీఎంలు అభిప్రాయపడినట్టు తెలిసింది.

బీజేపీ కార్యాలయాలుగా గవర్నర్ ఆఫీసులు

విపక్షాలు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై అధికారం చేపట్టిన రాష్ట్రాల్లో గవర్నర్లను అడ్డుపెట్టుకుని బీజేపీ అరాచకాలకు పాల్పడుతోందని ముగ్గురు సీఎంల భేటీలో చర్చ జరిగినట్టు తెలిసింది. గవర్నర్ల వ్యవస్థను అడ్డుపెట్టుకుని ఢిల్లీ, పంజాబ్‌లలో బీజేపీ కుట్రలకు పాల్పడుతోందని కేజ్రీవాల్, భగవంత్‌సింగ్ మాన్ పేర్కొనగా.. తెలంగాణలోనూ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను గవర్నర్ తొక్కిపెట్టిన వైనం, దీనిపై సుప్రీంకోర్టు దాకా వెళ్లిన విషయాన్ని కేసీఆర్ వివరించినట్టు సమాచారం. దేశంలో ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణ కోసం జరిగే పోరాటంలో ముందు వరుసలో ఉంటామని కేసీఆర్ స్పష్టం చేసినట్టు తెలిసింది. అయితే జూన్ మొదటి వారంలో జాతీయస్థాయిలో విపక్షాల నేతలు, సీఎంల సమావేశం జరిగే అవకాశం ఉందని కేజ్రీవాల్ వెల్లడించినట్టు సమాచారం. అయితే ఇతర విపక్షాలతో కలిసి నడిచే అంశంలో కేసీఆర్ కొంత ఆచితూచి స్పందించినట్టు తెలిసింది.

మోదీ ముఖమే బీజేపీని గెలిపిస్తుంది

- 'నీతి ఆయోగ్'కంటే కేసీఆర్‌కు ముఖ్యమైన పనేముంది?
- నిలదీసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: ప్రధాని నరేంద్రమోదీ ముఖమే రాష్ట్రంలో బీజేపీని గెలిపిస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. వచ్చే పాతికేళ్లలో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ఏమి చేయాలన్న దానిపై చర్చించే కీలకమైన నీతి ఆయోగ్ భేటీ కంటే సీఎం కేసీఆర్‌కు ముఖ్యమైన పనేం ఉందని ఆయన నిలదీశారు. ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు, వివిధ రాష్ట్రాల సీఎంలు, ఆర్థిక నిపుణులు పాల్గొన్న ఈ భేటీకి కేసీఆర్ ఎందుకు హాజరుకాలేదో సమాధానం చెప్పాలన్నారు. తనకు తాను కాబోయే దేశ్ కీ నేత అనుకునే వ్యక్తి దేశ ఆర్థిక పరిస్థితిపై సమావేశంలో ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి శనివారం మీడియాతో మాట్లాడుతూ...కేంద్రాన్ని, ప్రధాని మోదీని విమర్శించడమే కేసీఆర్ పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై బీఆర్ఎస్ సర్కారుకు సోయి లేదని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేశారని, భూములు అమ్మితే గాని ఉద్యోగులకు జీతాలిచ్చే పరిస్థితి ఏర్పడిందన్నారు. మహారాష్ట్రలో ఎవరిని చేర్చుకుందాం? మోదీని ఎలా తిడదామని కేసీఆర్ చర్చలు సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. జీవో 111 రద్దుతో హైదరాబాద్‌కు వరదముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కయ్యాయని ఈ రెండు పార్టీల కార్యాలయాలకోసం భూములు కేటాయించుకున్నారు గానీ జర్నలిస్టులకు కేటాయించేందుకు మాత్రం జాగా లేదా అని ప్రశ్నించారు. జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను కేంద్రం తరఫున నిర్వహించేందుకు ప్రధానితో చర్చించాక తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

'పోడు' కేసుల ఘనత కేసీఆర్‌దే..

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



చుంచుపల్లి: తరతరాలుగా పోడు సాగునే నమ్ముకుని జీవనం సాగిస్తున్న గిరిజనులపై కేసులు పెట్టించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎద్దేవా చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో శనివారం నిర్వహించిన పోడురైతు భరోసా యాత్రలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్‌కు ఎన్నికలప్పుడే గిరిజనులు గుర్తొస్తారని, తర్వాత వారిని పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. పోడు రైతులకు దగ్గరుండి పట్టాలిప్పిస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన సీఎం.. నేటికీ దానిని నెరవేర్చలేదన్నారు. నాలుగున్నరేళ్లు గడుస్తున్నా సెంటు పోడు భూమికి కూడా పట్టా ఇవ్వలేదని ధ్వజమెత్తారు. గతంలో జరిగిన పోడు ఘర్షణల్లో అనేకమంది గిరిజనులపై అక్రమ కేసులు నమోదు చేశారని, పోడు పోరులో కొందరు చనిపోయారని గుర్తు చేశారు. వారి కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని, గిరిజనులపై ఉన్న కేసులు ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. 13 లక్షల ఎకరాల పోడు భూముల కోసం 4.14 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని, దాంట్లో 3 లక్షల కుటుంబాలకు 11 లక్షల ఎకరాలు పంపిణీ చేస్తానని గతేడాది డిసెంబర్‌లో సీఎం ప్రకటించారని, కానీ ఇప్పుడు 1.50 లక్షల మందే అర్హులని, సుమారు 4 లక్షల ఎకరాలే ఇస్తామని చెబుతుండటం హాస్యాస్పదమన్నారు.

క్లుప్తంగా

ఉదయనిధి స్టాలిన్ ఫౌండేషన్ ఆస్తుల అటాచ్


న్యూఢిల్లీ: తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కుమారుడు ఉదయనిధి నడిపే ఫౌండేషన్‌కు చెందిన రూ.36 కోట్ల ఆస్తుల్ని అటాచ్ చేసినట్లు ఈడీ తెలిపింది. మనీలాండరింగ్ కేసు విచారణలో భాగంగా ఫౌండేషన్‌కు చెందిన తమిళనాడులోని రూ.36 కోట్ల విలువైన స్థిరాస్తులను, రూ.34.7 లక్షల బ్యాంక్ డిపాజిట్లను ఈనెల 25న అటాచ్ చేసినట్లు వివరించింది. ఈ కేసు దర్యాప్తులో కల్లాల్ గ్రూప్, యూకే కేంద్రంగా పనిచేసే లైకా గ్రూప్ అనుబంధంగా భారత్‌లోని లైకా ప్రొడక్షన్స్, లైకా హోటల్స్‌లో సోదాలు జరిపినట్లు తెలిపింది.

డిగ్రీ పూర్తి చేయడానికి 54 ఏళ్లు

ఒట్టావా: డిగ్రీ అంటే మూడేళ్లు చదువుతారు. బ్యాక్‌ల్యాగ్స్ ఉంటే మహా అయితే మరో ఏడాది అంతే. కానీ కెనడాకు చెందిన ఆర్థర్ రోజ్ అనే వ్యక్తికి డిగ్రీ పూర్తి చేయడానికి ఏకంగా 54 ఏళ్లు పట్టింది. ప్రపంచంలో నత్తనడకన డిగ్రీ పూర్తి చేసిన వ్యక్తిగా రోజ్ రికార్డు సృష్టించాడు. యూనివర్సిటీ ఆఫ్ బ్రిటిష్ కొలంబియాలో 1969లో డిగ్రీలో చేరిన రోజ్ ఎట్టకేలకు తన 71 ఏళ్ల వయసులో డిగ్రీ పట్టా తీసుకున్నారు. ఆర్థర్ రోజ్ కెనడాకు చెందిన నటుడు. డిగ్రీలో చేరిన ఏడాది తర్వాత అతనికి నాటకాల పిచ్చి పట్టుకుంది. అందులో పడిపోయి చదువుని పట్టించుకోలేదు. మధ్యలో కొన్నాళ్లు నటనలో కూడా కోర్సులు చేశారు. అలా జీవితమంతా గడిచిపోయి రిటైర్ అయిపోయాక మళ్లీ చదువుపై ఆసక్తి వచ్చింది. 2016లో యూనివర్సిటీ ఆఫ్ కొలంబియాలో మళ్లీ హిస్టరీ స్టూడెంట్‌గా దూరవిద్య ద్వారా డిగ్రీ పూర్తి చేసి గురువారం పట్టా అందుకున్నారు.

ఉ.కొరియాలో 'కరోనా గోడ'

సియోల్: ఉత్తర కొరియాలోకి కరోనా వైరస్ రాకుండా అడ్డుకోవడానికి అక్కడ కిమ్ ప్రభుత్వం రష్యా, చైనా సరిహద్దుల్లో ఏకంగా ఒక గోడ కట్టింది. చైనా, రష్యా సరిహద్దుల నుంచి వైరస్ దేశంలోకి రాకుండా ఉండాలని 2020 నుంచి కొన్ని వేల కిలోమీటర్ల మేర కంచెల్ని వేసుకుంటూ వస్తోంది. సరిహద్దుల్లో కంచెలు, గోడలు, గార్డ్ శిబిరాలు నిర్మిస్తున్నట్లు ఉపగ్రహ చిత్రాల ద్వారా వెల్లడైంది. కరోనాకి ముందు వరకు దేశానికి ఉత్తరాన ఉన్న ఈ సరిహద్దు ప్రాంతం నుంచే చాలా మంది కిమ్ ప్రభుత్వం అరాచకాలు భరించలేక పారిపోయేవారు. ఆ సరిహద్దు ప్రాంతాన్ని మూసివేస్తూ ఉండడంతో అలా పారిపోయే వారి సంఖ్య కూడా తగ్గుతూ వస్తోంది. 2019లో అలా దక్షిణ కొరియాకి పారిపోయిన వారి సంఖ్య 1,047 ఉంటే గత ఏడాది వారి సంఖ్య 67కి తగ్గిపోయింది. అయితే ఈ గోడ నిర్మాణంతో చైనాతో వాణిజ్య సంబంధాలపై కూడా ప్రభావం పడింది.



కొత్త పార్లమెంటు ఇంద్రభవనాన్ని తలపిస్తోంది. మిర్జాపూర్ కార్పెట్లు, నాగపూర్ టేక్ వుడ్, త్రిపుర వెదురు ఫ్లోరింగ్, రాజస్తాన్ శిల్పకళాకృతులతో మన దేశ ప్రత్యేకత అయిన భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ధగధగలాడిపోతోంది. ఏక్ భారత్ శ్రేష్ఠభారత్ అన్న ప్రధాని మోదీ నినాదం అడుగడుగునా కనిపించేలా వివిధ రాష్ట్రాల్లో పేరు పొందిన సామగ్రితో భవన నిర్మాణం జరిగింది. కలర్స్ ఆఫ్ ఇండియాను తలపించేలా కలర్ ఫుల్ గా ఉన్న పార్లమెంట్ భవన విశేషాలు..

- సాక్షి, నేషనల్ డెస్క్

- పార్లమెంటు భవన నిర్మాణంలో వినియోగించిన ఎరుపు, తెలుపు శాండ్ స్టోన్‌ను రాజస్థాన్‌లోని సర్‌మథుర నుంచి తెచ్చారు. ఢిల్లీలోని ఎర్రకోట, హుమాయూన్ సమాధి ఈ రాతితో చేసిన నిర్మాణాలే.
- భవన నిర్మాణంలో తలుపులు, కిటికీలకు వాడిన టేకు చెక్కని మహారాష్ట్ర నాగపూర్ నుంచి తెప్పించారు.
- రాజస్తాన్ ఉదయపూర్ నుంచి కెషారియా గ్రీన్ స్టోన్, అజ్మీర్ సమీపంలోని లఖ నుంచి రెడ్ గ్రానైట్, అంబాజీ నుంచి తెల్ల పాలరాయిని వాడారు
- పార్లమెంటులో అమర్చిన కళ్లు చెదిరే ఫర్నిచర్‌ను ముంబైలో చేయించారు.
- లోక్‌సభ, రాజ్యసభ ఫాల్స్ సీలింగ్‌లో వాడిన ఉక్కుని కేంద్ర పాలిత ప్రాంతమైన డామన్, దయ్యూ నుంచి ప్రత్యేకంగా తెప్పించారు.
- భవనంలోకి సహజంగా గాలి వెలుతురు వచ్చేలా ఉత్తరప్రదేశ్ లోని నోయిడా, రాజస్థాన్ రాజ్‌నగర్ నుంచి జాలీల రాయిని తెప్పించి వేయించారు
- లోక్‌సభ, రాజ్యసభ చాంబర్‌లలో అశోక చక్రం డిజైన్ ఆకృతి అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. మహారాష్ట్రలోని ఔరంగాబాద్, రాజస్తాన్ జైపూర్ నుంచి ఈ డిజైన్ రూపొందించడానికి కావాల్సిన సామాగ్రిని తీసుకువచ్చారు.
- శిల్ప కళాకృతుల్ని రూపొందించడానికి ఉదయ్‌పూర్ నుంచి వచ్చిన శిల్పులు రేయింబవళ్లు శ్రమించారు.
- అహ్మదాబాద్ ఇత్తడిని వాడారు.
- త్రిపుర రాష్ట్రంలో లభించే అరుదైన వెదురుతో తయారు చేసిన ఫ్లోరింగ్‌పై యూపీలోని మిర్జాపూర్‌లో తయారు చేసిన కార్పెట్లను పరిచారు.
- సనాతన సంప్రదాయాలు ఉట్టిపడేలా, వాస్తు శాస్త్రాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని దేశంలో వివిధ ప్రాంతాల నుంచి తెప్పించిన 5 వేల కళాకృతులైన బొమ్మలు, పెయింటింగ్‌లు, కొన్ని ఫోటోలను ఏర్పాటుచేశారు.

ఇలలో ఇంద్రభవనం

రెండు భవనాలకి ఎంత తేడా..!

1 పాత భవనంలో లోక్‌సభ సభ్యులు 543 మంది రాజ్యసభలో 250 మంది కూర్చొనే సదుపాయం ఉంది. అదే కొత్త భవనంలో సామర్థ్యాన్ని బాగా పెంచారు. లోక్‌సభలో 888 మందికి రాజ్యసభలో 300 మందికి సీట్లు ఏర్పాటు చేశారు.

2 బ్రిటిష్ ఆర్కిటెక్ట్ సర్ ఎడ్విన్ ల్యుటెన్స్, హెర్బర్ట్ బేకర్ పాత భవనం డిజైన్ చేస్తే, కొత్త పార్లమెంటు భవనాన్ని అహ్మదాబాద్‌కు చెందిన హెచ్‌సీపీ డిజైన్ ఆధునికంగా రూపొందించింది. ప్రముఖ ఆర్కిటెక్ట్ బిమల్ పటేల్ పర్యవేక్షణలో డిజైన్ రూపొందించారు.

3 పాత భవనం గుండ్రంగా ఉంటూ 24, 281 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మిస్తే, కొత్త భవనాన్ని త్రిభుజాకారంలో 64,500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించారు.

4 పాత భవనం నిర్మాణం రెండు అంతస్తుల్లో ఉంటే, కొత్తది 4 అంతస్తుల్లో నిర్మించారు.

5 పాత నిర్మాణానికి ఆరేళ్లు పడితే కొత్త భవనాన్ని రెండున్నర ఏళ్లలో నిర్మించారు.

6 1927లో ప్రారంభోత్సవం జరుపుకున్న పాత భవనానికి అప్పట్లోనే రూ.85 లక్షలైతే , కొత్త భవనానికి వెయ్యి కోట్ల వరకు ఖర్చు అయింది.

7 పాత భవనంలో ఉభయ సభల సంయుక్త సమావేశాల కోసం సెంట్రల్ హాలులో నిర్మిస్తే, కొత్త భవనంలో లోక్‌సభ చాంబర్‌నే ఉభయ సభల సభ్యులు ఒకేసారి కూర్చొనేలా ఎక్కువ సీట్లతో సిద్ధంచేశారు.

8 పార్లమెంటు పాత భవనంలో అగ్ని ప్రమాద నిరోధక వ్యవస్థ అత్యంత ఆందోళనకరంగా ఉండేది. కొత్త భవనంలో అత్యంత ఆధునిక వ్యవస్థలన్నీ ఒక ప్రణాళిక ప్రకారం అమర్చారు. అందుబాటులో ఉన్న డిజిటల్ టెక్నాలజీ ఉపయోగించి సీసీటీవీ, ఆడియో వీడియో వ్యవస్థ, ఓటింగ్‌కు బయోమెట్రిక్ వ్యవస్థ, ట్రాన్స్‌లేషన్ వ్యవస్థలు, ప్రోగ్రామబుల్ మైక్రోఫోన్స్, రీసౌండ్‌లు వినిపించకుండా వర్చువల్ సౌండ్ సిస్టమ్ వంటివన్నీ ఏర్పాటు చేశారు. భూకంపాలు వస్తే తట్టుకునే వ్యవస్థ ఏర్పాటు చేశారు. 150 ఏళ్లు చెక్కు చెదరకుండా ఉండేలా భవన నిర్మాణం సాగింది.

దేశ ఎదుగుదలకు దన్నుగా నిలుస్తుంది

న్యూఢిల్లీ: ప్రజాస్వామ్య దేవాలయమైన నూతన పార్లమెంట్ దేశ ఎదుగుదలకు ఊతంగా నిలబడుతుందని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తంచేశారు. నూతన భవంతి ప్రారంభోత్సవం ఆదివారం జరగనున్న నేపథ్యంలో శనివారం ఆయన పలు ట్వీట్లు చేశారు. 'దేశ పురోగమన పథాన్ని ఈ ప్రజాస్వామ్య ఆలయం మరింత పటిష్టపరుస్తుంది. కోట్లాది ప్రజల సాధికారతకు బాటలుపరుస్తుంది. 'నా పార్లమెంట్ నాకు గౌరవం' హ్యాష్‌ట్యాగ్‌తో మీరు ఉద్వేగంతో వ్యక్తీకరించిన అభిప్రాయాలు.. పౌరుల ఆకాంక్షల సాధన దీక్షను నూతన భవనం మరింత నిష్ఠతో కొనసాగిస్తుందన్న స్ఫూర్తిని చాటుతున్నాయి' అని ట్వీట్‌చేశారు. మైపార్లమెంట్‌మైప్రైడ్ హ్యాష్‌ట్యాగ్‌పై ప్రజలు చేసిన పలు ట్వీట్లను మోదీ రీట్వీట్‌చేశారు. కొత్త భవన విశేషాలను క్లుప్తంగా తెలిపే వీడియోను, తమ అభిప్రాయాలతో ప్రజలంతా షేర్ చేయాలని ఈ సందర్భంగా మోదీ మరోసారి కోరారు. ఈ వీడియోను మోదీ శుక్రవారం షేర్‌చేసిన విషయం విదితమే.

రెండేళ్ల చిన్నారికి జీవిత ఖైదు

- ఉ.కొరియాలో అరాచక పరిస్థితులు
- అమెరికా విదేశాంగ శాఖ నివేదిక



వాషింగ్టన్: ఉత్తర కొరియాలోని కిమ్ జోంగ్ ఉన్ ప్రభుత్వం క్రైస్తవులపై ఉక్కుపాదం మోపుతోందని, వారి హక్కులను కాలరాస్తోందని అమెరికా విదేశాంగ శాఖ ఆరోపించింది. పవిత్ర మతగ్రంథమైన బైబిల్‌తో కనిపించిన క్రైస్తవులు మరణ శిక్షను ఎదుర్కొంటున్నారని వెల్లడించింది. పిల్లలతో సహా వారి కుటుంబ సభ్యులకు జీవిత ఖైదు విధిస్తున్నారని తెలియజేసింది. బైబిల్‌తో కనిపించినందుకు, మతపరమైన కార్యకలాపాల్లో పాల్గొన్నందుకు తల్లిదండ్రులతోపాటు వారి రెండేళ్ల బాలుడిని అరెస్టు చేసి, 2009లో జీవిత ఖైదు విధించారని పేర్కొంది. ఈ మేరకు 'అంతర్జాతీయ మత స్వేచ్ఛ-2022' పేరిట తాజాగా ఒక నివేదికను అమెరికా విదేశాంగ శాఖ విడుదల చేసింది. ఇతర మతాలను అనుసరించేవారి పట్ల కిమ్ జోంగ్ ఉన్ ప్రభుత్వం రాక్షసంగా వ్యవహరిస్తోందని ఆరోపించింది. ఇప్పటిదాకా ఇతర మతాలకు చెందిన వారితోపాటు 70,000 మంది క్రైస్తవులను అరెస్ట్ చేసినట్లు నివేదికలో ప్రస్తావించింది. నియంత ప్రభుత్వం ఖైదీలపై మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేసింది. 'కొరియా ఫ్యూచర్' అనే స్వచ్ఛంద సంస్థ 2021 డిసెంబర్‌లో ఓ నివేదిక విడుదల చేసింది. ఉత్తర కొరియాలో మత స్వేచ్ఛను కోరుకొనేవారు తీవ్రస్థాయిలో వేధింపులు ఎదుర్కొంటున్నారని వెల్లడించింది.

సుస్థిర ప్రభుత్వంతో సఫలత సాధ్యం

న్యూఢిల్లీ: ప్రజలు సుస్థిర ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం వల్లే వారికిచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం నెరవేర్చగలిగిందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చి శుక్రవారంతో తొమ్మిదేళ్లు పూర్తయిన సందర్భంగా వచ్చిన అభినందనపై ఆయన స్పందించారు. 'పౌరులు సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం వల్లే ప్రజలకు మేం ఇచ్చిన కీలకమైన హామీల సాధన సాధ్యమైంది. ఈ ట్వీట్ల ద్వారా మీరు చూపించే ఆదరణ ప్రజల కోసం మరింత శ్రమించేందుకు కావాల్సిన స్థైర్యాన్ని నాకు అందిస్తోంది. గత తొమ్మిదేళ్లలో విస్తృతంగా క్షేత్రస్థాయిలో పనిచేశాం. ఈ అమృతకాలంలో మరింత పటిష్ట, సుసంపన్నమైన భారతావనిని ఆవిష్కరిస్తాం. మీ సాటిలేని మద్దతే మా శక్తిసామర్థ్యాలకు ఆధారం' అని మోదీ ట్వీట్‌చేశారు.

నేడే ప్రజాస్వామ్య సౌధం ప్రారంభం

- తెల్లవారుజామున యాగం, పూజలు, ప్రార్థనలతో శ్రీకారం
- హాజరు కానున్న పలువురు ప్రముఖులు, 25 పార్టీల నేతలు
- ప్రారంభోత్సవాన్ని బహిష్కరించిన 20 విపక్షాలు

న్యూఢిల్లీ: దేశ ప్రజలందరికీ గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా అభివర్ణించిన పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ ప్రజాస్వామ్య సౌధాన్ని ఆదివారం ప్రధాని మోదీ లాంఛనంగా ప్రారంభించనున్నారు. షెడ్యూల్ ప్రకారం తెల్లవారుజాము నుంచే యాగం, పూజలు, ప్రార్థనలతో ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టనున్నారు. కేంద్ర మంత్రులు, ఎంపీలు, వివిధ పార్టీల నేతలు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరవుతారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును ఆహ్వానించనందుకు నిరసనగా పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవాన్ని తాము బహిష్కరిస్తున్నట్లు 20 విపక్ష పార్టీలు ఇప్పటికే ప్రకటించారు. ఇదిలా ఉండగా, 25 పార్టీల నాయకులు హాజరు కానున్నట్లు తెలుస్తోంది. ప్రజాస్వామ్య దేవాలయాన్ని నిర్మించుకోవడానికి దేశ ప్రజలంతా ఒక్కటై, చేతులు కలిపిన తీరు అసలు సిసలైన 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందని అధికార వర్గాలు వెల్లడించాయి.

పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

పార్లమెంట్ కొత్త భవనం ప్రారంభోత్సవం నేపథ్యంలో లుటెన్స్ ఢిల్లీ ప్రాంతంలో అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. పార్లమెంట్ చుట్టుపక్కల ఏరియాలను పోలీసుల తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అదనపు బలగాలను మోహరించారు. సీసీటీవీ కెమెరాల ద్వారా నిఘా కొనసాగిస్తున్నారు. సెంట్రల్ ఢిల్లీలో ప్రత్యేకంగా పికెట్లు ఏర్పాటు చేశారు. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ బ్రిజ్‌భూషణ్‌పై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్‌తో కొత్త భవనం వద్ద ధర్నా చేస్తామని మహిళా రెజ్లర్లు ప్రకటించగా, అనుమతి లేదని అధికారులు స్పష్టం చేశారు.

అధీనం మఠం పెద్దలతో మోదీ భేటీ

ప్రధాని మోదీ శనివారం తన నివాసంలో అధీనం మఠం పెద్దలతో సమావేశమయ్యారు. వారు ఆయనకు ఆశీస్సులు అందించారు. సెంగోల్‌తోపాటు కొన్ని బహుమతులు అందజేశారు. అనంతరం మోదీ వారిని సత్కరించారు. పార్లమెంట్ భవన ప్రారంభోత్సవంలో పాల్గొనడానికి అధీనం మఠం పెద్దలు, ప్రతినిధులు తమిళనాడు నుంచి శనివారం ఉదయమే ఢిల్లీకి చేరుకున్నారు.

ప్రతి శకంలో భారత జాతీయవాదానికి తమిళనాడు కేంద్రంగా నిలిచిందని ప్రధాని మోదీ తెలిపారు. దేశ స్వాతంత్య్ర పోరాటంలో తమిళనాడు ప్రజల భాగస్వామ్యానికి తగిన గుర్తింపు దక్కకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత సెంగోల్‌కు గౌరవం దక్కాల్సి ఉండగా, దాన్నొక 'వాకింగ్ స్టిక్'గా ప్రయాగ్‌రాజ్‌లోని ఆనంద్ భవన్‌లో మూలన పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు మన ప్రభుత్వం దాన్ని ఆనంద్ భవన్ నుంచి బయటకు తీసుకువచ్చిందన్నారు. దేశ మహోన్నత సంప్రదాయానికి ప్రతీక అయిన సెంగోల్‌ను పార్లమెంట్ నూతన భవనంలో ప్రతిష్ఠిస్తుండడం సంతోషకరమని ప్రధాని మోదీ చెప్పారు.

హాజరయ్యే పార్టీలు, ఉభయ సభల్లో వాటి ఎంపీల సంఖ్య

ఎన్డీయే పార్టీలు

1. బీజేపీ (394)
2. శివసేన (15)
3. నేషనలిస్టు పీపుల్స్ పార్టీ - మేఘాలయా(2)
4. నేషనలిస్టు డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ(1)
5. సిక్కిం క్రాంతికారీ మోర్చా(1)
6. జననాయక్ జనతా పార్టీ
7. ఏఐఏడీఎంకే(5)
8. ఐఎంకేఎంకే
9. ఏజేఎస్‌యూ(1)
10. ఆర్‌పీఐ-అథవాలే(1)
11. మిజో నేషనల్ ఫ్రంట్(2)
12. తమిళ మానిల కాంగ్రెస్(1)
13. ఐటీఎఫ్‌టీ-త్రిపుర
14. బోడో పీపుల్స్ పార్టీ
15. పీఎంకే(1)
16. మహారాష్ట్రవాదీ గోమంతక్ పార్టీ
17. అప్నా దళ్(2)
18. అస్సాం గణపరిషత్ (1)

నాన్-ఎన్డీయే పార్టీలు

1. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (31)
2. తెలుగుదేశం పార్టీ(4)
3. లోక్ జనశక్తి పార్టీ- రామ్ విలాస్ పాశ్వాన్(1)
4. బిజూ జనతాదళ్(21)
5. బీఎస్పీ(10)

గైర్హాజరయ్యే పార్టీలు

1. కాంగ్రెస్ (81)
2. డీఎంకే (34)
3. శివసేన-యూబీటీ(7)
4. ఆమ్ ఆద్మీ పార్టీ (11)
5. సమాజ్‌వాదీ పార్టీ (6)
6. సీపీఐ (4)
7. జేఎంఎం (2)
8. కేరళ కాంగ్రెస్-మణి(2)
9. విడుదలై చిరుతైగళ్ కట్చీ(1)
10. రాష్ట్రీయ లోక్‌దళ్ (1)
11. తృణమూల్ కాంగ్రెస్ (35)
12. జేడీ-యూ (21)
13. ఎన్సీపీ (9)
14. సీపీఎం (8)
15. ఆర్జేడీ (6)
16. ఐయూఎంఎల్ (4)
17. నేషనల్ కాన్ఫరెన్స్ (3)
18. ఆర్ఎస్పీ (1)
19. ఎండీఎంకే (1)
20. ఎంఐఎం (2)

రేబిస్‌తో ఉన్మాదిగా మారి చంపి తిన్నాడు!

జైపూర్: రాజస్తాన్‌లో ఒళ్లు జలదరించే ఘటన ఒకటి చోటుచేసుకుంది. ఉన్మాదిగా మారిన ఓ వ్యక్తి వృద్ధురాలిని చంపి, ఆమె మాంసం తిన్నాడు. ముంబైలో ఉండే సురేంద్ర ఠాకూర్(24) ఇటీవలే తన సొంత పాలి జిల్లా సెంద్రా పోలీస్ స్టేషన్ పరిధిలోని సరధనా గ్రామానికి వచ్చాడు. పిచ్చిపట్టినట్లు ప్రవర్తిస్తున్న అతడు శుక్రవారం పొలంలో పశువులు మేపుకుంటూ ఉన్న శాంతిదేవి(65)ని బండరాయితో మోది చంపేశాడు. అనంతరం ఆమె మాంసం తిన్నాడు. గమనించిన చుట్టుపక్కల వారు అతడిని అతికష్టమ్మీద పట్టుకుని పోలీసులకు అప్పగించారు. హత్య, నరమాంసభక్షణ నేరం కింద పోలీసులు కేసు పెట్టారు. ఠాకూర్‌ను ఆస్పత్రిలో చేర్పించారు. రేబిస్ వ్యాధి(హైడ్రోఫోబియా) బాధితుల్లో వ్యాధి ముదిరితే చివరి దశలో ఇలాంటి లక్షణాలే కనిపిస్తాయని వైద్యులు తెలిపారు.

లిక్కర్ స్కాంలో సీబీఐ సప్లిమెంటరీ చార్జిషీట్

సాక్షి, న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసులో సీబీఐ వేసిన సప్లిమెంటరీ చార్జిషీట్‌పై శనివారం రౌజ్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంకే నాగ్‌పాల్ విచారించారు. సీబీఐ అభియోగాలు మోపిన మనీష్ సిసోడియా, ఆడిటర్ బుచ్చిబాబు, అర్జున్ పాండే, అమన్‌దీప్‌లకు సమన్లు జారీ చేస్తూ తదుపరి విచారణను జూన్ 2కు వాయిదా వేశారు. ఈ సప్లిమెంటరీ చార్జిషీట్‌లో సౌత్‌గ్రూప్ ప్రస్తావన వచ్చినప్పటికీ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేరు ఎక్కడా ప్రస్తావించలేదు. అయితే మద్యం విధానం రూపకల్పనలో ఆడిటర్ బుచ్చిబాబు కీలక పాత్ర పోషించారని సీబీఐ పేర్కొంది.

'నెహ్రూ వారసత్వం దీపస్తంభం వంటిది'



న్యూఢిల్లీ: మాజీ ప్రధాని నెహ్రూ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఘనంగా నివాళులర్పించారు. నెహ్రూ వారసత్వం దీపస్తంభంలా నిలిచిపోతుందని, భారతదేశ ఆదర్శం, స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలను ప్రకాశింప జేస్తుందని రాహుల్ పేర్కొన్నారు. నెహ్రూ దూరదృష్టి, విలువలు ఎల్లప్పుడూ మనకు మార్గదర్శకాలుగా నిలుస్తాయని ట్వీట్ చేశారు. కాంగ్రెస్ చీఫ్ ఖర్గే, రాహుల్ తదితరులు శనివారం శాంతివన్‌లోని నెహ్రూ స్మారకాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించారు. 'మన మాజీ ప్రధాని నెహ్రూకు వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్నా'అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

నేపాల్ నుంచి భారత్‌కు విద్యుత్ ఎగుమతి

కఠ్మాండు: నేపాల్ నుంచి భారత్‌కు విద్యుత్ ఎగుమతి మొదలైంది. రుతుపవనాల రాకతో ప్రాజెక్టులు నిండి నేపాల్‌లోని జల విద్యుత్ కర్మాగారాలు పూర్తి స్థాయిలో పనిచేస్తున్నాయి. దీంతో, 600 మెగావాట్ల మిగులు కరెంటును శనివారం నుంచి భారత్‌కు విక్రయిస్తున్నామని నేపాల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ప్రతినిధి తెలిపారు. నేపాల్‌లో జలవిద్యుత్ ప్రాజెక్టుల ద్వారానే ఎక్కువగా కరెంటు ఉత్పత్తవుతుంది. డిమాండ్ తక్కువగా ఉండే వేసవి కాలంలో విద్యుదుత్పత్తి ఎక్కువగా ఉంటుంది. డిమాండ్ ఎక్కువగా ఉండే శీతాకాలంలో విద్యుత్ ఉత్పత్తి తగ్గుతుంది. గత ఏడాది జూన్- నవంబర్ మధ్యలో భారత్‌కు విద్యుత్ ఎగుమతి ద్వారా రూ.1,200 కోట్లను ఆర్జించింది. కొన్ని రోజుల క్రితం డిమాండ్ పెరగడంతో భారత్ నుంచి 400 మెగావాట్ల విద్యుత్‌ను నేపాల్ కొనుగోలు చేసింది.

మంచుచరియల కింద సజీవ సమాధి

గిల్గిట్: పాకిస్తాన్‌లో మంచు చరియలు విరిగి పడిన ఘటనలో చిన్నారి సహా 10 మంది సజీవ సమాధి కాగా, మరో 25 మంది గాయపడ్డారు. ఆక్రమిత కశ్మీర్‌లోని కెల్ ప్రాంతంలోని సంచార గిరిజనులు మేకలను మేపుకుంటూ పక్కనే గిల్గిట్-బల్టిస్తాన్ ప్రాంతంలోని ఎస్తోర్‌కు వెళ్లారు. శనివారం తిరిగి వస్తుండగా షౌంటర్ పాస్‌లోని చంబేరి వద్ద వారిపై మంచు చరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో నలుగురు మహిళలు, నాలుగేళ్ల బాలుడు సహా 10 మంది చనిపోయారు. మరో 25 మంది వరకు గాయపడ్డారు. అననుకూల వాతావరణంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అధికారులు తెలిపారు.

కర్ణాటకలో మంత్రివర్గ విస్తరణ

కొత్తగా 24 మంది ప్రమాణ స్వీకారం



బెంగళూరు: కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య శనివారం తన మంత్రివర్గాన్ని విస్తరించారు. మరో 24 మందిని కేబినెట్‌లో చేర్చుకున్నారు. ముగ్గురు కాంగ్రెస్ మహిళా ఎమ్మెల్యేలు ఉండగా, లక్ష్మీ హెబ్బాల్కర్‌కు మాత్రమే స్థానం కల్పించారు. కాంగ్రెస్ టికెట్‌పై తొలిసారిగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైనవారిలో తొమ్మిది మందికి మంత్రి పదవులు దక్కడం విశేషం. నూతన మంత్రులతో రాష్ట్ర గవర్నర్ తావర్‌చంద్ గహ్లోత్ రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయించారు. 24 మంది ప్రమాణ స్వీకారంతో రాష్ట్రంలోని మొత్తం 34 మంత్రి పదవులు భర్తీ అయ్యాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సహా 10 మంది ఈ నెల 20న మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. 8 మంది లింగాయత్‌లకు, ఐదుగురు ఒక్కళిగలకు, 9 మంది ఎస్సీలకు అవకాశం కల్పించారు.

అమెరికాలో దీపావళి సెలవు!

వాషింగ్టన్: వెలుగుల పండుగ అయిన దీపావళి రోజున సెలవుదినంగా ప్రకటించాలంటూ చట్టసభ సభ్యురాలు గ్రేస్ మెంగ్ అమెరికా పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టారు. ఒకవేళ ఈ 'దీపావళి డే ' బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొంది దేశాధ్యక్షుడు సంతకం చేస్తే దేశంలో దీపావళి రోజున 12వ జాతీయ సెలవుదినంగా పాటించనున్నారు. ' విశ్వవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలకు దీపావళి అనేది ఏడాదిలో అత్యంత ముఖ్యమైన రోజుల్లో ఒకటి. ఈ రోజును సెలవుదినంగా ప్రకటిస్తే వారందరు సంతోషంగా పండగ చేసుకునే అవకాశం దక్కుతుంది. సెలవు ఇవ్వడమనేది దేశంలోని సాంస్కృతిక వైవిధ్యానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు దర్పణం పడుతుంది' అని మెంగ్ అన్నారు. 'దీపావళి జరుపుకునే అమెరికన్లకు చెప్పేదొకటే. అమెరికా ప్రభుత్వం మీ ఆకాంక్షను తీరుస్తుంది' అని న్యూయార్క్ అసెంబ్లీలో సభ్యురాలు జెన్నీఫర్ రాజ్‌కుమార్ వ్యాఖ్యానించారు.

రాష్ట్రాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి

- 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్
- ఉమ్మడి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి
- నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ: భారత్‌ను 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుకోవాలని, ఈ లక్ష్య సాధన కోసం ఒక ఉమ్మడి ప్రణాళిక సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఒక బృందంగా కలిసి పనిచేయాలన్నారు. రాష్ట్రాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని పేర్కొన్నారు. శనివారం ఢిల్లీలో 'నీతి ఆయోగ్' ఎనిమిదో గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్ర మంత్రులను ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. ఇక ఉమ్మడి దార్శనికత(విజన్) అవసరమని అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రాంతాల అభివృద్ధికి, సామాజిక మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్రాలు 'గతిశక్తి పోర్టల్'ను ఉపయోగించాలని చెప్పారు. 'వికసిత్ భారత్' సాధనకు సుపరిపాలన కీలకమని వివరించారు.

కీలక అంశాలపై చర్చ

దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే లక్ష్యంగా ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికారత, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, అస్సాం, జార్ఖండ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటు కేంద్ర మంత్రులు అమిత్ షా తదితరులు హాజరయ్యారు. నీతి ఆయోగ్ సమావేశానికి తెలంగాణ, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, తమిళనాడు, బిహార్, రాజస్తాన్ తదితర రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకాలేదు. ఈ భేటీకి 19 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, 6 కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు హాజరయ్యారని నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు.

కొందరు సీఎంల తీరు ప్రజా వ్యతిరేకం: బీజేపీ

నీతి ఆయోగ్ సమావేశానికి కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు కాకపోవడాన్ని బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ తప్పుపట్టారు. వారి నిర్ణయం ప్రజా వ్యతిరేకం, బాధ్యతారహితం అని విమర్శించారు. దేశ అభివృద్ధికి రోడ్డు మ్యాప్ రూపొందించడంలో నీతి ఆయోగ్ పాత్ర కీలకమని గుర్తుచేశారు. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు గైర్హాజరయ్యారని ఆక్షేపించారు. 100 కీలక అంశాలపై చర్చించే గవర్నింగ్ కౌన్సిల్ భేటీకి ముఖ్యమంత్రులు రాకపోవడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. దీనివల్ల వారు తమ రాష్ట్రాల వాణిని వినిపించే అవకాశం కోల్పోయారని తెలిపారు. ప్రధాని మోదీని ఇంకెంత కాలం ద్వేషిస్తారని రవిశంకర్ ప్రసాద్ ప్రశ్నించారు. మోదీని ద్వేషించడానికి ఇంకా చాలా అవకాశాలు వస్తాయని, మరి ప్రజలకెందుకు అన్యాయం చేస్తున్నారని నిలదీశారు.

సాక్షి హైదరాబాద్

ఆదివారం । 28 । మే । 2023

మొదటి వారంలో వార్డు కార్యాలయాలు

సాక్షి, సిటీబ్యూరో: ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించే వార్డు కార్యాలయాలు జూన్ మొదటి వారంలో ప్రారంభం కానున్నట్లు మునిసిపల్ పరిపాలనశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అర్వింద్‌కుమార్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. మంత్రి కేటీఆర్ ఆదేశాల కనుగుణంగా జీహెచ్ఎంసీలోని 150 వార్డుల్లోనూ వార్డు కార్యాలయాలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

పాలిటెక్నిక్ కళాశాలకు ఎన్‌బీఏ గుర్తింపు

రామంతాపూర్: నగరంలోని రామంతాపూర్ ప్రభుత్వ జవహర్‌లాల్ నెహ్రూ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించే ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ మూడేళ్ల ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సులకు ప్రతిష్టాత్మకమైన నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడేషన్ గుర్తింపు లభించిందని ప్రిన్సిపాల్ వినయ్ కుమార్ తెలిపారు.

ఉష్ణోగ్రత

గరిష్టం	కనిష్టం
39.1°	28.4°

న్యూస్‌రీల్

'డ్రగ్స్'పై అవగాహనకు రాష్ట్ర స్థాయి పోటీలు

ఎంట్రీలకు గడువు జూన్ 15

సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్-న్యూ) అధికారులు యువతలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించడానికి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీటిలో యువతనే భాగస్వాములను చేయాలని నిర్ణయించారు. వచ్చే నెల 26న అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినం నేపథ్యంలోనే రాష్ట్ర స్థాయిలో వీటిని నిర్వహిస్తున్నట్లు అధికారులు శనివారం ప్రకటించారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి 15 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్న వాళ్లు అర్హులు. 'మాదక ద్రవ్యాలు సమాజంపై వాటి దుష్ప్రభావం' అనే అంశంలో పోస్టర్, షార్ట్ వీడియో తయారీ, పాట, కవిత రాయాలని పేర్కొన్నారు. వీడియో నిడివి మూడు నిమిషాలు మించరాదని స్పష్టం చేశారు. ఇతర వివరాల కోసం 9652394751. ఎంట్రీలను వచ్చే నెల 15లోపు పంపాలని అధికారులు స్పష్టం చేశారు.

ఎయిర్‌పోర్టులో విదేశీ కరెన్సీ పట్టివేత



శంషాబాద్: అక్రమంగా తీసుకెళుతున్న విదేశీ కరెన్సీ శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అధికారులు పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.. శనివారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయం నుంచి జీన్ అల్‌నేసా ఖమర్ ఐదీన్ (62) ప్రయాణికురాలి షార్జాకు వెళ్లేందుకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంది. సీఐఎస్ఎఫ్ అధికారులు చేపట్టిన తనిఖీల్లో ఆమె చేతి సంచిలో రూ.44,480 విలువ కలిగిన యూఏఈ ధిరామ్‌లు బయటపడ్డాయి. భారత కరెన్సీలో వీటి విలువ రూ.9.67 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్‌సీఎస్‌సీ సెక్రటరీ జనరల్‌గా రమేష్



రమేష్ కాజాకు పుష్పగుచ్ఛం అందిస్తున్న కృష్ణ యెదుల

రాయదుర్గం: సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) కొత్త సెక్రటరీ జనరల్‌గా రమేష్ కాజా నియమితులయ్యారు. ఇప్పటి వరకు సెక్రటరీ జనరల్‌గా ఉన్న కృష్ణ యెదుల స్థానంలో రమేష్ కాజా నియామకానికి ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం ఆమోద ముద్ర వేసింది. కొత్త సెక్రటరీ జనరల్‌ను గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమిషనరేట్‌లో శనివారం ఎస్‌సీఎస్‌సీ చైర్మన్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, మాజీ సెక్రటరీ జనరల్ కృష్ణ యెదుల, పోలీసు బృందం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ అవినాష్ మహంతి, ట్రాఫిక్ జాయింట్ సీపీ నారాయణ నాయక్ పాల్గొన్నారు.

అత్యవసర వైద్యంపై అవగాహన పెరగాలి: మంత్రి తలసాని

సాక్షి, సిటీబ్యూరో: ఆపద సమయాల్లో ఆదుకునేందుకు అత్యవసర వైద్య సహాయంపై అందరిలోనూ అవగాహన పెరగాల్సి ఉందని మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ అన్నారు. సొసైటీ ఫర్ ఎమర్జెన్సీ మెడిసిన్ ఇండియా (సెమీ), ఆధ్వర్యంలో వరల్డ్ ఎమర్జెన్సీ మెడిసిన్ డేని పురస్కరించుకుని శనివారం నెక్లెస్ రోడ్‌లో సైక్లథాన్, మారథాన్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ.. క్లిష్టమైన సమయాల్లో అత్యంత నైపుణ్యం, అంకితభావం కలిగిన అత్యవసర వైద్యసేవల అవసరం పెరుగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో సెమీ అధ్యక్షులు డాక్టర్ సుధాకర్ రెడ్డి, జాతీయ అధ్యక్షుడు డాక్టర్ శరవణ కుమార్, హైదరాబాద్ సైక్లింగ్ క్లబ్, హైదరాబాద్ రన్నర్స్ క్లబ్ సభ్యులతో పాటుగా పలు ఆసుపత్రులకు చెందిన వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



యోగానందం!



యోగా మహోత్సవంలో తమిళిసై, కిషన్‌రెడ్డి, కె.లక్ష్మణ్, ఈటల రాజేందర్ తదితరులు

యోగా మహోత్సవానికి హాజరైన జనం

పేరిణి నృత్య ప్రదర్శన



యోగా సాధనలో చిన్నారులు

యోగా చేస్తున్న శ్రీలీల, విశ్వక్‌సేన్ పుల్లెల గోపీచంద్



జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని 25 రోజుల కౌంట్ డౌన్ సందర్భంగా శనివారం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో కేంద్ర ఆయూష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో యోగా మహోత్సవ్ నిర్వహించారు. గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, సర్బానంద సోనోవాల్, భూపేందర్ యాదవ్, మహేంద్ర భాయ్ కాళుభాయ్, బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, సినీ తారలు విశ్వక్ సేన్, శ్రీలీల తదితరులు పాల్గొన్నారు.

– ఫొటోలు: సాక్షి ఫొటోగ్రాఫర్లు

ఎస్సార్‌డీపీ దారిలో

- నగరంలో ప్రయాణ వేగం పెరిగింది
- ప్రజలకు వ్యయం తగ్గింది
- వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి పథకం పనులు భేష్

దశాబ్ది ఉత్సవాల వేళ బల్దియా సరికొత్త ప్రచారం

సాక్షి, సిటీబ్యూరో: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆయా ప్రభుత్వ విభాగాలు సాధించిన ప్రగతి, చేపట్టిన పనుల గురించి విస్తృతంగా ప్రచారం చేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో జీహెచ్ఎంసీలోని వివిధ విభాగాలు తాము సాధించిన ఘనత గురించి ప్రచారానికి సిద్ధమవుతున్నాయి. అందులో భాగంగా ప్రాజెక్ట్స్ విభాగం వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి పథకం (ఎస్సార్‌డీపీ) కింద చేపట్టిన పనులు, వాటివల్ల ప్రజలకు కలిగిన ప్రయోజనాల గురించి బ్రోచర్‌ను రూపొందించింది. అందులోని వివరాల మేరకు..

రవాణాసదుపాయం అంటే కేవలం ప్రయాణమే కాదు.. అది ప్రజల భద్రత, ఆరోగ్యం, జీవన నాణ్యతపై కూడా ప్రభావం చూపిస్తుందనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఎస్సార్‌డీపీ ద్వారా పలు ఫ్లైఓవర్లు, ఇతరత్రా మార్గాలు నిర్మించింది. రోజురోజుకూ పెరుగుతున్న నగరజనాభాను, వాహనాలను పరిగణనలోకి తీసుకొని రోడ్లు గ్రిడ్‌లాక్ అయ్యే పరిస్థితిని నివారించేందుకు 2041 నాటికి నగర జనాభాను అంచనా వేసి ఈ పథకాన్ని చేపట్టింది.

5 కారిడార్ల ద్వారా 15 లక్షల వాహనాలు..

పూర్తయిన పనుల్లో 5 ప్రధాన కారిడార్ల ద్వారానే నిత్యం 15 లక్షల వాహనాలు (పీసీయూ) ప్రయాణిస్తున్నాయి. ఆ కారిడార్లు.. వాటి దూరం.. ప్రయాణిస్తున్న వాహనాలు(పీసీయూ) ఇలా ఉన్నాయి.

- జేఎన్‌టీయూ- గచ్చిబౌలి కారిడార్: రాజీవ్‌గాంధీ చౌక్, అయ్యప్పసొసైటీ, మైండ్‌స్పేస్, బయోడైవర్సిటీ జంక్షన్లు. దూరం 12.10 కి.మీ.లు. పీసీయూ 2.50 లక్షలు.



- పంజగుట్ట- కేబీఆర్ పార్క్- మాదాపూర్ కారిడార్: రోడ్‌నెంబర్ 45 ఫ్లైఓవర్, దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జి, పంజగుట్ట స్టీల్‌బ్రిడ్జి. 14.10 కి.మీ.లు. పీసీయూ 5 లక్షలు.
- ఉప్పల్- ఎయిర్‌పోర్టు కారిడార్: నాగోల్ ఫ్లైఓవర్, కామినేని ఫ్లై ఓవర్, ఎల్‌బీనగర్ జంక్షన్, బైరామల్‌గూడ ఫ్లై ఓవర్, ఒవైసీ హాస్పిటల్ జంక్షన్, చాంద్రాయణగుట్ట ఫ్లై ఓవర్. 31 కి.మీ. పీసీయూ 2 లక్షలు.
- లక్డీకాపూల్-గచ్చిబౌలి (ఓఆర్ఆర్ కారిడార్: ఓయూకాలనీ ఫ్లై ఓవర్, బయో డైవర్సిటీ జంక్షన్, శిల్పా లేఔట్ ఫ్లైఓవర్. 31 కి.మీ.లు. పీసీయూ 3.50 లక్షలు.
- గచ్చిబౌలి (ఓఆర్ఆర్-మియాపూర్ కారిడార్: 13.30 కి.మీ.లు. పీసీయూ 2 లక్షలు.

నగర రవాణా చిత్రం..

- నగరంలోని వివిధ ప్రాంతాలను కలుపుతూ 4500 కి.మీ.ల రోడ్లున్నాయి. ఇందులో 1500 కి.మీ.ల పరిధిలోనే 75 శాతం వాహనాలు ప్రయాణిస్తున్నాయి.

దాదాపు రూ. 26వేల కోట్ల అంచనా వ్యయంతో దిగువ పనుల్ని ప్రతిపాదించింది.

పనులు	దూరం
స్కైవేలు (7)	135 కి.మీ.
మేజర్ కారిడార్లు (11)	166కి.మీ.
మేజర్ రోడ్లు (68)	348 కి.మీ.
ఇతరత్రా రోడ్లు	1400 కి.మీ.
గ్రేడ్ సెపరేటర్లు (54)	--

వీటిలో ఇప్పటి వరకు రూ. 3248.53 కోట్లతో 35 ఫ్లైఓవర్లు, ఆర్‌ఓబీలు, ఆర్‌యూబీలు పూర్తయ్యాయి. నిర్మాణంలో అధునాతన సాంకేతికతను వాడారు.

జీహెచ్ఎంసీతోపాటు ఇతర ప్రభుత్వ విభాగాలు మరో 13 పనులు చేస్తున్నాయి.వాటి అంచనా వ్యయం రూ.3515. 33 కోట్లు.

- నగర జనాభా 1.15 కోట్లు కాగా 42 శాతం మంది ప్రజారవాణా వినియోగించుకుంటుండగా, 48.3 శాతం ప్రైవేటు వాహనాల ద్వారా, మిగతా జనం రైళ్లు, ఆటోల వంటివాటిద్వారా ప్రయాణంసాగిస్తున్నారు. నగరంలో టూ వీలర్లు తగ్గుతూ కార్లు పెరుగుతుండటంతో రోడ్లు సరిపోవడం లేవు.
- హెచ్ఎండీఏ పరిధిలో సగటు ట్రిప్ దూరం 13.25 కి.మీ.ల కంటే ఎక్కువగా ఉంది.
- ఎస్సార్‌డీపీ పనులు చేపట్టక ముందు గంటకు సగటున 14.16 కి.మీ.ల ప్రయాణం సాగగా, ఇప్పటి వరకు జరిగిన పనులతో 16.34 కి.మీ.కు పెరిగింది.
- 2014లో 44.71 లక్షల వాహనాలుండగా, ప్రస్తుతం 77.65 లక్షలకు పెరిగాయి.
- ఎస్సార్‌డీపీ వల్ల ఎన్నో ప్రయోజనాలు కలిగాయి. అన్ని వాహనాల అన్ని ట్రిప్పులను పరిగణనలోకి తీసుకుంటే రోజుకు 1.76 కోట్ల గంటల సమయం ఆదా అవుతుంది. ప్రజలకు ఏటా రూ. (313 రోజులకు) రూ.29,056 కోట్లు ఆదా అవుతుందని తలసరి ఆదాయం తదితర లెక్కలతో పోల్చి చూపారు.
- వివిధ మార్గాల్లో ఫ్లై ఓవర్లతో నగర రూపురేఖలే మారిపోగా, కేబుల్ బ్రిడ్జితో దుర్గంచెరువు పర్యాటక ప్రాంతంగా మారింది.

ట్రూప్ బజార్‌లో అగ్ని ప్రమాదం

- ఎల్ఈడీ లైట్‌హౌజ్ గోదాంలో మంటలు
- రూ.50 లక్షలకు పైగా ఆస్తి నష్టం

సుల్తాన్‌బజార్: ఎల్ఈడీ లైట్ హౌజ్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. దాదాపు రూ.50 లక్షలకు పైగా ఆస్తినష్టం వాటిల్లింది. శనివారం సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ట్రూప్‌బజార్ ఎలక్ట్రికల్ మార్కెట్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన సునీల్ అనే వ్యక్తికి కోఠి ట్రూప్ బజార్‌లోని ఫిర్దాస్ మాల్‌లో ఎల్ఈడీ లైట్‌హౌజ్ షోరూం ఉంది. ఫిర్దాస్ మాల్‌లోని 2వ అంతస్తులో ఎల్ఈడీ లైట్లతో పాటు జూమర్స్‌ను నిల్వ ఉంచాడు. శనివారం మధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి దట్టమైన పొగలు వ్యాపించడంతో స్థానిక వ్యాపారులు పోలీసులకు సమాచారం అందించారు. గౌలిగూడ ఫైర్‌స్టేషన్ సిబ్బంది వచ్చి దాదాపు 5 గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.



మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

భయభ్రాంతులకు గురైన వ్యాపారులు.

కోఠి ట్రూప్‌బజార్ ఎలక్ట్రానిక్ మార్కెట్‌లో దట్టమైన పొగలతో అగ్నిప్రమాదం సంభవించడంతో చుట్టుపక్కల ఉన్న వ్యాపారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. దుకాణాలు మూసివేసి వెళ్లిపోయారు. 3వ అంతస్తులో పనివాళ్లు మంటల్లో చిక్కుకున్నారని వదంతులు రావడంతో అగ్నిమాపక సిబ్బంది ఓ మహిళను రిస్క్‌చేసి కిందకు దింపారు. దాదాపు 5 గంటల పాటు ట్రూప్‌బజార్ మార్కెట్‌లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఎట్టకేలకు 3 ఫైర్ ఇంజిన్లతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకురావడంతో వ్యాపారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

ల్యాప్‌టాప్ ప్యాకింగ్ సంస్థలో..

మణికొండ: గండిపేటలోని ఓ ల్యాప్ ట్యాప్ ప్యాకింగ్ సంస్థలో శనివారం మధ్యాహ్నం మంటలు చెలరేగాయి. అందులో పని చేస్తున్న 50 మంది ఉద్యోగులు పరుగులు తీసి ప్రాణాలను దక్కించుకున్నారు. మూడో అంతస్తు యూజ్‌డ్ యెట్ న్యూ డాట్ కామ్ సంస్థలో మంటలు చెలరేగాయి. పాత ల్యాప్‌టాప్‌లను సర్వీసింగ్ చేసి తిరిగి పనిచేసేలా ఇందులో తీర్చిదిద్దుతారని స్థానికులు తెలిపారు. అదే భవనం మొదటి అంతస్తులో ఉన్న కోకాపేట యూనియన్ బ్యాంక్‌కు మంటలు పాకకుండా అగ్నిమాపక సిబ్బంది శ్రమించి చర్యలు తీసుకున్నారు. మంటలను అదుపులోకి తెచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది, అధికారులు సాయంత్రం వరకు శ్రమించారు. భవనం నాలుగో అంతస్తులో ల్యాప్‌టాప్‌ల ప్యాకింగ్ పరిశ్రమ ఉండటంతో చెలరేగిన మంటలను అదుపు చేయటం కష్టతరంగా మారింది. భవనానికి ఎలాంటి అగ్నిమాపక అనుమతులు లేవని, ఇలాంటి భవనాల్లో అలాంటి సంస్థలను నిర్వహించటం చట్ట వ్యతిరేకమని, ఆవిషయంలో చర్యలు తీసుకుంటామని అగ్నిమాపంక అధికారులు వివరించారు. ప్రమాదంలో వేల సంఖ్యలో ల్యాప్‌టాప్‌లు అగ్నికి ఆహుతై ఉంటాయని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

ఫేక్ ఐటీ గ్యాంగ్

సినీ ఫక్కీలో చోరీ

ఐటీ అధికారుల పేరుతో హల్‌చల్

- కిలో 700 గ్రాముల బంగారం తస్కరణ
- సికింద్రాబాద్ పాట్ మార్కెట్‌లో ఘటన
- పరిచయస్తుల పనేనని పోలీసుల అనుమానం
- 5 ప్రత్యేక బృందాలతో నిందితుల కోసం గాలింపు



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డీసీపీ చందనా దీప్తి

రాంగోపాల్‌పేట: హీరో సూర్య నటించిన 'గ్యాంగ్' సినిమా తరహాలో కొందరు దుండగులు ఐటీ అధికారులమంటూ కిలో 700 గ్రాముల బంగారాన్ని తస్కరించిన ఘటన శనివారం మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన రేవస్ మధుకర్ స్థానికంగా సిద్ధివినాయక జ్యువెలర్స్ పేరుతో దుకాణంతో పాటు పాట్ మార్కెట్‌లోని నవ్‌కార్ కాంప్లెక్స్‌లోని 4వ అంతస్తులో బంగారు నగలు మెల్టింగ్ కార్ఖానా నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం 11.30 గంటల సమయంలో అయిదుగురు గుర్తు తెలియని వ్యక్తులు పాట్ మార్కెట్‌లోని కార్ఖానాకు తాము ఐటీ అధికారులమంటూ వచ్చి గుర్తింపు కార్డులు చూపించారు. కార్ఖానాలో ఉన్న బంగారం వివరాలు కావాలని కోరారు. దీంతో వర్కర్లు అక్కడే ఉన్న కిలో 700 గ్రాముల బంగారం బిస్కెట్లను చూపించారు. దీంతో వారు ఆ బంగారాన్ని తీసుకున్నారు. తమ యజమానితో ఫోన్‌లో మాట్లాడాలని పని చేసే వాళ్లు చెప్పినా వినకుండా వారి ఫోన్లను లాక్కున్నారు. బంగారం బిస్కెట్లు తీసుకున్న నిందితులు గది బయటకు వచ్చి గడియపెట్టి ఉడాయించారు. అనుమానం వచ్చిన వర్కర్లు గదిలోంచి కేకలు వేయడంతో పక్కన ఉన్న వాళ్లు వచ్చి గడియ తీశారు. అనంతరం విషయం యజమానికి తెలియజేయడంతో ఆయన బావమరిది వికాస్ కేదేకర్ మార్కెట్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు, ఏసీపీ రమేష్, డీసీపీ చందనా దీప్తి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. వికాస్ కేదేకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.



దొంగతనం జరిగిన భవనం

అంతా 5 నిమిషాల్లోనే..

ఘటనా స్థలంలోని సీసీ ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నామని, నిందితుల కోసం 5 ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టామని డీసీపీ చందన దీప్తి చెప్పారు. నిందితులు అయిదుగురు నడుచుకుంటూ వచ్చి చోరీ చేశారని, షాపులో పనిచేసే వ్యక్తులు పెద్దగా చదువుకోకపోవడంతో గుర్తింపు కార్డులు పరిశీలించలేదని ఆమె చెప్పారు. ఒక్కో బిస్కెట్ 100 గ్రాములు ఉంటుందని మొత్తం 17 బంగారు బిస్కెట్లు తీసుకుని వెళ్లారని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఆమె చెప్పారు. నిందితులు ఉదయం 11.30 గంటలకు పాట్ మార్కెట్ నవ్‌కార్ కాంప్లెక్స్‌లోని 4వ అంతస్తుకు వచ్చారు. బయట నుంచి నడుచుకుంటూ పైకి వెళ్లిన నిందితులు కార్ఖానాలో పని చేసే నిందితులను బెదిరించి బంగారు బిస్కెట్లను తీసుకుని 5 నిమిషాల్లో బయటకు వచ్చారని ఆమె చెప్పారు.

తెలిసినవారి పనేనా?

పాట్ మార్కెట్‌లో వందల సంఖ్యలో బంగారు దుకాణాలు, నగలు తయారు చేసే కార్ఖానాలు, హోల్‌సేల్ వ్యాపారులు ఉంటారు. చిన్నచిన్న మడిగెల్లో కోట్ల రూపాయల వ్యాపారాలు నడుస్తుంటాయి. గత కొద్ది నెలల క్రితమే మహారాష్ట్రకు చెందిన రేవస్ మధుకర్ అనే వ్యక్తి ఇక్కడ బంగారు నగలు కరిగించే కార్ఖానా ఏర్పాటు చేశారు. ఇందులో నలుగురు వ్యక్తులు పనిచేస్తుండగా ఒకరు కర్ణాటక, మిగతా వాళ్లు మహారాష్ట్రకు చెందిన వ్యక్తులు ఉన్నారు. గజిబిజిగా ఉండే ఈ ప్రాంతంలో ఇదే కార్ఖానాను ఎన్నుకుని దొంగతనానికి పాల్పడటం.. తెలిసిన వారి పనే అయి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. షాపు యజమాని కూడా మూడు రోజుల నుంచి మహారాష్ట్రలో బంధువుల వివాహానికి వెళుతూ ఆయన బావమరిది వికాస్‌కు షాపును అప్పగించాడు. దుండగులు హిందీ భాష మాట్లాడుతుండటంతో ఇది తెలిసిన వారే స్కెచ్ వేసి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.



సీసీ కెమెరాలో నిందితులు

అదుపులో పనివాళ్లు

దుకాణంలో పని చేసే నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారణ చేపట్టారు. వీరి ఫోన్ల సంభాషణలపై ఆరా తీస్తున్నారు. నిందితులు ఎలా వచ్చారు? ఎక్కడి నుంచి వచ్చారు? ఎలా వెళ్లారు? తెలుసుకునేందుకు సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నట్లు మహంకాళి ఏసీపీ రమేష్, ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు.

భారత్‌గౌరవ్ ఐదవ రైలు షురూ

సాక్షి, సిటీబ్యూరో: సికింద్రాబాద్ నుంచి భారత్ గౌరవ్ ఐదవ రైలు శనివారం ప్రారంభమైంది. దక్షిణమధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ కేఆర్‌కే రెడ్డి ఈ రైలును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన యాత్రికుల ప్రయాణికులకు ఆన్‌బోర్డ్ క్యాటరింగ్ సౌకర్యాలను పరిశీలించారు. టూర్ ప్యాకేజీ వివరాలను, ప్రయాణికుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఐఆర్‌సీటీసీ జనరల్ మేనేజర్ పి.రాజ్‌కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి దేశంలోని తూర్పు – ఉత్తర భాగంలో ఉన్న పురాతన, చారిత్రాత్మక ప్రదేశాలను సందర్శించేందుకు ఈ రైలు అవకాశాన్ని కల్పించనుంది. సికింద్రాబాద్‌తో పాటు కాజీపేట, ఖమ్మం, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట తదితర స్టేషన్‌లలో హాల్టింగ్ ఉంది. 8 రాత్రులు/9 పగళ్ల వ్యవధిలో పూరీ, కోణార్క్, గయ, వారణాసి, అయోధ్య, ప్రయాగ్‌రాజ్ వంటి ముఖ్యమైన ఆధ్యాత్మిక ప్రదేశాలను సందర్శించవచ్చు.

'ఎన్టీఆర్' పుస్తకావిష్కరణ

బంజారాహిల్స్: సీనియర్ పాత్రికేయులు కె.రామచంద్రమూర్తి రచించిన 'ఎన్టీఆర్ రాజకీయ జీవిత చిత్రం–అసలు కథ ఇంగ్లీష్–తెలుగు పుస్తకాలను విశ్రాంత న్యాయమూర్తులు జస్టిస్ చలమేశ్వర్, జస్టిస్ సుదర్శన్‌రెడ్డిలు ఆవిష్కరించారు. జూబ్లీహిల్స్‌లోని దస్పల్లా హోటల్లో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో మొదట ఆంగ్ల పుస్తకాన్ని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఆవిష్కరించగా తెలుగులో రాసిన పుస్తకాన్ని జస్టిస్ చలమేశ్వర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమెస్కో పబ్లిషర్స్ నిర్వాహకులు విజయ్ కుమార్, ఎమెస్కో పబ్లిషర్స్ ఎడిటర్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రొఫెసర్ హరగోపాల్, కాంగ్రెస్ సీనియర్ నేత కేవీపీ రామచంద్రరావు, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం తదితరులు పాల్గొన్నారు.



'ఎన్టీఆర్' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జస్టిస్ చలమేశ్వర్, జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు

ప్రజల చెంతకే పౌర సేవలు

అందుబాటులోకి వార్డు కార్యాలయాలు

పౌర సేవలను ప్రజల ముంగిట్లోకి తీసుకొచ్చేందుకు ప్రతి డివిజన్‌కు ఓ వార్డు కార్యాలయం ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటి వరకు ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే సర్కిల్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేది. సమయాభావం, దూరాభారం ప్రజలను ఇబ్బందులకు గురి చేసేది. చిన్న సమస్యకు అంతదూరం వెళ్లాల్సిన పరిస్థితులు ప్రజలను అక్కడిదాకా చేరకుండానే వెనక్కి మళ్లేలా చేసేది. ఇప్పుడు ఆ పరిస్థితి రాకుండా ప్రజల మధ్యలోనే వార్డు కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నారు.


వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

బంజారాహిల్స్: ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలో ఆరు డివిజన్లలో ఆరు వార్డు కార్యాలయాలు ఏర్పాటవుతున్నాయి. ప్రజలు ఇక నుంచి తమ సమస్యలను దగ్గరలోనే ఉన్న అధికారుల చెంతకు తీసుకెళ్లవచ్చు.

వార్డు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (డబ్ల్యూఏవో)...

ప్రతి వార్డు కార్యాలయంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ (ఏఎంసీ) వార్డు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తారు. అలాగే వార్డు ఇంజినీర్, వార్డు టౌన్ ప్లానర్, వార్డు ఎంటమాలజిస్ట్, వార్డు శానిటరీ జవాన్, వార్డు కమ్యూనిటీ ఆర్గనైజర్, వార్డు బయోడైవర్సిటీ సూపర్‌వైజర్, వార్డు అసిస్టెంట్ ఇక్కడ అందుబాటులో ఉంటారు. సమస్యలను ఆపరేటర్ కమ్ రిసెప్షనిస్ట్ స్వీకరిస్తారు.

- జలమండలికి సంబంధించిన ఫిర్యాదులను వార్డు అసిస్టెంట్ స్వీకరిస్తారు. అలాగే విద్యుత్‌కు సంబంధించిన సమస్యలుంటే లైన్‌మెన్, లైన్ ఇన్‌స్పెక్టర్ స్వీకరిస్తారు. ఫిర్యాదును స్వీకరించగానే సదరు పౌరుడికి రిసెప్షనిస్ట్ అకనాలడ్జ్‌మెంట్ ఇస్తారు. ఈ వార్డు ఆఫీస్ స్టాఫ్‌ను వార్డు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పర్యవేక్షిస్తారు. ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కాకపోతే సంబంధిత అధికారులను కలిసి విన్నవించుకోవచ్చు.

వార్డు కార్యాలయాలివే...

- **బంజారాహిల్స్:** బంజారాహిల్స్ రోడ్ నెం. 12లోని జీహెచ్‌ఎంసీ సిటీ మేనేజర్స్ శిక్షణా సంస్థ కార్యాలయం, డబ్ల్యూఏవో సాయి శ్రీనివాస్
- **వెంకటేశ్వర కాలనీ:** బంజారాహిల్స్ రోడ్ నెం .7లోని మీసేవా కార్యాలయంలో ఉన్న వార్డు కార్యాలయం, డబ్ల్యూఏవో ఉప్పలయ్య
- **సోమాజిగూడ:** ఎంఎస్ మక్తాలోని కమ్యూనిటీ హాల్ డబ్ల్యూఏవో సూర్యనారాయణ మూర్తి
- **ఖైరతాబాద్:** ఖైరతాబాద్ బడా గణేష్ వెనుక ఉన్న శ్రీనివాసనగర్ సామాజిక భవనం, డబ్ల్యూఏవో గోపి
- **జూబ్లీహిల్స్:** జూబ్లీహిల్స్ క్లబ్ ఎదురుగా ఉన్న జీహెచ్‌ఎంసీ కార్యాలయం: డబ్ల్యూఏవో సంజయ్ సింగ్

గడప వద్దకే సేవలు



ప్రజల వద్దకే పాలన అనే రీతిలో ప్రతి డివిజన్‌లో వార్డు కార్యాలయాలు ఏర్పాటవుతున్నాయి. సంబంధిత అధికారులు కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఇక్కడి ఉద్యోగుల విధి విధానాలు తెలియజేసేందుకు శనివారం బంజారాహిల్స్‌లోని సీఎంటీసీలో ఉద్యోగులందరికీ సమావేశాలు నిర్వహించి సూచనలు ఇచ్చాము. ఫిర్యాదుదారు రాగానే వారి సమస్యను ఎలా స్వీకరించాలి, పరిష్కారం దిశలో ఏం చేయాలో తెలియజేశాము. ప్రజలు తమ సమస్యలను ముందుగా రిసెప్షనిస్ట్ దృష్టికి తీసుకెళ్లాలి. వారు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. సంబంధిత అధికారికి పంపిస్తారు. సాధ్యమైనంత త్వరగా సమస్య పరిష్కారమయ్యే దిశలో సంబంధిత శాఖల అధికారులు కృషి చేస్తారు. ఇప్పటి వరకు సర్కిల్ కార్యాలయాలకు రావాలంటే దూరాభారం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది. ఇప్పుడు అలా కాకుండా తమ మధ్యలోనే నడిచే వెళ్లేంత దూరంలో వార్డు కార్యాలయంలో అధికారులు అందుబాటులో ఉంటారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అంతే కాదు ఒకే గొడుగు కింద జీహెచ్‌ఎంసీ, జలమండలి, ఎలక్ట్రిసిటీ సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. పార్కులకు సంబంధించిన సమస్యలుంటే కూడా ఇక్కడ అందుబాటులో ఉండే యూబీడీ అధికారులను సంప్రదించవచ్చు.

– రజినీకాంత్‌రెడ్డి, డీఎంసీ జూబ్లీహిల్స్

క్లుప్తంగా...

నేడు సేవా కార్యక్రమాలు

శ్రీనగర్‌కాలనీ: తెలుగువారి ఆత్మగౌరవానికి వన్నెతెచ్చిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని, ఆయన శతజయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు రైజ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్, బీజేపీ సీనియర్ నాయకురాలు డాక్టర్ పద్మ వీరపనేని అన్నారు. శనివారం ఆమె శ్రీనగర్‌కాలనీలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... నటుడిగా, ముఖ్యమంత్రిగా తెలుగు ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అన్నదాన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలతో పాటు పలు సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు.

బీసీ జనగణనను సత్వరమే చేపట్టాలి

లిబర్టీ: బీసీ జనగణన కోసం కేంద్ర ప్రభుత్వంపై అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు ఒత్తిడి పెంచాలని బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుంద్రు కుమారస్వామి విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్న 34 జాతీయ, ప్రాంతీయ పార్టీల నాయకులకు లేఖలు రాయనున్నట్లు వెల్లడించారు. శనివారం దళ్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... బీసీ జన గణపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోకుండా తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని, బీసీల పట్ల చిన్న చూపు చూస్తోందని ఆరోపించారు. సమావేశంలో నేతలు నవ్య, సాయి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

బంజారాహిల్స్: పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి కింద వచ్చే డబ్బులు వైద్య ఖర్చుల కోసం ఎంతగానో ఉపయోగపడతాయని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఏడు మందికి సీఎంఆర్‌ఎఫ్ కింద మంజూరైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఫిలింనగర్‌లోని భగతసింగ్ కాలనీకి చెందిన కె. శ్రీనివాసులుకు రూ. 31 వేలు, ఉదయ్‌నగర్‌కు చెందిన చిప్ప వినోద్‌కుమార్‌కు రూ. 20 వేలు, ఉదయ్‌నగర్‌కు చెందిన నఫీసా బేగంకు రూ. 16 వేలు, ఎంఎస్ మక్తాకు చెందిన అబ్దుల్ తాలీబ్‌కు రూ. 30 వేలు, ఎర్రమంజిల్‌కు చెందిన అంకాల మాధవికి రూ. 52 వేలు, గాంధీపుర బస్తీకి చెందిన గోనెల లక్ష్మీనారాయణకు రూ. 40 వేలు, బంజారాహిల్స్ రోడ్ నెం. 12కు చెందిన నవ్వాడ శోభారాణికి రూ. 60 వేల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య ఖర్చుల కోసం ఆర్థికంగా ఇబ్బంది పడేవారికి సీఎంఆర్‌ఎఫ్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పరుగు


పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేస్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది

ఖైరతాబాద్: హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ 16వ వార్షికోత్సవంలో శనివారం ఖైరతాబాద్ సర్కిల్‌లో మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ్ షెహర్ కార్యక్రమంలో భాగంగా జీహెచ్‌ఎంసీ ఖైరతాబాద్ సర్కిల్ సిబ్బందితో కలిసి రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సురక్షితమైన పరుగు, సురక్షితమైన పర్యావరణానికి కృషి చేయాలంటూ ప్రతిజ్ఞ చేశారు. జలవిహార్, లుంబినీ పార్క్ మీదుగా రన్‌ను నిర్వహించారు. రన్‌లో 150 మంది రన్నర్లు పాల్గొన్నారు. హైదరాబాద్ రన్నర్స్‌తో పాటు జీహెచ్‌ఎంసి సిబ్బంది ఖైరతాబాద్ సర్కిల్‌లో ఏఎంఓహెచ్, ఎస్‌ఎఫ్‌ఏలు, శానిటేషన్ సిబ్బంది రన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

కమల్‌షా జీవితం స్ఫూర్తిదాయకం

– లోక్ సభ సభ్యులు శశిధరూర్



సాక్షి, సిటీబ్యూరో: ప్రముఖ డయాలసిస్ కంపెనీ నెఫ్రోప్లస్ సహ వ్యవస్థాపకులు కమల్‌షా జీవితం స్ఫూర్తిదాయకమని లోక్ సభ సభ్యులు శశిధరూర్ అన్నారు. కమల్‌షా జీవిత కథ ఆధారంగా రూపుదిద్దుకున్న 'సిల్వర్ లైనింగ్-ఓవర్‌కమింగ్ అడ్వర్సిటీ టు బిల్డ్ నెఫ్రోప్లస్ ఇండియాస్ లార్జెస్ట్ డయాలసిస్ ప్రొవైడర్' పుస్తకాన్ని నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిడ్నీ ఫెయిల్యూర్ సమస్యను 21ఏళ్ల వయసులోనే ఎదుర్కొన్న కమల్‌షా దాన్ని అధిగమిచడం మాత్రమే కాకుండా అలాంటి సమస్యల నుంచి బయటపడడానికి ఎంతో మందికి మార్గదర్శిగా ఎదగడం గొప్ప విషయమన్నారు. ఆయన జీవనయానాన్ని పుస్తకంగా తీసుకురావడం ఎంతో మందికి ఉపయోగపడగలదన్నారు. ఈ కార్యక్రమంలో నెఫ్రోప్లస్ సహ వ్యవస్థాపకులు కమల్‌షా మాట్లాడుతూ తాను ఎదుర్కొన్న అనుభవాల్ని పంచుకున్నారు. కార్యక్రమంలో ప్రముఖ గాయని ఉషా ఉతప్‌తో పాటు పుస్తక రచయిత ఆర్ గోపాల కృష్ణన్ తదితర ప్రముఖుల పాల్గొన్నారు.

విలువలతో కూడిన సాహిత్యాన్ని అందించిన కేతు విశ్వనాథరెడ్డి



- అంబేడ్కర్ వర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ ప్రొ.వి.ఎస్ ప్రసాద్
- వర్సిటీలో ఘనంగా నివాళి

బంజారాహిల్స్: తెలుగు సాహిత్యానికి ఆచార్య కేతు చేసిన సేవలు ఎనలేనివని అంబేడ్కర్ వర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ ప్రొ.వి.ఎస్ ప్రసాద్ అన్నారు. ఆయన తన రచనల్లో ప్రజలు వాడే భాషకు ప్రాధాన్యం ఇచ్చి...విలువలతో కూడిన సాహిత్యాన్ని అందించారని కొనియాడారు. డా.బి.ఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో శనివారం కేతు విశ్వనాథరెడ్డి సంతాప సభ నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ప్రసాద్ మాట్లాడుతూ వాడుక బాషనే తన రచనా శైలిగా ఎంచుకున్నారని, తెలుగు సాహిత్యం ఉన్నంత వరకు కేతు గుర్తుండిపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.సీతారామారావు మాట్లాడతూ కేతు విశ్వనాథరెడ్డి విశ్వవిద్యాలయానికి, తెలుగు శాఖకు తెలుగు సాహిత్యానికి అందించిన సేవలను విశ్వవిద్యాలయం ఎప్పుడూ గుర్తుంచుకుంటుందని తెలిపారు. విశ్వవిద్యాలయ అకడమిక్ డైరెక్టర్ ప్రొ.ఘంటా చక్రపాణి మాట్లాడుతూ ఆచార్య కేతుతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. విశ్వవిద్యాలయ పురోగతిలో కేతు పాత్ర గణనీయంగా ఉందని రానున్న రోజుల్లో ఆయన పేరున అకడమిక్ బ్లాక్‌లో ఓ సమావేశానికి మందిరానికి ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దీనికి వీసీ ఆచార్య కె.సీతారామరావు అంగీకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి ఆచార్య.ఎస్.వి సత్యనారాయణ మాట్లాడుతూ ఆచార్య కేతు గొప్ప పరిపాలనాదక్షుడు, నిరాడంబరుడు అని పేర్కొన్నారు. సాహిత్యకారుడు ఎస్.వేణుగోపాల్ మాట్లాడుతూ ఆచార్య కేతు చూపిన బాటలో ముందుకు వెళ్తూ...ఆయన ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత సాహిత్య కారులపైన ఉందని పేర్కొన్నారు. పాత్రికేయుడు ఖదీర్‌బాబు మాట్లాడుతూ ఆచార్య కేతు బహుముఖ ప్రజ్ఞాశాలి అని, తెలుగు సాహిత్యం అనే అడవిలో ఆచార్య కేతు మహావృక్షంగా అభివర్ణించారు. కార్యక్రమంలో రచయిత్రి కుప్పిలి పద్మ, రిజిస్ట్రార్ డా.ఏ.వి.ఆర్.ఎస్.రెడ్డి, సికా డైరెక్టర్ ప్రొ.మధుసూదన్ రెడ్డి తదితరులు ప్రసంగించారు. సంతాప సభను తెలుగు శాఖ అధ్యక్షులు డా.ఎస్.రజని నిర్వహించగా అన్ని విభాగాల అధిపతులు, డైరెక్టర్స్, డీన్స్, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఆచార్య కేతు చిత్ర పటానికి పుష్పాంజలితో ఘనంగా నివాళులు అర్పించారు.

182 మంది జలమండలి ఉద్యోగులకు పదోన్నతి

సాక్షి, సిటీబ్యూరో: జలమండలిలోని పలు విభాగాల్లో వివిధ హోదాల్లో పనిచేస్తున్న 182 మంది ఉద్యోగులకు పదోన్నతి లభించింది. విద్యార్హతలను బట్టి.. 179 మంది జనరల్ పర్పస్ ఎంప్లాయి (జీపీఈ)లకు స్పెషల్ పర్పస్ ఎంప్లాయి (ఎస్పీఈ)గా, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ (జేటీవో) గా పనిచేస్తున్న ముగ్గురికి అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్లు (ఏటీవో) లుగా పదోన్నతి కల్పించారు. శనివారం ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎండీ దానకిశోర్ తో పాటు వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ అధ్యక్షుడు రాంబాబు యాదవ్‌లు వారికి నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దానకిశోర్ మాట్లాడుతూ వాటర్ బోర్డులో ఉద్యోగం చేయడం సవాలుతో కూడిందన్నారు. పదోన్నతులు పొందిన వారంతా.. బోర్డుకు ఎలాంటి మచ్చ రాకుండా పని చేయాలని సూచించారు. యూనియన్ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, సీజీఎంలు మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, వినోద్ భార్గవ, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు అక్తర్, లక్ష్మీ నారాయణ, జనరల్ సెక్రటరీ జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.10 కోట్ల విరాళం ఇస్తామని.. రూ.30 లక్షలతో పరార్

బంజారాహిల్స్: రూరల్ డెవలప్‌మెంట్ హెల్త్ సొసైటీ ట్రస్ట్‌కు రూ.10 కోట్ల విరాళం ఇస్తామని, ఇందుకోసం రూ.15 లక్షలు కమీషన్ ఇవ్వాలంటూ ఒప్పందం చేసుకున్న నిందితులు బాధితుడికి సమాచారం లేకుండానే డబ్బుతో ఉడాయించిన ఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....గుంటూరు జిల్లా సత్తెనపల్లి గ్రామానికి చెందిన నిజాంపట్నం అమరేంద్ర(47) అనే ఆర్‌ఎంపీ డాక్టర్‌ను ఈ నెల 25వ తేదీన భరత్‌రెడ్డి, నాగరాజు అనే ఇద్దరు వ్యక్తులు కలిశారు. తనకు చెందిన రూరల్ డెవలప్‌మెంట్ హెల్త్‌సొసైటీ ట్రస్ట్‌కు రూ.10 కోట్లు ఇచ్చే నిమిత్తం మాట్లాడేందుకు బంజారాహిల్స్‌లోని పార్క్‌హయత్ హోటల్ రూమ్ నెం .422లో భరత్‌రెడ్డి మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ మీటింగ్‌కు భరత్‌రెడ్డి, నాగరాజు, సంతోష్ అనే ముగ్గురు హాజరై సంప్రదింపుల అనంతరం రూ.10 కోట్లు విరాళం ఇప్పిస్తే రూ.15 లక్షలు కమీషన్ ఇవ్వాలంటూ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మేరకు పార్క్‌హయత్ హోటల్‌లోని ఓ లాకర్‌లో అమరేంద్ర నుంచి తీసుకున్న రూ.15 లక్షలు, తమ వద్ద ఉన్న రూ.15 లక్షలు మొత్తం రూ. 30 లక్షలను భద్రపరిచారు. ఈ లాకర్ ఓపెన్ కావాలంటే సీక్రెట్ కోడ్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నారు. ఈ నెల 26వ తేదీన భరత్‌రెడ్డి, నాగరాజులకు బాధితుడు ఫోన్ చేయగా అందుబాటులోకి రాలేదు. ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసి ఉన్నాయి. అనుమానం వచ్చిన అమరేంద్ర హోటల్ యాజమాన్యం సహకారంతో లాకర్‌ను తెరవగా అందులో ఉంచిన రూ.30 లక్షలు కనిపించలేదు. సీక్రెట్ కోడ్‌లో అమరేంద్ర రెండు నెంబర్లు, నిందితుడు భరత్‌రెడ్డి రెండు నెంబర్లు ఉండే విధంగా ఒప్పందం చేసుకోగా అమరేంద్ర దృష్టి మరల్చి నిందితుడు నాలుగు నెంబర్లు తనవే పెట్టుకొని తెలియకుండా ఈ డబ్బును కాజేసినట్లుగా గుర్తించారు. ఈ మేరకు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు భరత్‌రెడ్డి, నాగరాజులపై ఐపీసీ సెక్షన్ 420, 379 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కల్గిస్తున్న వ్యాపారులపై కేసు

బంజారాహిల్స్: ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తూ ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న చిరు వ్యాపారులపై బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శ్రీనగర్ కాలనీకి చెందిన హఫీజ్‌ఖాన్, వీరాబాబు, దీపక్, రమేష్‌లపై కేసు నమోదైంది కొంత కాలంగా వీరు ఫుట్‌పాత్‌లపై అక్రమంగా వ్యాపారాలు చేస్తూ ఇటు పాదచారులకు, అటు వాహనదారులకు అడ్డంకులు కలిగిస్తున్నట్లుగా పోలీసులకు సమాచారం అందింది. బంజారాహిల్స్ ట్రాఫిక్ ఎస్ఐ రాకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు చేసి వీరి సామాగ్రిని సీజ్ చేసి పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఐపీసీ సెక్షన్ 341, 285 కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జూబ్లీహిల్స్ దొంగ దొరికాడు


నిందితుడు రాజేష్ యాదవ్

బంజారాహిల్స్: గర్భిణి మెడపై కత్తి పెట్టి రూ.10 లక్షలు చోరీ చేసిన ఘటనలో నిందితుడిని జూబ్లీహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నెం. 58లో నివసించే ప్రముఖ వ్యాపారి ఎస్.ఎస్.ఎన్.రాజు ఇంట్లోకి ఈ నెల 12వ తేదీ తెల్లవారుజామున ఓ యువకుడు ప్రవేశించి ఆయన కూతురు నవ్య బెడ్రూంలోకి వెళ్లి ఆమె మెడపై కత్తి పెట్టి రూ. 25 లక్షలు డిమాండ్ చేశాడు. గదిలోకి వచ్చిన ఆమె తల్లి లీలను కూడా బెదిరించాడు. తన భర్తకు ఫోన్ చేసిన బాధితురాలు రూ. 8 లక్షలు తెప్పించి ఇంట్లో ఉన్న రూ. 2 లక్షలు కలిపి మొత్తం రూ. 10 లక్షలు నిందితుడికి ఇవ్వడంతో పాటు తన సెల్‌ఫోన్ నుంచి క్యాబ్ బుక్ చేయడంతో అతడు అక్కడి నుంచి పరారయ్యాడు. కేవలం సెల్‌ఫోన్ ఆధారాలు మాత్రమే ఉండగా నిందితుడి కోసం పోలీసులు సాంకేతికతను వినియోగించారు. అదే రోజు మధ్యాహ్నం షాద్‌నగర్‌కు వెళ్లిన నిందితుడు తన కదలకలను పోలీసులు గుర్తుపట్టకుండా ఉండేందుకు నాలుగైదు గంటలు అక్కడే గడిపి తిరిగి క్యాబ్ బుక్ చేసుకొని సికింద్రాబాద్‌లోని రెజిమెంటల్ బజార్‌లో ఉన్న తన ఇంటికి వచ్చాడు. ఆ తెల్లవారే దొంగిలించిన డబ్బులో నుంచి రూ. 2.50 లక్షలు వెచ్చించి రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ కొనుగోలు చేశాడు. జల్సాలకు అలవాటుపడ్డ నిందితుడు శుక్రవారం ఉదయం శామీర్‌పేట్‌లోని ఓ ఫామ్ హౌజ్‌లో స్నేహితులకు విందు ఇస్తున్నట్లుగా సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని అదుపులోకి తీసుకున్నారు. విచారించగా నిందితుడు రెజిమెంటల్ బజార్‌లో నివసించే మోతిరాం రాజేష్ యాదవ్ (27)గా తేలింది. తన ఇంట్లో అప్పులతో పాటు తన జల్సాలకు డబ్బుల కోసమే ఈ దొంగతనానికి పాల్పడినట్లుగా పోలీసుల విచారణలో ఒప్పుకొన్నట్లు సమాచారం. నిందితుడి నుంచి మరింత సమాచారాన్ని రాబడుతున్నారు. చోరీ చేసిన సొత్తును రికవరీ చేసే ప్రయత్నంలో పోలీసులు ఉన్నారు. నిందితుడు జూబ్లీహిల్స్‌లోని ఏదైనా ఓ ఇంట్లోకి దూరి రూ. 25 లక్షలు ఎత్తుకెళ్లాలనే పథకంతో రోడ్ నెం 52లో తిరుగుతుండగా ప్రతి ఇంటి ప్రహరీ గోడ ఎత్తుగా ఉండటంతో లోపలికి దూకడం కష్టతరమైంది. ఒక్క ఎస్ఎస్ఎన్ రాజు నివాస ప్రహరీ మాత్రమే చిన్నగా ఉండటంతో ఆ ఇంటిని ఎంపిక చేసుకొని పక్కా ప్రణాళికతో ఇంట్లోకి దూరినట్లుగా పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

బంజారాహిల్స్: యూసుఫ్‌గూడ జానకమ్మ తోటలో ఓ మహిళ అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాలివీ... బేగంపేటలో నివసించే కవిత(35) తరచూ యూసుఫ్‌గూడ కల్లు కంపౌండ్‌లో కల్లు తాగడానికి వచ్చేది. ఆమెకు మూర్ఛవ్యాధి కూడా ఉంది. కల్లు తాగిన అనంతరం జానకమ్మ తోటలోకి వచ్చిన ఆమె అక్కడే మూర్ఛవచ్చి పడిపోయి మృతి చెందినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. ఆమె భర్త బేగంపేట పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్‌గా అరెస్ట్ అయి ప్రస్తుతం జైలులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 25వ తేదీన కవిత ఇంట్లో నుంచి బయటికి రాగా తన సోదరి కనిపించడం లేదంటూ సరిత బేగంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అక్కడి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి గాలిస్తుండగానే జానకమ్మ తోటలో విగతజీవిగా కనిపించింది. ఆమె ఒంటిపై ఎలాంటి గాయాలు లేవని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఎండ వేడిమికి తోడు మూర్ఛవ్యాధితో మృతి చెంది ఉంటుందని భావిస్తున్నారు. జూబ్లీహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మూడు రోజుల క్రితం యాచకురాలు...

జానకమ్మ తోట మృతదేహాలకు నిలయంగా మారుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్మానుష్యంగా ఉండే ఈ ప్రాంతంలో మహిళలు విగతజీవులుగా మారుతున్నారు. మూడు రోజుల క్రితం ఓ యాచకురాలు కుళ్లిపోయి దీన స్థితిలో కనిపించింది. పోస్టుమార్టంలో ఎలాంటి గాయాలు లేవని వైద్యులు వెల్లడించారు. అయితే ఈ కేసును కూడా అనుమానాస్పద మృతిగా పోలీసులు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సంకేత్‌కుమార్‌కు మంత్రి సన్మానం


సంకేత్‌కుమార్‌ను సన్మానిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

బంజారాహిల్స్: పిల్లలు తమ తల్లిదండ్రులకు పేరు తెచ్చేలా వారి పనితీరు ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సూచించారు. ఉద్యానశాఖ ఉప సంచాలకులు ప్రేమ్‌సింగ్ నాయక్, సవిత దంపతులు కుమారులు సంకేత్ కుమార్ సివిల్స్‌లో 35వ ర్యాంకు సాధించిన నేపథ్యంలో బంజారాహిల్స్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో తన కార్యాలయంలో శనివారం ఆయన సంకేత్‌ను సన్మానించారు. మాతృభూమి గర్వపడేలా పని చేయాలని ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పేదల పట్ల జాలి కరుణ చూపాలన్నారు.

మైనర్‌కు వాహనమిస్తే యజమానికే శిక్ష


అవగాహన కల్పిస్తున్న టీటీఐ ఏసీపీ శంకర్‌రాజు

బేగంపేట టీటీఐ ఏసీపీ శంకర్‌రాజు

బంజారాహిల్స్: మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే చట్ట ప్రకారం సంరక్షకుడు, లేదా వాహన యజమానికి శిక్ష తప్పదని బేగంపేట టీటీఐ ఏసీపీ శంకర్‌రాజు హెచ్చరించారు. రోడ్డు భద్రత ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన సోమాజిగూడలోని ఆర్.కె.ఎస్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మైనర్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్‌రూట్, సిగ్నల్ జంప్‌లతో జరిగిన ప్రమాదాలను ఆయన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలియజేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా యువత దూసుకుపోతున్నారని దీని వల్ల ప్రమాదాల బారినపడుతున్నారిన ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వంద మంది సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు. సంస్థ హెచ్‌ఆర్ వి.మురళి, రవి మంత్రి, దేవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంబురాలు ఘనంగా నిర్వహించాలి


మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు రోహిణ్‌రెడ్డి

- ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ సమావేశం
- తెలంగాణను కాంగ్రెస్ ఇస్తే.. దాన్ని టీఆర్‌ఎస్ హైజాక్ చేసింది
- ఏఐసీసీ కార్యదర్శి నదీమ్ జావీద్

సాక్షి, సిటీబ్యూరో/బంజారాహిల్స్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఏఐసీసీ కార్యదర్శి నదీమ్ జావీద్ పిలుపునిచ్చారు. శనివారం ఖైరతాబాద్ కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కళను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్‌దే అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అగ్రస్థానంలో ఉండి దశాబ్దాల వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందన్నారు. ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిణ్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేస్తే టీఆర్‌ఎస్ (ప్రస్తుతం బీఆర్‌ఎస్) హైజాక్ చేసిందని దుయ్యమట్టారు. కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిన విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయడంలో వెనుకబడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్ది వేడుకల నేపథ్యంలో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని జూన్ 2న ప్రతి డివిజన్‌లో భారీ ఎత్తున సంబరాలు నిర్వహించాలని, ఏఐసీసీ అధినేత్రి సోనియా గాంధీ చిత్రపటాలకు పాలాభిషేకం చేయాలన్నారు. నగరంలో సుమారు 15 వేల మందితో ర్యాలీ, మార్గమధ్యలో మరవీరుల స్థూపం, బాబు జగ్జీవన్‌రామ్, జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహాలకు నివాళులు అర్పించి గాంధీభవన్ చేరుకునేలా రోడ్ మ్యాప్ రూపొందించినట్లు తెలిపారు. గాంధీ భవన్‌లో భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో జెండాలు ఎగురవేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ పాల్గొన్నారు.

చిరుధాన్యాల ఆవశ్యకతపై అవగాహన


అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఖైరతాబాద్: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నడుస్తున్న హోంసైన్స్ కళాశాలలో మిల్లెట్ ప్రాసెసింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. సైఫాబాద్‌లోని హోంసైన్స్ కళాశాలలో 270 మంది విద్యార్థులు, 30 మంది ఉపాధ్యాయులతోపాటు ప్రజలకు చిరుధాన్యాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. కమ్యూనిటీ సైన్స్ డీన్ డి.రత్నకుమారి, బి.అనిలకుమారి హాజరై చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరించారు. చిరుధాన్యాలతో తయారు చేసిన వివిధ ఉత్పత్తులను ప్రదర్శించారు.

మహిళల గ్రాండ్‌ప్రి చెస్ టోర్నీ: హారికకు నాలుగో స్థానం



భారత గ్రాండ్‌మాస్టర్ ద్రోణవల్లి హారిక మహిళల గ్రాండ్‌ప్రి చెస్ టోర్నీలో నాలుగో స్థానం సంపాదించింది. సైప్రస్‌లో శనివారం ముగిసిన ఈ టోర్నీలో నిర్ణీత 11 రౌండ్ల తర్వాత హారిక, పొలీనా షువలోవా (రష్యా), తాన్ జాంగి (చైనా) 6.5 పాయింట్లతో సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచారు. మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా ర్యాంకింగ్‌ను వర్గీకరించగా... షువలోవాకు రెండో ర్యాంక్, తాన్ జంగికి మూడో ర్యాంక్, హారికకు నాలుగో ర్యాంక్ ఖరారయ్యాయి. దినారా (జర్మనీ) 7 పాయింట్లతో విజేతగా నిలిచింది. నిర్ణీత నాలుగు గ్రాండ్‌ప్రి సిరీస్ టోర్నీల తర్వాత టాప్-2లో నిలిచిన కాటరీనా లాగ్నో (రష్యా; 325 పాయింట్లు), అలెక్సాండ్రా గోర్యాచ్‌కినా (రష్యా; 318.5 పాయింట్లు) 2023-2024 క్యాండిడేట్ చెస్ టోర్నీకి అర్హత సాధించారు.

ఫైనల్లో ప్రణయ్

సెమీస్‌లో సింధు పరాజయం



కౌలాలంపూర్: మలేసియా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత నంబర్ వన్ హెచ్‌ఎస్ ప్రణయ్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. శనివారం జరిగిన పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో ప్రణయ్ తొలి గేమ్‌లో 19-17తో ఆధిక్యంలో ఉన్న దశలో అతని ప్రత్యర్థి క్రిస్టియన్ అడినాటా (ఇండోనేసియా) గాయం కారణంగా వైదొలిగాడు. దాంతో ప్రణయ్‌ను విజేతగా ప్రకటించారు. నేడు జరిగే ఫైనల్లో వెంగ్ హాంగ్ యాంగ్ (చైనా)తో ప్రణయ్ తలపడతాడు. మరోవైపు మహిళల సింగిల్స్‌లో భారత స్టార్ పీవీ సింధుకు నిరాశ ఎదురైంది. సెమీఫైనల్లో సింధు 14-21, 17-21తో గ్రెగోరియా మరిస్కా టున్‌జుంగ్ (ఇండోనేసియా) చేతిలో ఓడిపోయింది. సెమీస్‌లో ఓడిన సింధుకు 6,090 డాలర్ల (రూ. 5 లక్షలు) ప్రైజ్‌మనీతోపాటు 6,420 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

మళ్లీ ఓడిన భారత్



లండన్: అంతర్జాతీయ హాకీ సమాఖ్య పురుషుల ప్రొ లీగ్ టోర్నీలో భారత జట్టుకు మరో ఓటమి ఎదురైంది. యూరోప్ అంచె లీగ్‌లో భాగంగా బ్రిటన్ జట్టుతో శనివారం జరిగిన మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సింగ్ నాయకత్వంలోని టీమిండియా 2-4 గోల్స్ తేడాతో ఓడిపోయింది. శుక్రవారం బెల్జియంతో జరిగిన మ్యాచ్‌లోనూ భారత్ పరాజయం పాలైన సంగతి తెలిసిందే. బ్రిటన్‌తో జరిగిన పోరులో భారత్ తరఫున నమోదైన రెండు గోల్స్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ (14వ, 43వ ని.లో) సాధించాడు. బ్రిటన్ తరఫున టిమోతీ నర్స్ (7వ ని.లో), థామస్ (32వ ని.లో), లీ మార్టన్ (34వ ని.లో), నికోలస్ (54వ ని.లో) ఒక్కో గోల్ చేశారు. మొత్తం తొమ్మిది జట్లు పాల్గొంటున్న ఈ లీగ్‌లో 10 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న భారత్ 19 పాయింట్లతో రెండో స్థానంలో... బ్రిటన్ 22 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాయి. యూరోప్ అంచెలో భారత్ మరో ఆరు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది.

‘ఫైనల్’ ధమాకా!

ఈ ఐపీఎల్‌కు ఎవరు శుభం కార్డు వేస్తారో ఈ రాత్రే తెలుతుంది. ఈ సీజన్‌కు శ్రీకారం చుట్టిన జట్ల మధ్యే ఫైనల్ మ్యాచ్ జరుగనుండటం ఆసక్తికరం. డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటాన్స్ ‘డబుల్ ధమాకా’కు సన్నద్ధం కాగా... నాలుగుసార్లు చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ ‘ఫైవ్ స్టార్’ ముంబై సరసన నిలవాలని ఆశిస్తోంది. రెండూ మేటి జట్లే! ఈ సీజన్ ఆసాంతం గట్టి పోరాటాలే చేశాయి. ఓపెనర్ల మెరుపులే ఇరు జట్లను శాసిస్తున్నాయి. మరి ఈ ఫైనల్లో ఎవరి మెరుపులు విజయాన్నిస్తాయో ఈ ‘సూపర్ సండే’ రోజు చూసేయండి.

నేడు గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య ఐపీఎల్ తుదిపోరు

- టైటిల్ బరిలో టాప్-2 జట్లు
- గిల్ జోరుపైనే టైటాన్స్ ఆశలు
- సమష్టి ప్రదర్శనపై ధోని బృందం దృష్టి
- రాత్రి గం. 7:30 నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో సినిమాలో ప్రత్యక్ష ప్రసారం



అహ్మదాబాద్: తొలి క్వాలిఫయర్ చూశాం కదా... మళ్లీ చూద్దాం ‘ఫైనల్’గా! ఎందుకంటే ఆ మ్యాచ్ ఆడిన చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే), గుజరాత్ టైటాన్స్ మధ్యే టైటిల్ పోరు జరుగుతోంది. బ్యాటింగ్, బౌలింగ్ ఇలా ఆల్‌రౌండ్ సమతూకంతో ఉన్న జట్ల మధ్యే అమీతుమీ జరగనుండటం... టాపార్డర్‌లో హిట్టర్లుండటంతో నేడు నరేంద్ర మోదీ స్టేడియంలో పరుగుల విందు ఖాయం. టైటాన్స్ తమ సొంతగడ్డపై టైటిల్ నిలబెట్టుకునేందుకు తహతహలాడుతోంది. శుబ్‌మన్ గిల్ సంచలన శతకాలు, బౌలర్ల వెన్నుదన్ను జట్టును మరో మెట్టుపై నిలబెడుతోంది. అలాగని సూపర్ కింగ్స్‌ను తక్కువ చేయలేం. కీలకమైన మ్యాచ్‌ల్లో ధోని మార్క్ సారథ్యం జట్టుకు అదనపు ‘ఇంపాక్ట్’ అయ్యింది. ఈ నేపథ్యంలో ఫైనల్ ఫైనలే! ఎవరూ తగ్గేదేలే!

ధోని అనుభవం గెలిపిస్తుందా?

ధోని... ధోని... ఇప్పుడంతా ఇదే ఫీవర్. వచ్చే సీజన్ ఆడేది లేనిది ఇప్పుడైతే చెప్పలేదు కానీ. ట్రోఫీ గెలిస్తే మాత్రం విజయంతో నిష్క్రమించే అవకాశాలైతే ఉన్నాయి. అందుకేనేమో ఇర్ఫాన్ పఠాన్‌లాంటి గుజరాతీలు సైతం దిగ్గజ కెప్టెన్ ఉన్న సూపర్ కింగ్సే గెలవాలని మనసారా కోరుకుంటున్నారు. రుతురాజ్ గైక్వాడ్, డెవాన్ కాన్వేల శుభారంభమిస్తే... దీనికి అజింక్య రహానే, శివమ్ దూబే మెరుపులు తోడయితే చెన్నై భారీస్కోరుకు ఢోకానే ఉండదు. డెత్ ఓవర్లను కాచుకునేందుకు మొయిన్ అలీ, అంబటి రాయుడు, రవీంద్ర జడేజా ఉండనే ఉన్నారు. బౌలింగ్‌లో తీక్షణ, పతిరణ తుషార్ దేశ్‌పాండే, దీపక్ చహర్‌లు ధోని నమ్మకాన్ని నిలబెడుతున్నారు. ధోనికిది 11వ ఐపీఎల్ ఫైనల్. (చెన్నై తరఫున పదోది) అయితే చెన్నైకిది మింగుడు పడని వేదిక అహ్మదాబాద్. ఇక్కడ ఆడిన మూడుసార్లూ చెన్నై ఓడిపోయింది. ఇదొక్కటే జట్టుకు మైనస్!

అచ్చొచ్చే సొంతగడ్డపై...

ప్లే ఆఫ్స్‌లో గుజరాత్... చెన్నైతో వెనుకబడినప్పటికీ రెండో క్వాలిఫయర్‌లో ఐదుసార్లు చాంపియన్ ముంబైని మట్టికరిపించింది. శుబ్‌మన్ గిలే జట్టు బలం. ఈ సీజన్‌లో మూడు సెంచరీలతో జోరుమీదున్నాడు. కలిసొచ్చే అహ్మదాబాద్ వేదికపై మళ్లీ చెలరేగినా ఆశ్చర్యమైతే లేదు. ఎందుకంటే ఇక్కడే గుజరాత్ తొమ్మిదింట ఆరు మ్యాచుల్లో గెలిచింది. సాయి సుదర్శన్, కెప్టెన్ హార్దిక్ పాండ్యా, మిల్లర్‌లతో బ్యాటింగ్ ఆర్డర్ పటిష్ఠంగా ఉంటే... షమీ (28 వికెట్లు), రషీద్ ఖాన్ (27 వికెట్లు), మోహిత్ శర్మ (24 వికెట్లు)లతో బౌలింగ్ దళం కూడా దీటుగా ఉంది. పర్పుల్ క్యాప్ రేసులో ఈ ముగ్గురే ఉన్నారు.

9 ఇప్పటి వరకు జరిగిన 15 ఐపీఎల్ ఫైనల్స్‌లో తొమ్మిదిసార్లు తొలుత బ్యాటింగ్ చేసిన జట్టు విజేతగా నిలిచింది. ఆరుసార్లు ఛేజింగ్ చేసిన జట్టు చాంపియన్‌గా అవతరించింది.

3 నేటి ఫైనల్లో గుజరాత్ టైటాన్స్ గెలిస్తే చెన్నై సూపర్ కింగ్స్ (2010, 2011), ముంబై ఇండియన్స్ (2019, 2020) జట్ల తర్వాత వరుసగా రెండేళ్లు ఐపీఎల్ టైటిల్ సాధించిన మూడో జట్టుగా గుర్తింపు పొందుతుంది.

0 ఇప్పటి వరకు 15 ఐపీఎల్ ఫైనల్స్ మ్యాచ్‌ల్లో ఏ జట్టు కూడా ఒక్కసారీ ఆలౌట్ కాలేదు.

5 మొత్తం ఐపీఎల్ ఫైనల్స్‌లో ఐదుసార్లు ఆయా జట్లు 200 అంతకంటే ఎక్కువ పరుగులు చేశాయి.

రూ. **20** కోట్లు ఐపీఎల్ విజేత జట్టుకు లభించే ప్రైజ్‌మనీ.	రూ. **13** కోట్లు ఐపీఎల్‌లో రన్నరప్‌గా నిలిచే జట్టుకు లభించే మొత్తం.

తుది జట్లు (అంచనా)

గుజరాత్ టైటాన్స్: హార్దిక్ పాండ్యా (కెప్టెన్), సాహా, శుబ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, రషీద్ ఖాన్, మిల్లర్, తెవాటియా, విజయ్ శంకర్/జోష్ లిటిల్, నూర్ అహ్మద్, షమీ, మోహిత్ శర్మ.

చెన్నై సూపర్ కింగ్స్: ధోని (కెప్టెన్), రుతురాజ్, కాన్వే, శివమ్ దూబే/పతిరణ, రహానే, రాయుడు, జడేజా, మొయిన్ అలీ, దీపక్ చహర్, తుషార్, తీక్షణ.

పిచ్, వాతావరణం

ఈ సీజన్‌లో నరేంద్ర మోదీ స్టేడియంలో పరుగుల మోత మోగింది. 8 మ్యాచ్‌ల్లో సగటు స్కోరు 193. ఇందులో ఐదుసార్లు మొదట బ్యాటింగ్ చేసి జట్లే గెలిచాయి. టాస్ గెలిస్తే బ్యాటింగ్ ఎంచుకోవచ్చు. మ్యాచ్‌కు వర్షం ముప్పు లేదు.

విజయంతో ముగింపు...



అడిలైడ్: ఆస్ట్రేలియాలో హాకీ పర్యటనను భారత మహిళల జట్టు విజయంతో ముగించింది. ఆస్ట్రేలియా ‘ఎ’ జట్టుతో శనివారం జరిగిన చివరిదైన రెండో మ్యాచ్‌లో టీమిండియా 2-1 గోల్స్ తేడాతో గెలిచింది. భారత్ తరఫున నవ్‌నీత్ కౌర్ (10వ ని.లో), దీప్ గ్రేస్ ఎక్కా (25వ ని.లో) ఒక్కో గోల్ చేశారు. ఆస్ట్రేలియా ‘ఎ’ జట్టుకు అబిగెయిల్ విల్సన్ (22వ ని.లో) ఏకైక గోల్ అందించింది. ఆస్ట్రేలియా సీనియర్ జట్టుతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 0-2తో కోల్పోగా... ఆస్ట్రేలియా ‘ఎ’ జట్టుతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో ‘డ్రా’గా ముగించింది.

వెర్‌స్టాపెన్‌కు ‘పోల్’



మోంటెకార్లో: మొనాకో గ్రాండ్‌ప్రి ప్రధాన రేసును రెడ్‌బుల్ జట్టు డ్రైవర్ మాక్స్ వెర్‌స్టాపెన్ తొలి స్థానం నుంచి ప్రారంభిస్తాడు. శనివారం జరిగిన క్వాలిఫయింగ్ సెషన్‌లో వెర్‌స్టాపెన్ ల్యాప్‌ను అందరికంటే వేగంగా ఒక నిమిషం 11.365 సెకన్లలో పూర్తి చేసి ఈ సీజన్‌లో మూడోసారి ‘పోల్ పొజిషన్’ సాధించాడు. నేడు ప్రధాన రేసు జరుగుతుంది. అలోన్సో (ఆస్టన్ మార్టిన్) రెండో స్థానం నుంచి, లెక్‌లెర్క్ (ఫెరారీ) మూడో స్థానం నుంచి రేసును ఆరంభిస్తారు.

నేటి నుంచి ఫ్రెంచ్ ఓపెన్ టోర్నీ



పారిస్: టెన్నిస్ సీజన్ రెండో గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్ ఫ్రెంచ్ ఓపెన్ నేడు మొదలుకానుంది. పురుషుల సింగిల్స్ విభాగంలో స్పెయిన్ దిగ్గజం, 14 సార్లు చాంపియన్ రాఫెల్ నాదల్ తుంటి గాయం కారణంగా ఈ టోర్నీకి తొలిసారి దూరమయ్యాడు. ఈ నేపథ్యంలో పురుషుల సింగిల్స్ విభాగంలో ప్రపంచ నంబర్‌వన్, టాప్ సీడ్ కార్లోస్ అల్‌కరాజ్ (స్పెయిన్), సెర్బియా దిగ్గజం జొకోవిచ్, నాలుగో సీడ్ కాస్పర్ రూడ్ (నార్వే), ఐదో సీడ్ సిట్సిపాస్ (గ్రీస్), ఆరో సీడ్ హోల్గర్ రూనె (డెన్మార్క్) టైటిల్ ఫేవరెట్స్‌గా ఉన్నారు. నేడు జరిగే తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో జిరీ వెసిలీ (చెక్ రిపబ్లిక్)తో సిట్సిపాస్, లాస్లో జెరి (సెర్బియా)తో ఏడో సీడ్ రుబ్లెవ్ తలపడతారు. మరోవైపు మహిళల సింగిల్స్ విభాగంలో టాప్ సీడ్, డిఫెండింగ్ చాంపియన్ ఇగా స్వియాటెక్ (పోలాండ్) టైటిల్ ఫేవరెట్‌గా కనిపిస్తోంది. స్వియాటెక్‌కు రెండో సీడ్ సబలెంకా (బెలారస్), నాలుగో సీడ్ రిబాకినా (కజకిస్తాన్), ఐదో సీడ్ కరోలినా గార్సియా (ఫ్రాన్స్), ఆరో సీడ్, గత ఏడాది రన్నరప్ కోకో గాఫ్ (అమెరికా) ఏడో సీడ్ ఆన్స్ జబర్ (ట్యూనిషియా), ఎనిమిదో సీడ్ మరియా సాకరి (గ్రీస్) నుంచి గట్టిపోటీ ఎదురుకానుంది. పురుషుల డబుల్స్ విభాగంలో భారత్ నుంచి రోహన్ బోపన్న, యూకీ బాంబ్రీ, సాకేత్ మైనేని బరిలోకి దిగనున్నారు.

భారత్, పాక్ మ్యాచ్ ‘డ్రా’

సలాలా (ఒమన్): ఆసియా కప్ జూనియర్ హాకీ టోర్నమెంట్‌లో భాగంగా చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య శనివారం జరిగిన పూల్ ‘ఎ’ లీగ్ మ్యాచ్ 1-1తో ‘డ్రా’గా ముగిసింది. భారత్ తరఫున శ్రద్ధానంద్ తివారి (24వ ని.లో), పాకిస్తాన్ తరఫున అలీ బషారత్ (44వ ని.లో) ఒక్కో గోల్ చేశారు. ఈ టోర్నీలో వరుసగా తొలి రెండు మ్యాచ్‌ల్లో నెగ్గిన భారత్, పాకిస్తాన్ జట్లకు ఇదే తొలి ‘డ్రా’ కావడం గమనార్హం. మూడు మ్యాచ్‌లు ముగిసిన తర్వాత భారత్, పాక్ జట్లు 7 పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నాయి. నేడు జరిగే చివరి రౌండ్ లీగ్ మ్యాచ్‌ల్లో థాయ్‌లాండ్‌తో భారత్; జపాన్‌తో పాకిస్తాన్ తలపడతాయి. నేడు భారత్, పాక్ తమ మ్యాచ్‌లను ‘డ్రా’ చేసుకుంటే సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి.

సినిమా

నటనానంద తారక



శ్రీకృష్ణుడు, దుర్యోధనుడు, కీచకుడు, అర్జునుడు, భీముడు.... ‘శ్రీమద్విరాట పర్వము’లో ఈ ఐదు భిన్న పాత్రల్లో ఎన్టీఆర్ అభినయం చూసి, తెలుగు ప్రేక్షకులు ఆనందించారు.. నటన మాత్రమే కాదు... తెరపై ఆ అందగాడిని చూసి ఆనందించారు. అదే అందగాడు కురూపిగా కనిపించినా ఆనందించారు.. ఆ నటన అలాంటిది. 44ఏళ్ల సినీ కెరీర్‌లో ప్రేక్షకులకు ఆనందాన్నిచ్చిన నటుడు ‘నటనానంద తారకరాముడు’ (ఎన్.టి.ఆర్). ఈ తారక దేశంలోనే వంద చిత్రాలు పూర్తి చేసిన తొలి ఘనుడు.. ఆ తర్వాత ఎనిమిదేళ్లల్లో 200 సినిమాలు పూర్తి చేసి, రాష్ట్రంలో రెండొందల సినిమా మార్క్ చేరుకున్న నటుడు. 300 మార్కు కూడా ఈ నటుడి సొంతమే. 13 చారిత్రకాలు, 55 జానపదాలు, 186 సాంఘికాలు, 44 పౌరాణిక చిత్రాలు చేసి, తెలుగు తెర పై చెరగని ముద్ర వేశారు ఎన్టీఆర్. తొలి చిత్రం ‘మనదేశం’తో మొదలుకొని, చివరి చిత్రం ‘మేజర్ చంద్రకాంత్’ వరకూ దాదాపు 300 చిత్రాల్లో నటించారు. వాటిలో 140 వందరోజుల చిత్రాలు కాగా, 33 రజతోత్సవ చిత్రాలు కావడం విశేషం. ఈ ‘నటనానంద తారక’ ‘శత జయంతి’ నేడు. ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు సినీ జీవిత విశేషాల్లో కొన్ని ఈ విధంగా...

పౌరాణికం


శ్రీకృష్ణుడు, శ్రీరాముడు, దుర్యోధనుడు, భీముడు, యముడు, రావణాసరుడు... ఎలా ఉంటారు? ‘ఇలా ఉంటారు?’ అని ఎన్టీఆర్ తన పాత్రలతో చూపించారు. పౌరాణిక చిత్రాలకు పెట్టింది పేరు ఎన్టీఆర్. ఆయన నటించిన పౌరాణిక చిత్రాల్లో ఎప్పటికీ ప్రధానంగా చెప్పుకోవాల్సిన చిత్రం ‘దాన వీర శూర కర్ణ’ (1977). ఎన్టీఆర్ ఆరు పడవల ప్రయాణం ఈ సినిమా. అంటే..నటన, దర్శకత్వం, నిర్మాణం.. ఈ మూడు బాధ్యతలతో పాటు కృష్ణుడు, కర్ణుడు, దుర్యోధనుడు... మూడు పాత్రలను చేయడం అంటే ఆరు పడవల ప్రయాణమే కదా. మేకప్ వేయడానికి మూడు గంటలు, తీయడానికి రెండు గంటలు పట్టేదట. మూడు పాత్రల అభినయానికి, దర్శకుడిగా తీసిన విధానానికి ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. అయితే ఈ సినిమాలో శ్రీకృష్ణుడు పాత్ర కోసం అక్కినేని నాగేశ్వరరావుని సంప్రదిస్తే.. ‘కృష్ణుడిగా ఎన్టీఆర్‌ని చూసిన కళ్లతో ప్రేక్షకులు నన్ను చూడలేరు’ అంటూ చేయనని చెప్పారట. దీంతో కర్ణుడి పాత్ర అయినా చేయమని కోరితే.. ‘ఆ పాత్రకి నా ఆహార్యం సరిపోదు’ అంటూ సున్నితంగా తిరస్కరించారట ఏఎన్ఆర్. శ్రీకృష్ణుడు అంటే ఎన్టీఆర్ అనుకునేలా ఆ పాత్రకు వన్నె తెచ్చారు. ‘ఇద్దరు పెళ్లాలు’ (1954) చిత్రంలో ఎన్టీఆర్ తొలిసారి కృష్ణునిగా కనిపించారు. ఆ తర్వాత ‘మాయాబజార్’ (1957), ‘వినాయకచవితి’ (1957), ‘దీపావళి’ (1960), ‘శ్రీకృష్ణార్జున యుద్ధం’ (1963), ‘శ్రీకృష్ణ తులాభారం’ (1966) ఇలా... పలు చిత్రాల్లో శ్రీకృష్ణుడి పాత్ర పోషించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుంది. ఆయన్ని అపర శ్రీకృష్ణునిగా నిలిపిన చిత్రం ‘మాయాబజార్’. ఈ చిత్రంలో తెలుగు, తమిళ భాషల్లో ఎన్టీఆరే శ్రీకృష్ణునిగా నటించి, తనదైన శైలిలో ప్రేక్షకులను అలరించారు. ఇక ‘శ్రీకృష్ణ తులాభారం’లో మరోమారు కృష్ణుని పాత్రలో జీవించారు. ఈ చిత్రంలో శ్రీకృష్ణుని పాత్రధారి అయిన ఎన్టీఆర్‌ని సత్యభామ పాత్రధారి జమున కాలితో తన్నే సన్నివేశం ఉంటుంది. అంత పెద్ద స్టార్ హీరో అయినా భేషజాలకు పోకుండా, అభిమానులు, ప్రేక్షకులు ఏమనుకుంటారో? అని ఆలోచించకుండా కథకి అవసరం మేరకు ఆ సన్నివేశంలో నటించి, ‘దట్ ఈజ్ ఎన్టీఆర్’ అనిపించుకున్నారు. శ్రీకృష్ణుడిగా ఒదిగిపోయిన ఎన్టీఆర్.. శ్రీరామునిగానూ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. ‘చరణదాసి’ (1956) చిత్రంలో తొలిసారి శ్రీరామునిగా కనిపించారు. ఆ తర్వాత ‘సంపూర్ణ రామాయణం’ (1958)లో తొలిసారి పూర్తి స్థాయిలో శ్రీరామునిగా నటించారాయన. ‘లవకుశ’ (1963) చిత్రంలో శ్రీరాముని పాత్రలో ఎన్టీఆర్ జీవించారు. ఆ తర్వాత ‘శ్రీరామ పట్టాభిషేకం’ (1978)తో పాటు మరికొన్ని చిత్రాల్లో శ్రీరామునిగా ప్రేక్షకులను అలరించారు. సౌమ్యుడైన శ్రీరాముడు పాత్రకు పూర్తి వ్యతిరేకమైన రావణాసురుడి పాత్రలోనూ ఎన్టీఆర్ ఒదిగిపోయిన వైనం అద్భుతం. ‘భూకైలాస్’ (1958) చిత్రంలో ఎన్టీఆర్ తొలిసారి రావణబ్రహ్మ పాత్రలో నటించి, మెప్పించారు. ఆ తర్వాత ‘సీతారామ కళ్యాణం’ (1961), ‘శ్రీరామ పట్టాభిషేకం’ (1978) వంటి పలు సినిమాల్లో రావణబ్రహ్మగా శభాష్ అనిపించుకున్నారు. అదే విధంగా ‘శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం’ (1960)లో తొలిసారి వెంకటేశ్వర స్వామి పాత్ర చేశారు ఎన్టీఆర్. అలాగే ‘పాండవ వనవాసము’ (1965)లో భీమునిగా, ‘ఉమ్మడి కుటుంబం’ (1967)లో తొలిసారి ‘యముడి’ పాత్రలో ఆకట్టుకున్నారాయన. ఇక ‘నర్తనశాల’ (1963)లో బృహన్నల పాత్రలో తన నటనా ప్రతిభను మరోసారి చూపించారు ఎన్టీఆర్. ఇలా పౌరాణిక పాత్రల్లో ఎన్టీఆర్ చెరగని ముద్ర వేశారు.



బృహన్నలగా...



జానపదం


ఎన్టీఆర్ నటించిన తొలి జానపద చిత్రం ‘పల్లెటూరి పిల్ల’ (1950). ఈ చిత్రంలో క్రూరమైన ఎద్దుతో ఎన్టీఆర్ పోరాడే యాక్షన్ సీన్ ఉంది. చిత్రదర్శకుడు బీఏ సుబ్బారావు ఎద్దు కొమ్ములను పట్టుకుంటే చాలని ఎన్టీఆర్‌తో అన్నారు. కానీ, ఎన్టీఆర్ ఆ ఎద్దుతో నిజంగానే పోరాడారు. ఆ యాక్షన్ సీన్ అప్పుడు రెండుసార్లు ప్రాక్చరయింది. డాక్టర్లు విశ్రాంతి సూచించినా ‘నో’ అన్నారు ఎన్టీఆర్. కట్టు కనిపించకుండా పొడవు చేతుల చొక్కా ధరించి, నటించారు. ‘పల్లెటూరి పిల్ల’ విడుదలైన మరుసటి సంవత్సరం ‘పాతాల భైరవి’ (1951)లో చేసిన తోటరాముడి పాత్ర గురించి కూడా చెప్పుకోవాలి. ఈ పాత్రకు ఎన్టీఆర్‌ని తీసుకోవాలని నిర్మాతలు నాగిరెడ్డి-చక్రపాణి అనుకుంటే... పెద్దగా ఇమేజ్ లేని నటుణ్ణి అంత పెద్ద పాత్రకా? అనుకున్నారు దర్శకుడు కేవీ రెడ్డి. సరిగ్గా అదే టైమ్‌కి టెన్నిస్ ఆడుతున్న ఎన్టీఆర్ రెండు పాయింట్లు కోల్పోవడంతో బంతిని విసిరి కొట్టారు. అంతే.. జానపద నాయకుడి లక్షణం ఉందని తోటరాముడిగా ఎన్టీఆర్‌ని ఫిక్స్ చేశారు కేవీ రెడ్డి. ఈ పాత్రలో ఎన్టీఆర్ రెచ్చిపోయి నటించారు. ఇంకా ‘గులేబకావళి కథ’, ‘జగదేకవీరుని కథ’, ‘అలీబాబా నలభై దొంగలు’, ‘చిక్కడు దొరకడు’, ‘మంగమ్మ శపథం’, ‘గండి కోట రహస్యం’... ఇలా దాదాపు యాభై జానపద చిత్రాల్లో నటించారు ఎన్టీఆర్.






సాంఘికం


హీరోగా పట్టుమని పది సినిమాలు పూర్తి చేయకుండానే సందేశాత్మక సినిమాలు చేయాలనుకున్నారు ఎన్టీఆర్. వరకట్నం తీసుకోవడం సరైంది కాదని, యువతలో చైతన్యం నింపేలా, అభ్యుదయ భావాలు రేకెత్తించేలా ‘పెళ్లి చేసి చూడు’ (1952)ను ప్రేక్షకుల ముందుకు తెచ్చారు. ఆ తర్వాత 1970లో స్వీయ దర్శకత్వంలో వరకట్నం ప్రధానాంశంగానే ‘వరకట్నం’ సినిమా తెరకెక్కించి, నటించారాయన. ఇక అప్పటి సాంఘిక దురాచారాల్లో ప్రముఖంగా వినిపించే మరో అంశం ‘కన్యాశుల్కం’. ఈ విషయంలో ప్రజల ఆలోచనా సరళిలో మార్పు రావాలనే ఉద్దేశ్యంతో ‘కన్యాశుల్కం’లో గిరీశంగా కనిపించి, మెప్పించారు ఎన్టీఆర్. ఈ చిత్రంలో గిరీశంగా ఎన్టీఆర్ చేసిన అభినయానికి ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఈ చిత్రాలే కాదు.. ఉమ్మడి కుటుంబాల ప్రాముఖ్యతను తెలియజేసేలా, ‘ఉమ్మడి కుటుంబం’, కుటుంబ సంబంధాలకు అద్దంపట్టేలా ‘తల్లా? పెళ్లామా?’ చిత్రం, ఈ కోవలోనే ‘కోడలు దిద్దిన కాపురం’, ‘తాతమ్మ కల’, ‘ఇంటిగుట్టు’ సినిమాలు చేశారు ఎన్టీఆర్. ముఖ్యంగా 1969-1970 దశకంలో ఎన్టీఆర్ నుంచి ఎక్కువగా సాంఘిక చిత్రాలు వచ్చినట్లుగా తెలుస్తోంది. ‘వరకట్నం, తల్లా? పెళ్లామా?, కొడుకులు దిద్దిన కాపురం’ సినిమాల్లో నటించి, స్వీయ దర్శకత్వం వహించారు ఎన్టీఆర్. ఈ చిత్రాలే కాదు.. వ్యవసాయంలో కొత్త ప్రయోగాలు చేయాలని గ్రామీణ యువకులను ప్రోత్సహించే విధంగా ‘పల్లెటూరు’, ‘రైతుబిడ్డ’ వంటి వ్యవసాయ ఆధారిత సినిమాల్లో నటించారు. అలాగే వ్యవసాయ రంగంలో పెత్తందార్లను ప్రశ్నించేలా ‘పెత్తందార్లు’లో నటించారు. ఇంకా సమాజంలోని అసమానతను తెలిపేలా ‘రాజూ పేద’, మహిళలకు సమాజంలో దక్కాల్సిన గౌరవాన్ని గుర్తు చేసేలా ‘నాదీ ఆడ జన్మే’, ‘స్త్రీ జన్మ’ వంటి సినిమాలను ప్రేక్షకుల ముందుకు తెచ్చారు ఎన్టీఆర్. అలాగే దేశభక్తిని చాటేలా ‘బొబ్బిలిపులి’, ‘నా దేశం’, ‘జస్టిస్ చౌదరి’, ‘మేజర్ చంద్రకాంత్’, కులమతాలకు అతీతంగా ‘ఒకే కుటుంబం’ వంటి సినిమాలు కూడా ఉన్నాయి.





ప్రయోగాత్మకం


‘పిచ్చి పుల్లయ్య’ (1953), ‘బండరాముడు’ (1959), ‘తిక్క శంకరయ్య’ (1968).. ఇవన్నీ ఎన్టీఆర్ హీరోగా నటించిన సినిమాల టైటిల్సే. వీటిని బట్టి అర్థం చేసుకోవచ్చు ఎన్టీఆర్‌కు కథ నచ్చితే ఎలాంటి సాహసానికైనా సై అంటారని. అందుకే 31ఏళ్ల వయసులోనే ‘తోడుదొంగలు’ (1954)లో వృద్ధ పాత్రకి ఓకే అన్నారు. అలాగే నాలుగుపదుల వయసు దాటకుండానే ‘భీష్మ’ (1962) చిత్రంలో కురు వృద్ధుడైన భీష్మ పాత్ర చేశారు. అదే విధంగా ‘కులగౌరవం’లో కుటుంబ పెద్దగా వృద్ధ పాత్రలో మరోసారి ఆడియన్స్‌తో క్లాప్స్ కొట్టించారు. ‘తోడు దొంగలు’ వచ్చిన ఏడాదే ‘రాజూ పేద’ చిత్రంలో ఎన్టీఆర్ పూర్తి డీ గ్లామరస్ రోల్ చేస్తే ఆడియన్స్ యాక్సెప్ట్ చేశారు. అదే ఏడాది రిలీజైన మరో చిత్రం ‘పరివర్తన’లో నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో ఎన్టీఆర్ అభినయిస్తే ఆడియన్స్ యాక్సెప్ట్ చేశారే కానీ నెగటివ్‌గా తీసుకోలేదు. ఇంకా ‘పిచ్చి పుల్లయ్య’లో మానసిక పరిస్థితి బాగాలేని పుల్లయ్యగా, ‘తిక్క శంకరయ్య’లో శంకరయ్యగా.. ‘కలిసి ఉంటే కలదు సుఖం’, ‘ఆరాధన’ వంటి చిత్రాల్లో దివ్యాంగుడిగా ఎన్టీఆర్ ఒదిగిపోయారు. ఇవే కాదు.. ‘దాసి’లో జట్కా బండి రామయ్యగా... చెప్పుకుంటూ పోతే... ‘బడిపంతులు, ఆత్మ బంధువు, గుడిగంటలు’... ఇలా పలు చిత్రాల్లో ఎన్టీఆర్ కథలోని పాత్రలకే ప్రాధాన్యం ఇచ్చారు.



చారిత్రకం

‘నందామయ.. గురుడ నందామయ..’ స్క్రీన్ మీద కాలజ్ఞాని వీరబ్రహ్మేంద్ర స్వామిగా సాత్వికంగా కనిపించారు ఎన్టీఆర్. ఒక యాక్షన్ హీరో అంత సాఫ్ట్ క్యారెక్టర్ చేయాలనుకోవడం ఓ సాహసం. ఎన్టీఆర్‌కి సాహసాలు ఇష్టం. అందుకే బ్రహ్మంగారి కథతో ‘శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర’ తీయాలనుకున్నారు. ఎన్టీఆర్ ఈ సినిమా తీయాలనుకోవడానికి ఓ కారణం ఉంది. అదేంటంటే... ఓసారి ఎన్టీఆర్ కడప జిల్లా సిద్ధవటంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశ్రమానికి వెళ్లారు. అక్కడ ఈ కాలజ్ఞాని చెప్పిన విషయాలు ఆయన్ను ఆకర్షించాయి. అందుకే వీరబ్రహ్మం పాత్ర చేయాలనుకున్నారు... దర్శకత్వం-నిర్మాణం కూడా ఎన్టీఆరే. షూటింగ్ సమయంలో కొన్ని ఆటుపోట్లు ఎదురయితే, పూర్తయ్యాక కొన్ని కారణాలతో మూడేళ్ల పాటు సెన్సార్ అనుమతి లభించలేదు. చివరికి ఆ సమస్య పరిష్కారమై 1984 నవంబరు 29న విడుదలై, ఘన విజయం సాధించింది. ఎన్టీఆర్ చేసిన చారిత్రాత్మక చిత్రాల్లో ఈ చిత్రానిది ప్రముఖ స్థానం కాగా, ఈ సినిమాకన్నా దాదాపు ముప్పై ఏళ్ల ముందు చేసిన చారిత్రాత్మక చిత్రం ‘తెనాలి రామకృష్ణ’ (1956)లో శ్రీకృష్ణ దేవరాయలుగా రాజసం చూపించారు ఎన్టీఆర్. కొంచెం తారాగణం మార్పుతో తెలుగు, తమిళ (‘తెనాలి రామన్’) భాషల్లో ఈ చిత్రాన్ని రూపొందించారు. తమిళంలోనూ శ్రీకృష్ణ దేవరాయలు పాత్రను ఎన్టీఆర్ చేయగా, తెనాలి రామకృష్ణగా శివాజీ గణేశన్ నటించారు. తెలుగులో ఈ పాత్రను ఏఎన్నార్ చేశారు. రాజదర్బారులో న్యాయమైన తీర్పు ఇచ్చిన దేవరాయలుకి ప్రేక్షకులు కూడా మంచి తీర్పు ఇచ్చి, ఈ చిత్రాన్ని సూపర్ హిట్ చేశారు. అన్నట్లు ‘మహా మంత్రి తిమ్మరసు’లోనూ శ్రీకృష్ణ దేవరాయలుగా మెప్పించారు. ఇంకా ‘అక్బర్ సలీం అనార్కలి’లో అక్బర్ పాత్రలో ఒదిగిపోయారు. ఎన్టీఆర్ ఇష్టపడి చేసిన పాత్రల్లో అశోకుడు ఒకటి. ‘సామ్రాట్ అశోక్’తో అది నెరవేర్చుకున్నారు. ఇంకా ‘చాణక్య చంద్రగుప్త’ (చంద్రగుప్తుడు పాత్ర), ‘శ్రీనాథ కవి సార్వభౌముడు’ (శ్రీనాథుడు పాత్ర)... ఇలా ఎన్టీఆర్ చేసిన చారిత్రాత్మక చిత్రాల్లో చరిత్రలో నిలిచిపోయినవి చాలా ఉన్నాయి.





పెళ్ళిచూపులు

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



రెడ్డి/Age: 30, Qly: డిగ్రీ/H:5'8"/ బిజినెస్/లు కలిగిన అందమయిన వరుడికి వధువు కావలెను. 1st (or) 2nd అయినా పరవాలేదు. Ph: 9121300377 [H-781692]

యాదవ/కట్నం ప్రసక్తి లేదు/B.Tech/ C.Govt. మెకానికల్ ఇంజినీర్/రైల్వే/80,000/-PM/5'10" ఎత్తు/29 సంగిల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 7075953400, 7842467951 [HA-14637]

మాదిగ/M.Tech / C.Govt. కస్టమ్ ఇన్స్‌పెక్టర్/98000/-PM/5'10"ఎత్తు/28 సంగిల వరునికి తగిన వధువు కావలెను. Ph: 8886512010. [HA-14637]

వడ్డెర/కట్నం ప్రసక్తి లేదు/B.Tech / Govt. Asst.ఇంజినీర్ /ట్రాన్స్‌కో / 80,000/-PM/ 5'10ఎత్తు/29 సంగిల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-14637]

నాయీ బ్రాహ్మణ/B.Tech/C.Govt. బ్యాంక్ Asst. మేనేజర్/IOB/78000/-PM/5'10"ఎత్తు/28 సంగిల వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9515942275 [HA-14637]

క్రిస్టియన్/2వ పెళ్లి/కుల ప్రసక్తి లేదు/ M.Tech /Govt.ఇంజినీర్ / TIDCO/65000/-PM/5'8"ఎత్తు/39 సంగిల పిల్లలు లేని వరునికి వధువు కావలెను. Ph: 9550650024 [HA-14637]

రెడ్డి/M.Tech /C. Govt. ఇన్స్పెక్టర్/ ఇన్‌కమ్‌ట్యాక్స్ Dept./ 85,000/- pm/ 6' ఎత్తు/ 28 సంగిల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9618008271 [HA-14639]

క్రిస్టియన్ మాల/కట్నప్రసక్తిలేదు/M.Tech /C. Govt. Asst. ఇంజినీర్/ONGC/ 75,000/- pm/ 5'11" ఎత్తు/ 29 సంగిల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 8297439565 [HA-14639]

యాదవ/M.Tech/ Govt. Asst. ఇంజినీర్/RWS/ 65,000/- pm/ 5'11" ఎత్తు/ 29 సంగిల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-14639]

కుల ప్రసక్తి లేదు/B.Tech/ C.Govt. డెవలప్‌మెంట్ ఆఫీసర్/DRDO/80,000/-PM/6'ఎత్తు/28 సంగిల వరునికి వధువు కావలెను. Ph: 9618579861 [HA-14636]

యాదవ/కట్నం ప్రసక్తి లేదు/M.Tech/ Govt.Asst.ఇంజినీర్/ట్రాన్స్‌కో/1,50,000/-PM/5'9"ఎత్తు/29 సంగిల వరునికి వధువు కావలెను. Ph: 8790689274 [HA-14636]

రజక/ఏకైక కుమారుడు/M.Tech/ C.Govt. బ్యాంక్ ఆఫీసర్/బ్యాంక్ ఆఫ్ బరోడా/ 80,000/-PM/5'8"ఎత్తు/31 సంగిల వరునికి తగిన వధువు కావలెను. Ph: 8897389698 [HA-14636]

మాదిగ/గుడ్ లుకింగ్/29/5'9"/B.Tech/ SWE/2 Lakh. PM/కోట్ల ఆస్తి & గుడ్ ఫ్యామిలీ గల వరునికి వధువు కావలెను. కట్నం ప్రసక్తి లేదు. Ph: 8367619529 [HA-14636]

రెడ్డి/గుడ్ లుకింగ్/28/5'10"/B.Tech/ IIT, MBA IIM/SWE/35 Lakh. PA/కోట్ల ఆస్తి గల వరునికి వధువు కావలెను. Ph: 8367619529 [HA-14636]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/Business/B.Tech/MBA/Very Handsome Boy / 1995/6' / 100Cr. * 1995/6'/50Cr. * Cont : K.C. Reddy-Hyd.Ph: 9849321309/9347807015

Reddy/Business/B.Tech/1990/6'/1000Cr. * MBA / 1989 / 5'11" / 500Cr. * Cont : K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech /MS / USA/Citizen* No Dowry / 1994/5'9" / 200Cr/ Needs a Beautiful Bride. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/No Dowry/USA Citizen/ BS/MBA USA/Very Handsome Boy/1995/5'10"/260K/ 70Cr. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9347807015

Reddy/Australia PR * B.Tech/ MS/ 1996/6'/Handsome Boy/95K/25Cr * Cont:K.C.Reddy-Mar-Bureau- Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/USA Doctor/Very Hand Some Boy/MBBS/ MD (Cardiology) 1995/5'8"/10Cr. *Cont: K.C. Reddy. Ph: 9849321309/9347807015

Reddy/ Divorcee/ MBBS/MD/ (Gen-Med)1994/5'9"/Very Handsome Boy/ 50Cr * Cont:K.C.Reddy-Mar-Bur-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ MBBS/PG/DM. *1994/ 5'10"/ 75Cr. *1993/5'10"/50Cr. *1989/5'9"/30 Cr. * 1995/5'10"/400Cr. *Cont: K.C. Reddy-Hyd Ph: 9849321309/ 9347807015

Reddy/ IIT/BITS/ 1994/5'10"/ 35L/yr. *1992/5'9"/25L/yr. *32L/yr/1992/5'7"/USA-1992/400K. *1995/300K/5'7" *1994/5'7"/ 230K. * Cont: K.C. Reddy-Ph: 9849321309

Reddy/(Divorcee USA) B.Tech/MS/USA/ 1986/ 5'11"/350K/40Cr. *1986/6"220K/15Cr. 1974/5'11"/50Cr. *1988/5'11"/200K/100Cr. *Cont: K.C.Reddy-Hyd- Ph: 9849321309

వరుడు కావలెను

Reddy/B.Tech/M.Tech/SWE/Hyd/Most Beautiful/1993/5'4"/20Cr. *1995 /5'4"/20L/yr. *Cont: K.C. Reddy-Hyd-Ph:9849321309/ 9347807015

Reddy/ IIT/B.Tech/MS/USA / 1996/5'7" *1999/5'6" *1994/5'4" *BITS/1995/5'6" *1997/5'4"/200K *1990/5'8"/160K. * Cont: K.C.Reddy-Hyd- Ph: 9849321309

Reddy/Beautiful Rich Family *B.Tech/ 1993/5'3"/1000Cr *1996/5'9"/100Cr *1997/5'4"/150Cr * 1994/5'6"/100Cr. * Cont: K.C.Reddy-Hyd- Ph: 9849321309

Reddy/Most Beautiful / Father Diplomat/BA/MBA/1988/5'3"/200Cr her share * Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/(Divorcee)/B.Tech/MS/India /Business/Most Beautiful/1985/ 5'5"/ 400Cr *Cont:K.C.Reddy-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/MBBS/MD/Most Beautiful/ 1996/5'6"/60Cr/Needs/Any Well Settled *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Divorcee / B.Tech/Interior Designer/Most Beautiful/ 1988/ 5'6"/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ B.Tech/MS/H1 / USA/Royal Family/1990/5'8"/160K/30Cr & Needs India or USA well settled. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/Most Beautiful(Divorcee) B.Tech(CBIIT) 1991/5'4"/ SWE/Hyd/ 10Cr. *Needs India or Abroad. *Cont: K.C. Reddy -Hyd Ph: 9347807015

Reddy/Most Beautiful/ V.Young/ 2001/ 5'3"/20Cr. *1998/5'4"/25Cr. *2002/ 5'7"/ 20Cr. *1998/5'7"/50Cr. *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015 [D-515]

SC, మాదిగ/ కట్నం ప్రసక్తిలేదు/ 28/5'10"/ M.Tech/ (IIT) Group Officer, 18 Lakhs, P/A/ well Settled వరుడికి అందమైన సాంప్రదాయ కుటుంబపు వధువు కావలెను. అర్జెంట్ 8978880072 [H-781494]

రెడ్డి /40/5'10"/MBA/రెండవ పెళ్లి/ Pvt జాబ్/ 60K/Own House/2 కోట్ల ప్రాపర్టీ ఉన్న వరునికి OC 1 or 2 మ్యారేజ్ పిల్లలు లేని వధువు కావలెను (డైరెక్ట్), 9133857101. [T-1148502]

HYD/ 40/ 5.5 / B.Tech Software Employee. 15 LPA/ 90 KPM. Any Cast తోడుకు అందమైన అమ్మాయి కావలెను. Direct Contact : 73375 86682 [L-799020]

Reddy, Now Hyd-28/5'10"/B.Tech-MS-USA. *32/5'10"/MBBS Residency USA. *28/5'10"/B.Tech IIT-MS-USA-350K/ Rich. Cont: P.P.Reddy-9391198332. [H-797640]

Reddy, 25/5'4"/M.Com. *22/ 5'4"/B.Com. *26/ 5'4"/B.Tech/ SWE-Hyd. Cont: P.P.Reddy-9391198332. [H-797640]

Reddy, 2nd Marriage-42/5'9"/ B.Tech-MS-USA Citizen. *32/5'10"/ B.Tech-MS USA. *32/5'9"/B.Tech-SWE-Hyd. Cont: P.P.Reddy-9391198332. [H-797640]

★

డైరెక్ట్: మున్నూరుకాపు/30+ 5'8"H, డిగ్రీ, 48LPA, 1 Crore ఆస్తి కలిగిన వరుడికి తగిన వధువు కావలెను. సంప్ర: Ph: 9440122661 [HA-227]

ముదిరాజ్: రెండవ పెళ్ళి, 34 Yrs, B.Sc(M), 25 Laths, ఫాంల్యాండ్, 2L to 2.5L for Annum వరునికి విడో/డైవర్సీ వధువు కావలెను. Cast No Bar, నో బ్రోకర్స్. డైరెక్ట్ Ph: 9573006399. [W-785578]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE, MS, MBA (ISB), 28, 5' 11", Manager, 36 L P/A, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 8", Developer, 140 K, 6 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 11", SWE, 130 K, 10 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి CA, 26, 5' 10", 1 L P/M, 7 Crores, Hyderabad, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Citizen BS, 24, 5' 10", Data Analyst, 85 K, 25 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 25, 5' 4", Developer, 22 L P/A, 10 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 5' 5", SWE, 120 K, H1, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 26, 5' 4", SWE, 10 L P/A, 2.5 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



www.avinashreddy.com
అవినాష్ రెడ్డి మ్యారేజెస్
(రెడ్డిలకు మాత్రమే)
D.V. Koti Reddy
690, Road No.3, Banjara Hills, (TV 9 : Opp. Colony) Hyderabad
98480 11818, 93933 11818

రెడ్డి BE, 28, 5' 11", Sr. SWE, 18 L P/A, 10 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 25, 5' 9", Engineer, 110 K, 40 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, DNBSS, 27, 6' 0", PG Doctor, Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce MBBS, MD, 37, 5' 9", Doctor, 70 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 26, 5' 5", SWE, 20 L P/A, 20 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 5' 4", SWE, 200 K, 2 Crores, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Residency Doctor, 26, 5' 4", USA, Rich, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce BE, 32, 5' 4", SWE, 11 L P/A, 10 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

★★

డైరెక్ట్: మంచి వ్యక్తికి ఆస్తి ఉన్న వధువు కావాలి. వయస్సు, కుల, మత పట్టింపులు లేవు. Ph: 9113679022 [WB-4408]

వరుడు కావలెను



రెడ్డి/విడో/కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/ A:30, Qly: డిగ్రీ/బిజినెస్‌లు కలిగిన అందమైన వధువుకి 1st or 2nd మ్యారేజ్ వరుడు కావలెను (ఇల్లరికం OK) Ph: 9515673252 [H-781692]

FC/Divorce/58/5'4"/ V.ఫెయిర్ / సొంత ఇల్లు, రెంట్స్, 25 ఎకరాల పంట పొలం, సొంత బిజినెస్ గల కుల పట్టింపు లేని వధువుకు వరుడు కావలెను. 9966957896 [H-781692]

బ్రాహ్మణ/33Yrs/5'2"/ఇంటర్/29Yrs/5' 4"/డిగ్రీ/అందమైన వధువులకు వరులు కావలెను/రిక్రైర్/Pvt, Govt జాబ్ & పురోహితం అయినా OK. 6304338432 [H-781692]

No Caste bar/ 1, 2వ, 1 కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు, వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం Ok. త్వరగా చూసుకునే వారి కోసం మాత్రమే. Ph:W: 7794960803 [H-797689]

SC మాల హిందూ/B.Tech/25y/ 5'4"/సాఫ్ట్‌వేర్ TCS(hyd) 60K per month/ చాలా అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9705960270 [H-781692]

కుల పట్టింపులేదు/2వ పెళ్ళి/38yrs/Govt. ఎంప్లాయ్/M.Sc, B.Ed/ 2 లక్షలు (pm)/ కోట్ల ప్రాపర్టీ కలిగి బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా Ok). సంప్రదించండి: 7386550413 [H-797689]

రెడ్డి/విడో/52Y/ ప్రాపర్ గుంటూరు, సొంత అపార్ట్‌మెంట్స్ / సొంత హాస్టల్స్/ రెంట్స్ మంచి ఆస్తి గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తిలేని వరుడు కావలెను. (అర్జెంట్). (నో బ్రోకర్స్). (ఇల్లరికం Ok). Ph: 7799083500, 7386660643 [H-797689]

2వ పెళ్ళి/కుల పట్టింపులేదు/36yrs/ MCA చదివిన, 15 కోట్ల ఆస్తి గల బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం, పిల్లలు ఉన్నా Ok). సంప్రదించండి: 9502046384 [H-797689]

కాపు/45yrs/ కుల పట్టింపులేదు/లేట్ మ్యారేజ్/ ఫెయిర్, Govt. ఎంప్లాయ్, 80K (pm), వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ, బిజినెస్ & 3 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం, 1st & 2nd మ్యారేజ్ Ok). సంప్ర: 9492081545 [H-797689]

మాదిగ/B.Tech / C.Govt. ఎంప్లాయి/ రైల్వే/ 50,000/-PM / 5'4"ఎత్తు / 24 సంగిల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9642459724 [HA-14637]

రజక/B.Tech/Govt.AE/ఇరిగేషన్ Dept /60,000/-PM / 5'4"ఎత్తు / 25 సంగిల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7842467951, 7075953400 [HA-14637]

యాదవ/M.Tech(EEE) / C.Govt.Asst. మేనేజర్/ కెనరా బ్యాంక్/65000/-PM/ 5'4"ఎత్తు/ 25 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9515755529 [HA-14637]

SC మాదిగ & క్రిస్టియన్/B.Tech, MBA/C.Govt.డిప్యూటీ మేనేజర్/SBI/65000/-PM/5'4"ఎత్తు/25 సంగిల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9515755529 [HA-14637]

SC మాల & క్రిస్టియన్/B.Tech, MBA/C.Govt.డిప్యూటీ మేనేజర్/SBI/65000/-PM/5'4"ఎత్తు/25 సంగిల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9515755529 [HA-14637]

ముదిరాజ్/B.Tech/ Govt. Jr. Asst./ MPDO / 40,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సంగిల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-14639]

SC హిందు మాదిగ/B.Tech/ Govt. Asst. Exq. ఇంజినీర్/ ఎలక్ట్రికల్ Dept./ 52,000/- pm/ 5'4" ఎత్తు/ 25 సంగిల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9963410191 [HA-14639]

SC మాల/BE / C.Govt. టెక్నికల్ ఇంజినీర్ / DRDO / 50,000/-PM / 5'3" ఎత్తు/27 సంగిల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 8897389698 [HA-14636]

2వ పెళ్లి/B.Com/Govt.ఆఫీసర్/ఎక్సైజ్ Dept/ 60,000/-PM / 5'3"ఎత్తు /28 సంగిల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 9963757612 [HA-14636]

రజక/అందమైన / 27/5'4"/ B.Tech/ SWE/వెల్ సెటిల్డ్ & గుడ్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. Ph: 8367619529 [HA-14636]

కమ్మ/చాలా అందమైన/ 23 / 5'6"/ B.Tech/ SWE/కోట్ల ఆస్తి & గుడ్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. (US అయినా OK) Ph: 9959501399 [HA-14636]

కాపు/కుల పట్టింపు లేదు / 2వ పెళ్లి / పిల్లలు లేరు/35/ 5'4"/ B.Tech/ గవర్నమెంట్ జాబ్/కోట్ల ఆస్తి గల వధువుకి వరుడు కావలెను. Ph: 8367619529 [HA-14636]

కమ్మ/Unmarried/ 29y/ 5'4"/ ఫార్మాస్యూటికల్ సైంటిస్ట్ in USA/ ట్రాన్స్‌పోర్ట్ బిజినెస్/ కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. Ph: 9032058457 [H-781431]

కుల పట్టింపులేదు/విడో/58y/ ఆంధ్రా/ Govt. Rtd. పెన్షనర్-40,000/-pm/ పిల్లలు లేరు/ Realestate Lands, Own House, ఏబాదరబందీలేని ఏకైక వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను. Ph: 7997175138 [H-781431]

రెండవ పెళ్లి/విడో/45y/ Telecome Dept. GM (BSNL), 1L pm/ సొంత ఇల్లు/ 40 ఎ॥ పొలాలు/ కోట్ల ప్రాపర్టీ గల వెల్‌సెటిల్డ్ వధువుకు కుల ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 9676651402 [H-781431]

2వ పెళ్లి/కుల ప్రసక్తిలేదు/42yrs/ MA, English, PhD/ Govt. లెక్చరర్/ 2 లక్షలు (pm), పిల్లలు లేని తెల్లని అందమైన 30 కోట్ల ఆస్తి గల వెల్‌సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా & ఇల్లరికం Ok). సంప్ర: 7396213324 [H-781431]

కమ్మ /విడో/ 58/5'5"/V.Fair/Govt Job/ సొంత ఇల్లు రెంట్స్/ బిజినెస్ ఆంధ్రాలో పొలాలు/ 2L PM గల ఏ బాదరాబందీలేని వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. 9492718486 [H-781494]

వైశ్య /విడో/ 58y/5'4"/House wife/ ఆంధ్రాలో పొలాలు/బిజినెస్/ సొంత ఇల్లు/1L/pm ఎవరూలేని వధువుకు వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. 9866244690 [H-781494]

వైశ్య /విడో/ 54y/ఇంటర్/ సొంత బిజినెస్/ 70K/pm/ సొంత ఇల్లు / 6 ఎకరాల ల్యాండ్ గల వధువుకి కుల, ఆస్తి పట్టింపులేని వరుడు కావలెను. 9121433952 [H-781494]

FC/ విడో/58y/ పెన్షనర్/ సొంత ఇల్లు/50,000 Pm Income/ 1 ఎకర పొలం గల వధువుకి FC/BC మధ్యతరగతి వరుడు కావలెను. 8688368288 [H-781494]

బ్రాహ్మణ/25/ 5'3"/ఇంటర్ *28/5'2"B.Sc *30/5'3"/ఇంటర్ *27/5'3"MBA వధువులకు వరులు కావలెను. జాబ్/బిజినెస్ Ok. పురోహితులకు సంబంధాలు కలవు. Ph: 7815999246 [HA-13735]

SC, మాల హిందు/డైవర్సీ, 37 సం॥లు, C. Govt. టీచర్ వధువుకు Any Govt. ఎంప్లాయ్/బిజినెస్ సెటిల్ అయిన 42 సం॥ల లోపు వరుడు కావలెను. డైరెక్ట్ కాల్. Ph: 7013362957 [HA-13772]

రెడ్డి: విడో 40 సం॥ డిగ్రీ సొంత ఇల్లు 30 ఎకరాల పొలం పెద్ద స్థిరాస్తి కలిగి పిల్లలులేని ఒంటరి వధువుకు అర్జెంట్‌గా వరుడు కావలెను. (ఆస్తి కుల పట్టింపు లేదు) Send photos Only Whatsapp 7207516654 [H-778991]

Reddy Br. 26/5'6"/B.Tech (Bits) MS-USA/200Cr. *24/5'5"/B.Tech- MS-USA. 20Cr. *25/5'6"/B.Tech, SWE, 20Cr. Cont: P.P.Reddy-9391198332 [H-797640]

Reddy/30/5'5"/MD (Pediatrics) 15Cr. *24/5'5"/MD (Radiology) 2nd yr. *25/5'5"/MD (Gynic). Cont : P.P.Reddy-9391198332 [H-797640]

★★

ఆర్యవైశ్య డైవర్స్ 36 సం॥ 5.1 M.Sc మైక్రో బయాలజీ.ఒకబాబు 4½ సం॥ గల వధువుకి వరుడు కావలెను. సంప్రదించండి: 94417 50794 [P-374]

మాల క్రిస్టియన్ 2nd మేచ్ వయస్సు 32 సం॥లు, ఎత్తు 5'4", B.Tech. సాఫ్ట్‌వేర్, నెలకు 90 వేలు జీతం వధువుకి వరుడు సాఫ్ట్‌వేర్ కావలెను. నోబ్రోకర్స్ ✆ : 77949 11019 [R-1154796]

జాలరి, M.Tech, BE.d. ఎత్తు 5/1, వయస్సు 25 సం॥లు వధువుకు తగిన ఉద్యోగస్తుడైన వరుడు కావలెను. నో బ్రోకర్స్. ఫోన్: 81423 23733 [V-794604]

వేదికలు



రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజినీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-781488]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Shyam. Ph: 8500688938/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14640]

Kamma-Kapu-Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil. Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14640]

Padmashali పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Shyam. Ph: 8500688938/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14640]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas. Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14640]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Srinivas. Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14640]

ఫ్రీ రిజిస్ట్రేషన్ అన్ని కులములవారికి Govt/సాఫ్ట్‌వేర్/గెజిటెడ్/MBBS/PG/NRI /PVT/ బిజినెస్/1వ/2వ/లేట్ AP/TS 15సం॥ Exp. Ph: 8712384555 [HA-29502]

ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-793686]

మాల, మాదిగ స్పెషల్ : IAS, IPS, IFS, IRS, గ్రూప్-I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్, USA, UK, Ph : 73969 15712 (A). [M-7892]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/ Est : 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2nd పే/విదేశ సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకులు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690909 [H-781479]

40 సం॥ వేలాది సంబంధాలు కుదిర్చిన సంస్థ కాకతీయ మ్యారేజెస్. అన్ని కులాల/కులాంతర సంబంధాలకై kaakateeya.com. Ph: 9121393060 [HA-10745]

పెళ్లి ప్రయత్నాలు చేసి విసిగిపోయారా? మేమున్నాము!! Only సాఫ్ట్‌వేర్, డాక్టర్స్, NRI, Govt. 20years గా Fast Settlement, పూర్ణ మాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-1349]

15 రో॥ అన్ని కులముల వారి తగిన సంబంధములు చూపించగల అతి పెద్ద సంస్థ రోహిణి. www.rohinimarriages.com ✆ 94418 29644, 98490 58673, 94920 33897, 94407 85888 W [B-605]

★

Free Registration బ్రాహ్మణ మరియు అన్నికులాల SWE Govt, Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704655103, 9533608887 (Whatsapp) [HA-147]

Christian Marriage Bureau for Professionals & NRIs. Contact: 9951350452 [HA-02049]

★★

మాల (క్రైస్తవ, హిందూ) వివాహ పరిచయ వేదిక ది. 10-6-2023 సా॥ 5 గం॥ to 8 గం॥ వరకు. ప్రబుద్ధ భారత్ హాల్, ఎ.జి. ఆఫీస్ ఎదురు, హైదరాబాద్ కళ్యాణమాల ✆ 94405 45049 [B-1165170]

సాక్షి పెళ్ళిచూపులు ప్రకటనల కొరకు
3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
AP+TS+Metros: 1800/- for 4 Lines (Chennai + Bengaluru + Delhi + Mumbai) 485/- Extra Line
Andhra Pradesh: 1350/- for 4 Lines (Incl. Hyd) 375/- Extra Line
Telangana (Incl. Hyd) 1100/- for 4 Lines 300/- Extra Line
* Color 25% Extra
గమనిక: ప్రకటనలపై 5% GST అదనం
హైదరాబాద్ : 9912225453 | వరంగల్ : 9951602872
మెదక్ : 9912225456 | నల్గొండ : 9505508382
నిజామాబాద్ : 9912220764 | మహబూబ్‌నగర్ : 9951602829
కరీంనగర్ : 9705933396 | ఖమ్మం : 9951602868
Cell : 9912225453, umail2sakshi.ads@sakshi.com

ఎలక్ట్రిసిటీ డీఈ అరెస్ట్

- టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో 46కు చేరిన నిందితులు

సాక్షి, హైదరాబాద్: టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో తవ్విన కొద్దీ లీకుల లింకులు బయట పడుతున్నాయి. 'అసిస్టెంట్ ఇంజనీర్'పేపర్ లీక్‌లో వరంగల్ ఎలక్ట్రిసిటీ డివిజనల్ ఇంజనీర్ (డీఈ) రమేశ్‌ను సిట్ శనివారం అరెస్ట్ చేసింది. కోర్టులో ప్రొడ్యూస్ చేసి రిమాండ్‌కు తరలించింది. రమేశ్ వద్ద ఏఈ పేపర్స్ కొనుగోలు చేసిన నలుగురు అభ్యర్థులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నది. వీరిని ఆదివారం జడ్జి ముందు ప్రవేశ పెట్టి రిమాండ్‌కు తరలించనుంది. రమేశ్ ద్వారా ఏఈ పేపర్ 20 మందికి పైగా చేతులు మారినట్లు సిట్ గుర్తించింది. ఇందులో మరో 10 మందిని అరెస్ట్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఏఈ పరీక్ష రాసిన లౌకిన్ సతీష్‌కుమార్‌ను శుక్రవారం అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఇద్దరితో కలిపి నిందితుల సంఖ్య 46కు చేరింది. ఇందులో 45 మందిని సిట్ అరెస్ట్ చేసింది.

దర్యాప్తు సంస్థలతో ప్రతిపక్షాలను వేధిస్తోంది

- మోదీ సర్కార్‌పై తలసాని ధ్వజం

సాక్షి, హైదరాబాద్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాలపై ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలతో వేధింపులకు పాల్పడుతోందని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆరోపించారు. శనివారం సికింద్రాబాద్‌లోని ఎస్‌వీఐటీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి తలసాని పాల్గొని మాట్లాడారు. అంతకుముందు ఉప్పల్ భగాయత్‌లో జైన్ సేవా సంఘ్‌కు కేటాయించిన రెండు ఎకరాల భూమి మంజూరు పత్రాన్ని మంత్రి వారికి అందజేశారు. తెలంగాణలో నివసిస్తున్న ప్రతి ఒక్కరు తమ బిడ్డలే అని, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించిందని తలసాని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ మాత్రం దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. సీఎం కేసీఆర్‌ను మించిన హిందువు దేశంలో ఇంకెవరూ లేరని, యాదాద్రి ఆలయ నిర్మాణం చరిత్రలోనే నిలిచిపోతుందన్నారు.

డిఫాల్టర్లకు పెనాల్టీ

- 2021–22 సీఎంఆర్ ఇవ్వని మిల్లర్లకు జరిమానా
- బియ్యం విలువపై 25 శాతం పెనాల్టీ వసూలుకు నిర్ణయం
- రావాల్సిన బియ్యం 2.22 లక్షల మెట్రిక్ టన్నులు



సాక్షి, హైదరాబాద్: నిర్ణీత గడువులోగా ఎఫ్‌సీఐకి కస్టమ్ మిల్లింగ్ బియ్యం ఇవ్వని రైస్ మిల్లర్లపై ప్రభుత్వం కొరడా విదిల్చింది. 2021–22 వానాకాలం సీఎంఆర్ గడువు పలు వాయిదాల తరువాత ఏప్రిల్ 31తో ముగిసింది. అయినా రాష్ట్రంలోని 494 రైస్ మిల్లులు బియ్యం అప్పగించలేదు. వీటినుంచి 2.22 ఎల్‌ఎంటీ బియ్యం ఎఫ్‌సీఐకి చేరాల్సి ఉంది. ఈ బియ్యం రికవరీకి గడువు కోరినా ఎఫ్‌సీఐ అంగీకరించలేదు. దీంతో ఎఫ్‌సీఐ నుంచి సుమారు రూ. 700 కోట్లు రాలేదు. ఇప్పుడు మిల్లర్ల నుంచి బియ్యాన్ని రికవరీ చేసినా, నిబంధనల మేరకు ఎఫ్‌సీఐకి పంపకుండా రాష్ట్ర అవసరాలకే (స్టేట్ పూల్) వినియోగించుకోవాలి. దీంతో పౌర సరఫరాల శాఖ నష్ట నివారణకు చర్యలు చేపట్టింది. 494 రైస్ మిల్లులను డిఫాల్టర్లుగా ప్రకటించి, వారి నుంచి 25 శాతం పెనాల్టీతో 125 శాతం సీఎంఆర్‌ను రికవరీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ ఎక్స్ అఫీషియో కార్యదర్శి హోదాలో పౌరసరఫరాల సంస్థ కమిషనర్ వి.అనిల్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

25 శాతం నగదు.. 100 శాతం బియ్యం..

డిఫాల్టర్ల నుంచి 125 శాతం బియ్యాన్ని రికవరీ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంతో మిల్లర్ల గుండెల్లో పిడుగు పడినట్లయింది. ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సీఎంఆర్ విలువ రూ. 700 కోట్లు అనుకుంటే... రూ. 175 కోట్లు(25 శాతం) పెనాల్టీ రూపంలో ఇవ్వాల్సి ఉంటుంది. ఇందులో 5 శాతం వెంటనే చెల్లించాలి. అప్పుడే మిల్లర్ నుంచి బియ్యం రికవరీ ప్రారంభమవుతుంది. మిల్లర్లు ఇప్పటికే బియ్యాన్ని విక్రయించినట్లు ఆరోపణల నేపథ్యంలో రికవరీకి రేషన్ బియ్యాన్ని రీసైకిల్ చేసి స్టేట్‌పూల్‌కు ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. వంద శాతం రికవరీయే కష్టమవుతుంది కాబట్టి, 25 శాతం బియ్యాన్ని నగదు రూపంలో వసూలు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు ఇప్పటికే పౌరసరఫరాల శాఖ, సంస్థ డీఎంలు, డీఎస్‌ఓలకు ఆదేశాలు వెళ్లినట్లు సమాచారం. పెనాల్టీ నుంచి 5వ వంతు మిల్లర్ల నుంచి వసూలు చేసే పనిలో అధికార యంత్రాంగం ఉంది.

ఓ వైపు సీఎంఆర్.. మరోవైపు ధాన్యం అన్‌లోడింగ్..

ఇప్పుడు డిఫాల్ట్ మిల్లుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఓవైపు సీఎంఆర్ అప్పగించేందుకు మిల్లులు నడుపుతూ ప్రస్తుత యాసంగి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి తీసుకొనే విషయంలో సర్కార్‌ను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే విమర్శలున్నాయి. ధాన్యానికి కొర్రీలు పెడుతూ ప్రతి 40 కిలోల బస్తాపై 3 నుంచి 5 కిలోల అదనపు ధాన్యాన్ని రైతుల నుంచి బలవంతంగా తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

ధాన్యం అమ్మేందుకు వచ్చి.. ట్రాక్టర్ కింద నలిగి..

- ఐకేపీ సెంటర్‌లో రైతు మృతి
- కరీంనగర్ జిల్లా వచ్చునూర్‌లో ఘటన

తిమ్మాపూర్ (మానకొండూర్): ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన ప్రమాదంలో ఓ రైతు ప్రాణాలు కోల్పోయాడు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం వచ్చునూర్ గ్రామంలోని ఐకేపీ కేంద్రంలో శనివారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది.

సర్పంచ్ ఉమారాణి, స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఉప్పులేటి మొండయ్య (60) రెండు రోజుల క్రితం స్థానిక ఐకేపీ సెంటర్‌కు ధాన్యాన్ని తీసుకొచ్చాడు. సెంటర్ నిర్వాహకులు శనివారం వేకువ జామున 3 గంటలకు వడ్లను తూకం వేశారు. వారు ఉదయం బస్తాలను లోడింగ్ చేస్తామనడంతో మొండయ్య ఐకేపీ కేంద్రం వద్దే టార్పాలిన్ కప్పుకుని నిద్రపోయాడు. కాగా, అదే సమయంలో ఐకేపీ సెంటర్ నుంచి వడ్లలోడుతో రైస్‌మిల్‌కు వెళ్లేందుకు ఓ ట్రాక్టర్ డ్రైవర్ వాహనం తీస్తుండగా మొండయ్యను గమనించకుండా అతని మీద నుంచి పోనివ్వడంతో మొండయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. ధాన్యం విక్రయించి మొండయ్య ఉదయం ఇంటికి వస్తాడనుకున్న కుటుంబ సభ్యులు.. ఆయన మరణవార్త విని కన్నీరు మున్నీరయ్యారు. ఎల్‌ఎండీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని కరీంనగర్‌కు తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు డ్రైవర్ పోచయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రమోద్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్ ఆర్డీవో ఆనంద్‌కుమార్, తహసీల్దార్ కనకయ్య ఘటనా స్థలాన్ని సందర్శించి విచారణ నిర్వహించారు. మొండయ్య కుటుంబానికి దళితబంధు, గృహలక్ష్మి పథకాలతో పాటు ఒకరికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తామని ఆర్డీవో తెలిపారు. నుస్తులాపూర్ సొసైటీ చైర్మన్ గుజ్జుల రవీందర్‌రెడ్డి సహకార సంఘం తరఫున రూ.2 లక్షల సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.



మొండయ్య మృతదేహం

స్వర్ణజయంతి రైల్లో పొగలు

చైన్ లాగి ప్రయాణికుల పరుగు

గార్ల: మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం రాంపురం గ్రామంవద్ద శనివారం స్వర్ణజయంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఏసీ బోగీ నుంచి పొగలు రావడంతో ప్రయాణికులు చైన్ లాగి రైలును ఆపారు. ఏసీ బోగీలోని ప్రయాణికులు రైలు దిగి పరుగులు తీశారు. హజరత్ నిజాముద్దీన్ నుంచి త్రివేండ్రం వెళ్తున్న (రైలు నంబర్– 12644) స్వర్ణ జయంతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు గుండ్రాతిమడుగు సమీపంలోకి రాగానే.. ఏసీ కోచ్ (బీ–2) నుంచి పొగలు వస్తుండడంతో ఓ ప్రయాణికుడు అప్రమత్తమై చైన్ లాగాడు. రాంపురం గ్రామ సమీపంలో రైలు ఆగిన వెంటనే ప్రయాణికులు భయాందోళనతో కిందకు దిగి పరుగులు తీశారు. రైలు డ్రైవర్లు, గార్డ్ రైలును తనిఖీ చేసి.. బోగీలోని ప్యానల్ బోర్డులో షార్ట్‌సర్క్యూట్ వల్ల మంటలు లేచినట్లు గుర్తించారు. తాత్కాలిక మరమ్మతులు చేయడంతో రైలు కదిలింది. అనంతరం రాంపురానికి 5 కిలోమీటర్ల దూరంలోని డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో రైలు 40 నిమిషాలు నిలిపివేశారు. మరమ్మతులు చేశాక కదిలినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

జగిత్యాల జిల్లాలో రోడ్డెక్కిన రైతులు

- రోడ్డుపై ధాన్యంపోసి నిరసన
- మూడు గంటల పాటు ఆందోళన



రోడ్డుపై ధాన్యంతో నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

రాయికల్(జగిత్యాల): ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ ఆగ్రహించిన రైతన్నలు రోడ్డెక్కి ఆందోళన చేశారు. శనివారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని తరలించకపోవడం, లారీల కొరతను నిరసిస్తూ రాయికల్– జగిత్యాల రోడ్డుపై సుమారు మూడు గంటల పాటు ధాన్యం కుప్పలతో బైఠాయించి రోడ్డుపై వంటావార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతోందని, మిల్లర్లు కటింగ్‌ల పేరిట తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆందోళనతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. తహసీల్దార్ ఖయ్యూం, జగిత్యాల రూరల్ సీఐ ఆరీఫ్ అలీఖాన్ అక్కడికి చేరుకుని కొనుగోళ్లు వేగవంతం చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళనను విరమించారు.

మా భూములు మాకివ్వండి

- సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటయ్యే దాకా సాగు చేసుకుంటాం
- పురుగుమందు డబ్బాలతో నిర్వాసితుల ఆందోళన
- నాగళ్లతో దున్నేందుకు యత్నం.. అడ్డుకున్న పోలీసులు
- ఆదిలాబాద్ జిల్లా రామాయి శివారులో ఘటన



పురుగు మందు డబ్బాతో మహిళలు

ఆదిలాబాద్ రూరల్: సిమెంట్ ఫ్యాక్టరీ ప్రారంభమయ్యే వరకు తమ భూములు తిరిగి ఇవ్వాలంటూ భూనిర్వాసితులు ఆందోళనకు దిగారు. ఆదిలాబాద్ జిల్లా రూరల్ మండలంలోని రామాయి శివారులో గల రేణుకా సిమెంట్ పరిశ్రమకు సంబంధించిన స్థలం వద్ద బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినీరెడ్డి ఆదివాసీలతో కలిసి భూముల వద్దకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఆమెను అరెస్టు చేయడంతో మిగతావారు పోలీసుల వాహనానికి అడ్డుతగిలారు. ఈ క్రమంలో ఓ మహిళ తమను అడ్డుకోవద్దని సీఐ కాళ్లు పట్టుకొని వేడుకుంది. అనంతరం వారందరినీ అరెస్టు చేస్తున్న క్రమంలో కొందరు మహిళలు పోలీసు వాహనంపైకి ఎక్కారు. పోలీసులతో వాగ్వాదానికి దిగడంతో వారిని కిందకు దించి ఆదిలాబాద్ రూరల్, బేల, జైనథ్, భీంపూర్, తదితర స్టేషన్లకు తరలించారు. ఇంకొందరు మహిళలు పురుగుమందు డబ్బాలతో వచ్చారు. కొంతమంది రైతులు నాగలితో భూములు దున్నేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.

ఉపాధికి దూరమయ్యాం...

సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు కోసం 2018లో తమ పంట భూములు ఇస్తే ఇప్పటివరకు పరిశ్రమ ప్రారంభం కాలేదని, ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని భూనిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. మూడేళ్లలోనే పూర్తి చేస్తామని చెప్పి పరిశ్రమ యజమానులు మాట తప్పారని ఆరోపించారు. మొత్తం 107 ఎకరాల భూమి తీసుకుని ఐదేళ్లవుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. తాము ఉపాధి కరువై కూలీలుగా మారామని, కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్ కోసం నిరసన చేపడుతున్న క్రమంలో పోలీసులు కనీసం మహిళలని కూడా చూడకుండా అసభ్యకరంగా ప్రవర్తించారని ఆరోపించారు. నిర్వాసితుల ఆందోళన నేపథ్యంలో ఈ ప్రాంతంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



సూక్ష్మ చీరతో నల్ల శ్రావణ్. ఇన్‌సెట్‌లో చింతాకు రంధ్రంలో నుంచి దూరిపోతున్న చీర

చింతాకు రంధ్రంలో దూరే పట్టుచీర

సిరిసిల్ల నేత కళాకారుడి అద్భుత సృష్టి

పట్టు పోగులతో 150 గ్రాముల చీర తయారీ	46 అంగుళాల వెడల్పు.. ఐదున్నర మీటర్ల పొడవు

సిరిసిల్ల: రాజన్నసిరిసిల్లకు చెందిన నేత కళాకారుడు నల్ల శ్రావణ్ (27) చింతాకు రంధ్రంలో నుంచి దూరిపోయే సూక్ష్మ పట్టుచీరను రూపొందించారు. అగ్గిపెట్టెలో ఇమిడే చీరను నాలుగు దశాబ్దాల కిందటే నేసి ప్రపంచానికి సిరిసిల్ల చేనేత కళా వైభవాన్ని చాటిచెప్పిన నల్ల పరంధాములు తనయుడు నల్ల శ్రావణ్ పవర్ లూమ్‌పై పట్టుచీరను శనివారం ఆవిష్కరించారు. మరమగ్గంపై 46 అంగుళాల వెడల్పు, ఐదున్నర మీటర్ల పొడవు, 150 గ్రాముల బరువుతో పట్టుచీరను తయారు చేశారు. ఐదు రోజులపాటు మగ్గంపై శ్రమించి ఈ చీరను నేశారు. చిన్నగా ఉండే చింతాకుకు రంధ్రం చేసి అందులో నుంచి చీర దూరిపోయేంత సూక్ష్మంగా సన్నగా నేశారు. గతంలోనూ నానో బ్యాగు పేరిట మూడు అంగుళాల బ్యాగులను తయారు చేశారు. సోదరుడు నల్ల విజయ్‌కుమార్ కూడా అగ్గిపెట్టెలో ఇమిడే చీరను నేశాడని, తండ్రి, సోదరుడి స్ఫూర్తితోనే చీరను నేశానని తెలిపారు.

నగరంలో సమాచార కియోస్క్‌లు: కేటీఆర్



లండన్‌లోని కియోస్క్

సాక్షి, హైదరాబాద్: లండన్‌లో మాదిరిగా స్ట్రీట్‌మ్యాప్స్, దారి సూచికలు, దగ్గర్లోని పాపులర్ ఫుడ్, షాపింగ్ ప్రాంతాలు, ప్రజారవాణా సదుపాయాల వంటి వివరాలతో కూడిన సమాచార కియోస్క్‌లను నగరంలో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని హైదరాబాద్, వరంగల్ తదితర నగరాల్లో కియోస్క్‌లను ఏర్పాటు చేయాలని పౌరుడొకరు లండన్‌లోని స్ట్రీట్‌మ్యాప్ జతచేస్తూ ట్విట్టర్ ద్వారా మంత్రిని కోరాడు. దీనిపై స్పందించిన కేటీఆర్ త్వరలోనే నగరంలో వీటిని ఏర్పాటు చేస్తామని స్పందించారు.

తాను పెట్టిన నిప్పుకే బలైన రైతు

ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి



మోహన్‌రావు (ఫైల్)

శంషాబాద్ రూరల్: పొలంలోని ఎండు గడ్డికి తాను పెట్టిన నిప్పే ఆ రైతు పాలిట శాపమైంది. మంటల కారణంగా కరెంటు తీగలు తెగడంతో విద్యుదాఘాతానికి గురై.. చివరకు ఆ మంటలకే బలయ్యాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్ మండలంలోని చౌదరిగూడకు చెందిన ఎం.మోహన్‌రావు (45) శుక్రవారం సాయంత్రం తన పొలం వద్ద ఎండు గడ్డిని కాల్చేందుకు నిప్పు పెట్టాడు. ఆ మంటలు ఎగసిపడి సమీపంలో ఉన్న బోరు మోటారు స్టార్టర్ వద్దకు చేరుకుంటుండటంతో.. స్టార్టర్ డబ్బా కాలిపోతుందని మంటలు ఆర్పేందుకు అటువైపు వెళ్లాడు. అయితే మంటల వేడికి స్టార్టర్‌కు ఉన్న కరెంటు తీగ స్తంభంపై నుంచి తెగిపడింది. ఈ విషయాన్ని గమనించక అటుగా వెళ్లిన మోహన్‌రావు విద్యుత్‌షాక్ తగిలి స్పృహతప్పాడు. ఈ సమయంలో మంటలు చుట్టిముట్టి అతను సజీవ దహనమయ్యాడు. కాసేపటికి అతన్ని వెతుకుతూ వచ్చిన కుటుంబ సభ్యులు మృతదేహాన్ని గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులుకేసు నమోదు చేసి మృతదేహానికి ఉస్మానియా ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

5న సింగరేణిలో దశాబ్ది ఉత్సవాలు


సాక్షి, హైదరాబాద్: రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 5న ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సింగరేణి వ్యాప్తంగా ఘనంగా సంబరాలు నిర్వహించాలని సంస్థ చైర్మన్ ఎన్. శ్రీధర్ ఆదేశించారు. శనివారం సింగరేణి భవన్‌లో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మూడు షిఫ్టుల ప్రారంభంలో సంబరాలు నిర్వహించాలని, 134 ఏళ్లలో సింగరేణి సాధించిన విజయాలను ఉత్సవాల్లో ప్రదర్శించాలన్నారు.

అవన్నీ గుండెపోట్లు కావు..!

ఆకస్మిక మరణాలపై వైద్యుల వివరణ

- ఇటీవలి కాలంలో పెరుగుతున్న ఆకస్మిక మరణాలు
- తక్కువ వయసు వారూ కుప్పకూలుతున్న వైనం
- ఆరోగ్యవంతుల్లో సైతం భయాందోళనలు
- గుండె పనితీరుపై సందేహాలతో ఆస్పత్రులకు పరుగులు

మొత్తం ఆకస్మిక మరణాల్లో గుండెపోటు కారణంగా సంభవిస్తున్నవి **3%**



సాక్షి, హైదరాబాద్: నడుస్తూ నడుస్తూ కుప్పకూలిపోతున్నారు..నృత్యం చేస్తూ నేలరాలిపోతున్నారు. జిమ్ చేస్తూ జీవితాలు ముగిస్తున్నారు. జోకులేస్తూనే ప్రాణాలొదిలేస్తున్నారు. వీరిలో మధ్య వయస్కులు, యువత, కొన్ని సందర్భాల్లో 15 ఏళ్ల లోపు వారూ ఉంటున్నారు. దీంతో ఆరోగ్యవంతుల్ని సైతం గుండెపోటు భయం పట్టిపీడిస్తోంది. అనుమానాలతో ఆస్పత్రులకు వెళ్లేవారి సంఖ్య పెరుగుతోంది. అయితే అన్ని ఆకస్మిక మరణాలకూ గుండెపోట్లనే కారణంగా పరిగణించలేమని వైద్యులు చెబుతున్నారు. జన్యుపరమైన వ్యాధుల్ని గుర్తించడంలో జాప్యం కూడా ఆకస్మిక మరణాలకు దారితీస్తోందని వారంటున్నారు. జీవనశైలిలో, ఆహారపు అలవాట్లలో మార్పులతో ఈ పరిస్థితుల్ని అధిగమించవచ్చని స్పష్టం చేస్తున్నారు.

భయం..భయం..

గుండె పనితీరు గురించిన రకరకాల భయాలు, సందేహాలతో వైద్యుల్ని సంప్రదిస్తున్నవారు ఇటీవల పెరిగారని ఆన్‌లైన్ హెల్త్‌కేర్ ప్రొవైడర్ 'ప్రాక్టో' అధ్యయనం తేల్చింది. గుండె పనితీరు గురించి సందేహాలతో హైదరాబాద్, బెంగళూరు, ఢిల్లీ, ముంబై, పుణె నగరాల నుంచీ వైద్యుల్ని సంప్రదించిన వారిలో 56% మంది 30–39 సంవత్సరాల మధ్య వయస్కు లేనని వెల్లడించింది.వీరిలో 75% మంది పురుషులు, 25% మహిళలు ఉన్నారు. ఈ నేపథ్యంలో గతేడాది తాము 100 మందికి పైగా కార్డియాలజిస్టులతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రాక్టో నిర్వాహకులు తెలిపారు.

టీకా కారణం కాదు

యువకులు, మధ్య వయస్కులు ఆకస్మికంగా తీవ్రమైన అనారోగ్యాలకు గురికావడం ఒక్క ఏడాదిలో 31% నుంచి 51%కి పెరిగిందని కమ్యూనిటీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ లోకల్ సర్కిల్స్ సర్వే వెల్లడించింది. అయితే ఇవి కరోనా టీకాలు వేసిన, వేయని వారిలో కూడా కనిపిస్తున్నాయని తెలిపింది. బ్రిటిష్ మెడికల్ జర్నల్ నివేదిక ప్రకారం.. కోవిడ్ 19 వ్యాక్సిన్‌లు తీసుకున్న 1,00,000 మందిలో 1.7% మంది మాత్రమే మయోకార్డిటిస్ (కరోనా నేపథ్యంలో గుండె సంబంధిత వ్యాధికి గురికావడం)కు గురయ్యే అవకాశం ఉంది.

జీవనశైలిలో మార్పులతో..



జీవనశైలిలో మార్పులు చాలావరకు యుక్త వయస్కులలో అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నాయి. అలాగే కొన్ని జన్యుపరమైన వ్యాధుల్ని గుర్తించడంలో ఆలస్యం కూడా ఆకస్మిక మరణాలను తెస్తోంది. నిజానికి ప్రతి ఆకస్మిక మరణాన్నీ హార్ట్ ఎటాక్‌గా పరిగణించలేం. మొత్తం ఆకస్మిక మరణాల్లో 3 శాతమే గుండె పోటు కారణంగా సంభవిస్తాయి. ఆహారపు అలవాట్లు, దినచర్యలో మార్పుచేర్పులతో జీవనశైలిని సరైన విధంగా తీర్చిదిద్దుకోవాలి. అలాగే ఏ మాత్రం సందేహం ఉన్నా వైద్య పరీక్షలు చేయించుకోవాలి.

- డా.ఆర్.కె.జైన్, కార్డియాలజిస్ట్, కిమ్స్ ఆసుపత్రి

గుండెపోటు ఎవరికి వస్తుంది?

గుండెకు రక్తం సరఫరా చేసే ధమనులలో ఆకస్మిక అడ్డంకులు ఏర్పడటం వల్ల గుండెపోటు సంభవిస్తుంది. 'ధమనిలో కొవ్వు ఫలకం ఏర్పడి ఇది రక్తనాళంలోకి ప్రవేశించి, గడ్డ కట్టి, అకస్మాత్తుగా ఉక్కిరిబిక్కిరి చేయడాన్నే గుండెపోటుగా పేర్కొంటారు. 'సాధారణంగా ధూమపానం చేసే వ్యక్తులు, కూర్చుని ఉద్యోగం చేసేవారు, ఊబకాయం కలిగినవారు, తక్కువ రక్తపోటు లేదా తీవ్రమైన మధుమేహం లేదా అధిక కొలెస్ట్రాల్ స్థాయిలున్నవారిలో ఈ పరిస్థితి రావచ్చు..'అని వైద్యులు చెబుతున్నారు. 'శిక్షణ లేకుండా లేదా అతిగా వ్యాయామం చేయడం వల్ల కూడా కరోనరీ నాళాలలో ఫలకాలు పగిలి, గుండె ఆగిపోవడానికి దారితీయవచ్చు..'అని ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ విజయకుమార్ చెప్పారు. వ్యాయామశాలకు వెళ్లేవారిలో, ప్రొటీన్ సప్లిమెంట్లను తీసుకోవడం పెరిగిందని, వైద్యుల పర్యవేక్షణ లేకపోతే అది ప్రమాదమని స్పష్టం చేశారు.

కార్డియో వాస్క్యులర్ వ్యాయామాలు అవసరం..



ధూమపానం, మద్యపానం, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్ వంటి వాటి వల్ల కావచ్చు, ఆధునిక జీవనశైలి వల్ల కావచ్చు గుండె బలహీనపడటం సాధారణమైపోయింది. హృద్రోగాల వల్ల కోల్పోయిన గుండె సామర్థ్యాన్ని తిరిగి దశలవారీగా సంతరించుకోవడానికి ప్రత్యేకంగా కొన్ని కార్డియో వాస్క్యులర్ వ్యాయామాలు చేయడం అవసరం. అవి గుండె పంపింగ్ సామర్థ్యాన్ని, శారీరక దృఢత్వాన్ని మెరుగుపరుస్తాయి. ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన అవసరాన్ని, మందుల వాడకాన్ని తగ్గిస్తాయి.

- డాక్టర్ మురళీధర్, ఈఎస్ఐసీ ఆసుపత్రి

కులవృత్తులకు చేయూత

- రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం ఇవ్వాలని సర్కారు నిర్ణయం
- అర్హుల ఎంపిక, విధివిధానాలపై మంత్రుల కమిటీ కసరత్తు
- దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో పంపిణీ



మంత్రి వర్గ ఉపసంఘం భేటీలో వేముల ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, హరీశ్‌రావు, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీశ్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి తదితరులు

సాక్షి, హైదరాబాద్: వెనుకబడిన తరగతుల్లోని కుల వృత్తిదారులకు రాష్ట్ర సర్కారు చేయూత ఇవ్వనుంది. కేవలం కులవృత్తిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న కుటుంబాలకు రూ.లక్ష చొప్పున సాయం అందించనుంది. ఇటీవల మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నప్పటికీ... అర్హుల ఎంపిక, మార్గదర్శకాల రూపకల్పన కోసం సీఎం కేసీఆర్ మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఇందులోభాగంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అధ్యక్షతన ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం శనివారం భేటీ అయ్యింది. ఈ సమావేశంలో మంత్రులు టి.హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి తోపాటు బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బీసీల్లోని కులవృత్తిదారులకు సాయం అందించేందుకు ఎలాంటి కార్యక్రమాలను అమలు చేయాలనే అంశంపై చర్చించారు.

లక్ష కుటుంబాలకు లబ్ధి

బీసీ కార్పొరేషన్ ద్వారా 2018లో చిరు వ్యాపారులకు ఆర్థిక సాయం అందించే క్రమంలో రూ.50 వేలు ఇచ్చారు. దీనికోసం అప్పట్లో ఎక్కువ మంది సాధారణ కూలీలు, రైతులు దరఖాస్తు చేసుకున్నారు. దాదాపు 50వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేసి లబ్ధిదారులకు రూ.50వేల చొప్పున సాయాన్ని అందించారు. ఈ సాయాన్ని వెనక్కు తిరిగి ఇవ్వాల్సిన అవసరం లేకుండా అప్పుడు ప్రభుత్వం పథకాన్ని రూపొందించింది. ఇప్పుడు కూడా ఇదే తరహాలో పథకాన్ని రూపొందించాలని, కనీసం లక్ష మందికి రూ.లక్ష చొప్పున ఇవ్వాలనే అభిప్రాయం వ్యక్తమైనట్లు తెలిసింది. దీనికి రూ.1,000 కోట్లు అవసరమని ప్రాథమికంగా అంచనా వేశారు. లక్ష మంది కాకుండా రెండు లక్షల మందికి సాయం చేయాలనే భావన వ్యక్తమైంది. ఆర్థిక సాయాన్ని లబ్ధిదారుల నుంచి రికవరీ చేయాలా? లేక ఆర్థికసాయాన్ని తిరిగి చెల్లించకుండా ఉండేలా పథకాన్ని రూపొందించాలా? అనే అంశాలపై మంత్రులు చర్చించినట్లు తెలిసింది.

రేపు మరోసారి భేటీ

మంత్రివర్గ ఉపసంఘం సోమవారం మరోమారు భేటీ కావాలని నిర్ణయించింది. ఈ భేటీ తర్వాత రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు ఈ పథకాన్ని ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలిసింది.



ప్రపంచ వారసత్వ హోదా ఉన్న పట్టదకల్ విరూపాక్ష దేవాలయంపై నటరాజస్వామి మూర్తి పక్కన 'సెంగోల్'

ఇది యునెస్కో ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన కర్ణాటకలోని పట్టదకల్ దేవాలయ సమీపంలోని విరూపాక్ష ఆలయం మీద ఉన్న నటరాజస్వామి శిల్పం. నంది ధ్వజం రూపంలో రాజదండం చెక్కి ఉండటాన్ని ఈ శిల్పం పక్కన చూడొచ్చు. అధికార మార్పిడికి గుర్తుగా క్రీ.శ.745లో దేవాలయాన్ని నిర్మించారని, రాజదండాన్ని (సెంగోల్) ఉపయోగించారని చరిత్ర పరిశోధకులు చెబుతున్నారు.

రాజరాజ చోళుడి కంటే ముందే 'సెంగోల్'!

కొన్ని వందల ఏళ్ల క్రితమే వినియోగించిన బాదామీ చాళుక్యులు

- కర్ణాటక పట్టదకల్ విరూపాక్ష దేవాలయంపై రాజదండం
- అధికార మార్పిడికి గుర్తుగా గుడి నిర్మించిన రెండో విక్రమాదిత్యుడి భార్య... నటరాజస్వామి శిల్పం పక్కన నంది ధ్వజ రూపంలో ఉన్న సెంగోల్
- చరిత్ర పరిశోధకులు బాబ్జీరావు, శివనాగిరెడ్డి వెల్లడి

సాక్షి, హైదరాబాద్: సెంగోల్.. ధర్మదండం.. రాజదండం..కొన్ని రోజులుగా రాజకీయాలను కుదిపేస్తున్న పదాలివి. అంతకుముందు వాటి ప్రత్యేకతలపై సామాన్యుల్లో ఉన్న అవగాహన అంతంత మాత్రమే. ఇప్పుడు ఎక్కడ చూసినవా వాటి గురించిన చర్చే. కొత్త పార్లమెంటు భవనంలో స్పీకర్ చాంబర్ వద్ద కేంద్ర ప్రభుత్వం స్వర్ణతాపడం చేసిన వెండి ధర్మదండాన్ని ఉంచబోతున్న సంగతి తెలిసిందే. రాజరాజ చోళుడి కాలంలో అధికార మార్పిడికి చిహ్నంగా వినియోగించినట్టుగా భావిస్తున్న దండాన్ని, ఆంగ్లేయుల నుంచి భారతదేశానికి అధికార మార్పిడి జరిగే వేళ తిరిగి వినియోగించారు. ఇంత కాలం మ్యూజియంలో ఓ బంగారు చేతికర్ర లాగా ఉండిపోయింది. ప్రస్తుతం నరేంద్రమోదీ ప్రభుత్వం దానికి సముచిత గౌరవాన్ని కల్పించే పేరిట కొత్త పార్లమెంటు భవనంలో ప్రతిష్ఠించనుంది.

రాజరాజ చోళుడి కంటే ముందే..

తాజా పరిణామాల నేపథ్యంలో చరిత్ర పరిశోధకుల దృష్టి పడింది. రాజరాజ చోళుడి కంటే కొన్ని వందల ఏళ్ల ముందే నంది చిహ్నంతో కూడిన రాజదండాన్ని అధికారమార్పిడికి వినియోగించారని వారు పేర్కొంటున్నారు. కర్ణాటకలోకి విశ్వవిఖ్యాత పట్టదకల్ దేవాలయ సమూహంలోని విరూపాక్ష దేవాలయంపై నటరాజస్వామి శిల్పంలో నంది ధ్వజం రూపంలో ఈ రాజదండం చెక్కి ఉందని పురావస్తు పరిశోధకులు సీహెచ్ బాబ్జీరావు, ఈమని శివనాగిరెడ్డిలు పేర్కొంటున్నారు. ఈ దేవాలయాన్ని బాదామీ చాళుక్య చక్రవర్తి రెండో విక్రమాదిత్యుడి భార్య లోకమహాదేవి నిర్మించారు. అప్పట్లో రెండో విక్రమాదిత్యుడు పల్లవ నరసింహవర్మను ఓడించి ఆయన ఆధీనంలోని ప్రాంతాన్ని తన పాలనలోకి తీసుకున్న సందర్భంగా జరిగిన అధికార మార్పిడికి గుర్తుగా రాణి ఈ ఆలయాన్ని నిర్మించి నటరాజస్వామి పక్కనే సెంగోల్‌ను ప్రముఖంగా ప్రదర్శించారు.

ఇంతకూ నంది ఎందుకు ?

శివాలయాలకు నందీశ్వరుడు అధికారం వహిస్తాడని ఆగమశాస్త్రాల్లో ఉందని పరిశోధకులు పేర్కొంటున్నారు. అందుకే మూలమూర్తిని దర్శించేముందు నంది అనుమతి పొందాలన్న భావన ఉండేదని, అధికారానికి గుర్తుగా నంది రూపాన్ని వాడేవారని, అధికార మార్పిడికి చిహ్నంగా అందించే అధికార దండంపై నంది రూపాన్ని రూపొందించారని చెబుతున్నారు. ఈ సంప్రదాయం చోళుల కాలం కంటే ముందు నుంచే కొనసాగిందని వారు పేర్కొన్నారు.


ఎండలు.. మండే మంటలు

రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదైన ప్రాంతాలు

ప్రాంతం	జిల్లా	(డిగ్రీ సెల్సియస్‌లో)
లక్కవరం	సూర్యాపేట	46.1
జలూరుపాడు	కొత్తగూడెం	45.3
మహదేవ్‌పూర్	భూపాలపల్లి	45.3
జంబూగ	ఆసిఫాబాద్	45.2
బనపురం	ఖమ్మం	45

రాష్ట్రంలోని ప్రధాన కేంద్రాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు

రామగుండం	42.8
నల్లగొండ	42.5
ఖమ్మం	42.4
నిజామాబాద్	41.4
మెదక్	41
భద్రాచలం	41
హనుమకొండ	40.5
ఆదిలాబాద్	40.3
మహబూబ్‌నగర్	40
హైదరాబాద్	39.1
హకీంపేట	39
దుండిగల్	39



రాష్ట్రంలో **46** డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రత

సాక్షి, హైదరాబాద్: వేసవి సీజన్ చివరి దశలో ఉష్ణోగ్రతలు భగభగ మంటున్నాయి. శనివారం రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రత 46 డిగ్రీలు దాటింది. అత్యధికంగా సూర్యాపేట జిల్లా లక్కవరంలో 46.1 డిగ్రీల సెల్సియస్‌గా గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రెండ్రోజులు కూడా ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. అంతేకాకుండా జూన్ మొదటి వారమంతా సగటు గరిష్ట ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రానికి వాయవ్య, పశ్చిమ దిశల నుంచి తక్కువ ఎత్తులో బలమైన గాలులు వీస్తున్నట్లు చెప్పింది. శనివారం రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో నమోదైన ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే అత్యధిక గరిష్ట ఉష్ణోగ్రత రామగుండంలో 42.8 డిగ్రీల సెల్సియస్, అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రత మెదక్‌లో 24.5 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది.

అశ్వాలు ఆందోళన తగ్గిస్తాయి

- కొత్త తరహా థెరపీతో చికిత్స
- సైకాలజిస్ట్ నిమ్రా మీర్జా




అశ్వాలతో నిమ్రా మీర్జా

సాక్షి, హైదరాబాద్: ఆందోళన, ఒత్తిడి వంటి మానసిక సమస్యలతో బాధపడేవారు వాటి నుంచి బయట పడేందుకు వివిధ రకాల చికిత్సా పద్ధతులను పాటించే ఉంటారు. అలాంటి సమస్యలు ఎదుర్కొంటున్న వారికి ఇప్పుడు మరో కొత్త తరహాలో సాంత్వన అందించవచ్చని సైకాలజిస్ట్ నిమ్రా మీర్జా చెబుతున్నారు. దాని పేరు 'ఈక్విన్ అసిస్టెడ్ థెరపీ'... అంటే గుర్రాలతో స్నేహం చేయడం, వాటితో సహవాసం వల్ల కూడా మానసిక సమస్యలకు చికిత్స అందించవచ్చు. యూరోపియన్ దేశాల్లో ఇప్పటికే దీనికి గుర్తింపు ఉండగా, మన దేశంలో బెంగళూరు, చెన్నైల్లో ఈ పద్ధతి వచ్చేసింది. ఇక తెలంగాణలో తొలిసారి ఈ థెరపీని నిమ్రా అందుబాటులోకి తీసుకొస్తున్నారు. వృత్తిరీత్యా సైకాలజిస్ట్ అయిన నిమ్రా ఒక స్వచ్ఛంద సంస్థను నడిపిస్తున్నారు. ఈ థెరపీలోనూ లోతైన అధ్యయనం చేశారు. ఎమోషనల్ ఫ్రీడమ్ టెక్నిక్ (ఈఎఫ్‌టీ)లో కూడా పట్టా పొందిన ఆమె హార్స్ రైడర్‌గా పలు పోటీల్లో పాల్గొన్నారు. తొలిసారి రానున్న 'ఈక్విన్ అసిస్టెడ్ థెరపీ'పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం శనివారం నగరంలో జరిగింది. అజీజ్ నగర్‌లోని హైదరాబాద్ పోలో అండ్ రైడింగ్ క్లబ్ (హెచ్‌పీఆర్‌సీ)లో నిమ్రా మీర్జా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హార్స్ రైడింగ్‌కు సంబంధించి ప్రాథమికాంశాలు, గుర్రాల మానసిక స్థితిని అర్థం చేసుకుంటూ మంచి రైడర్‌గా మారేందుకు అవసరమైన సూచనలతో పాటు థెరపీకి సంబంధించిన పలు అంశాలను నిమ్రా వివరించారు. 'హార్స్ రైడింగ్ అంటే చాలా మంది ఒక ఆటగా మాత్రమే చూస్తారు. తక్కువ సమయంలో ఎక్కువ కేలరీలను కరిగించి శారీరకంగా మంచి ఫలితాలు అందించడం రైడింగ్‌లో సహజంగా కనిపించే ప్రయోజనం. కానీ రైడింగ్‌తో పాటు గుర్రాలను మచ్చిక చేసుకోవడం ద్వారా మానసిక సమస్యలకూ పరిష్కారం లభిస్తుంది. తీవ్ర ఒత్తిడికి లోనవుతున్న వారిపై, కొన్ని రకాల మానసిక వ్యాధులతో బాధ డుతున్నవారిపై కూడా ఈ థెరపీ బాగా పని చేస్తుంది. ఒకదశలో ఆత్మహత్య చేసుకోవాలని భావించిన వారు సైతం ఈ ఈక్విన్ అసిస్టెడ్ థెరపీతో కోలుకున్న అనుభవం నా ముందుంది. కొత్తగా వచ్చిన ఈ చికిత్స ఎక్కువ మందికి చేరాలనేదే మా ప్రయత్నం'అని నిమ్రా వివరించారు. ముున్ముందు కూడా హెచ్‌పీఆర్‌సీ కేంద్రంగా ఈ చికిత్స అందిస్తామని ఆమె వెల్లడించారు.

వైద్య విద్యార్థుల స్టైపెండ్ పెంపు

- 15 శాతం పెంచిన వైద్య, ఆరోగ్య శాఖ
- ఈ ఏడాది జనవరి నుంచే అమలు



సాక్షి, హైదరాబాద్: వైద్య విద్యార్థులకు శుభవార్త. వారి నెలవారీ స్టైపెండ్‌ను ప్రభుత్వం పెంచింది. సగటున 15 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. హౌస్ సర్జన్లతో పాటు పీజీ మెడికల్, పీజీ డిప్లొమా, సూపర్ స్పెషాలిటీ, సీనియర్ రెసిడెంట్లకు ఇస్తున్న స్టైపెండ్‌ను పెంచుతూ రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వీ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇది ఈ ఏడాది జనవరి నెల నుంచే అమలు చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు స్టైఫండ్ పెంపు ప్రక్రియను వేగంగా పూర్తి చేసి అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఇలావుండగా స్టైపెండ్ పెంపు నిర్ణయంపై తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కౌశిక్ కుమార్ పింజర్ల, ఆర్‌కే అనిల్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, వైద్య విద్య సంచాలకులు రమేశ్‌రెడ్డి తదితరులకు జూడా తరపున కృతజ్ఞతలు తెలిపారు.

స్టైపెండ్ పెంపు ఇలా..

కోర్సు	ప్రస్తుతం	పెరిగిన తర్వాత
హౌస్ సర్జన్ (మెడికల్)	22,527	25,906
హౌస్ సర్జన్ (డెంటల్)	22,527	25,906
పీజీ డిగ్రీ		
ఫస్ట్ ఇయర్	50,686	58,289
సెకండ్ ఇయర్	53,503	61,528
థర్డ్ ఇయర్	56,319	64,767
పీజీ డిప్లొమా		
ఫస్టియర్	50,686	58,289
సెకండ్ ఇయర్	53,503	61,528
సూపర్ స్పెషాలిటీ		
ఫస్ట్ ఇయర్	80,500	92,575
సెకండ్ ఇయర్	84,525	97,204
థర్డ్ ఇయర్	88,547	1,01,829
ఎండీఎస్		
ఫస్ట్ ఇయర్	50,686	58,289
సెకండ్ ఇయర్	53,503	61,528
థర్డ్ ఇయర్	56,319	64,767
సీనియర్ రెసిడెంట్	80,500	92,575

మరో 25 పాలిటెక్నిక్ కాలేజీలకు ఎన్‌బీఏ గుర్తింపు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రెడిటేషన్ (ఎన్‌బీఏ) గుర్తింపు సాధిస్తున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల సంఖ్య పెరుగుతోంది. గతంలో మూడు కాలేజీలకు ఈ గుర్తింపు లభించగా తాజాగా మరో 25 కాలేజీలు ఈ వరుసలో చేరాయి. మరో 39 కాలేజీలకు సైతం ఎన్‌బీఏ గుర్తింపు కోసం దరఖాస్తు చేయగా నిపుణుల కమిటీలు ఆయా కాలేజీల్లో తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాయి. ఆయా నివేదికల ఆధారంగా ఎన్‌బీఏ గుర్తింపు జారీచేస్తుండగా, గురు, శుక్ర వారాల్లో రాష్ట్రంలోని పలు కాలేజీలకు ఎన్‌బీఏ గుర్తింపు లభించింది. ఇలా 31 కోర్సులకు ఎన్‌బీఏ గుర్తింపు లభించింది. ఆయా వివరాలను ఎన్‌బీఏ వెబ్‌సైట్‌లోను పొందుపరిచింది. మరికొన్ని కాలేజీల్లోని కోర్సులకు ఎన్‌బీఏ గుర్తింపు రావాల్సి ఉంది. తాజాగా ఎన్‌బీఏ గుర్తింపు దక్కించుకున్న వాటిల్లో 5 కాలేజీల్లో కంప్యూటర్ ఇంజనీరింగ్, మూడు కాలేజీల్లో ఎలక్ట్రికల్, 8 కాలేజీల్లో ఎలక్ట్రానిక్స్, 5 కాలేజీల్లో మెకానికల్, 4 కాలేజీల్లో సివిల్ ఇంజనీరింగ్ కోర్సులకు ఎన్‌బీఏ గుర్తింపు లభించింది. ఈ గుర్తింపు జూన్ 2026 వరకు కొనసాగనుంది. రాష్ట్రంలో 54 ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలుండగా ఈ విద్యాసంవత్సరం మరో మూడు కాలేజీలు మంజూరయ్యాయి.

ఎన్‌బీఏతో ఉపయోగాలు..

→ ఎన్‌బీఏ గుర్తింపు ఉంటేనే అనుబంధ గుర్తింపు ఇస్తామని ఏఐసీటీఈ ప్రకటించింది. పాత కోర్సులకు ఎన్‌బీఏ గుర్తింపు ఉంటేనే కొత్త కోర్సులకు అనుమతులిస్తున్నారు. → ఈ కాలేజీల్లో అత్యుత్తమ ప్రమాణాలున్నట్లుగా, నాణ్యమైన బోధన కొనసాగుతున్నట్లుగా పరిగణనలోకి తీసుకుంటారు. → ఈ కాలేజీల్లో చదివిన విద్యార్థులకు మార్కెట్లో డిమాండ్ ఉంటుంది. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లలో ప్రాధాన్యతనిస్తారు. → కాలేజీలకు అధిక నిధులు మంజూరవుతాయి. మౌలికవసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.